తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం




సంపుటి :02, సంచిక : 316 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, ఆదివారం ఫిబ్రవరి 23, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur



### ☛సిఎం రేవంత్ రెడ్డికి ఫోన్ చేసి తెలుసుకున్న మోడీ



# టన్నెల్ ప్రమాద ఘటనపై ప్రధాని ఆరా

**హైదరాబాద్,ఫిబ్రవరి 22(తెలుగు – వెలుగు):** ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాద ఘటనపై ప్రధాని మోడీ ఆరా తీశారు. ఈ మేరకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఫోన్ చేశారు. ఘటనకు సంబంధించి పూర్తి వివరాలను రేవంత్‌రెడ్డి.. ప్రధానికి వివరించారు. సొరంగంలో ఎనిమిది మంది చిక్కుకున్నారని, వారిని కాపాడేందుకు సహాయక చర్యలు చేపట్టినట్టు తెలిపారు. మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారని వెల్లడించారు. ఘటనా స్థలికి ఎన్డీఆర్ఎఫ్ బృందాలను పంపిస్తున్నట్టు ప్రధాని మోదీ.. సీఎంకు చెప్పారు. పూర్తి స్థాయిలో సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికే 3 ఎన్డీఆర్ఎఫ్ బృందాలు టన్నెల్ వద్దకు చేరుకున్నాయి. విజయవాడ నుంచి రెండు, హైదరాబాద్ నుంచి ఒక బృందం ఘటనా స్థలికి చేరుకున్నాయి. సింగరేణి నిపుణుల బృందం కూడా అక్కడికి వెళ్లనుంది. నాగర్‌కర్నూల్ కలెక్టర్, ఎస్పీ ఘటనా స్థలిలోనే ఉండి సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాలోని దోమలపెంట సమీపంలో ఎస్ఎల్‌బీసీ టన్నెల్ వద్ద శనివారం ఉదయం ప్రమాదం చోటుచేసుకుంది. ఎడమవైపు సొరంగం 14వ కిలోమీటర్ వద్ద

వివరాలు 2లో

# బీసీ కుల గణన ఒక సాహసోపేత నిర్ణయం...

☛నూటికినూరు శాతం ఖచ్చితమైన సర్వే ఇది ☛కాంగ్రెస్ శ్రేణులు దీనిని అవకాశంగా తసుకోవాలి☛విపక్షాల విమర్శలను ధీటుగా తిప్పికొట్టాలి☛కాంగ్రెస్ బిసి నేతల సమావేశంలో సిఎం రేవంత్ స్పష్టీకరణ



**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి, హైదరాబాద్:**

తెలంగాణ రాష్ట్రంలోని సాహసోపేత నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి త్రికరణ శుద్ధిగా లెక్కతేల్చాం వందేళ్లలో జరగనిది మేం 100 శాతం సరైన లెక్కలు తెల్చామనిరాహుల్ గాంధీ ఆదేశాలే నేను పాటించానని తప్పుడు లెక్క అనేవారిదే తప్పుడు మాట బీసీల లెక్కతేలితే నష్టపోయే రాజకీయ శక్తులే దీనిని వ్యతిరేకిస్తున్నాయనితప్పుడు లెక్కలు అని ముద్రవేసి బీసీలకు చారిత్రక ద్రోహం చేసే కుట్ర చేస్తున్నారు. ఈ కుల గణన బీసీలకు ప్రజా ప్రభుత్వం ఇచ్చిన ఆస్తి ఈ ఆస్తిని కాపాడుకోవాల్సిన బాధ్యత బీసీలదే రాజకీయ ప్రేరేపితానికి లోనైతే బీసీలు శాశ్వతంగా నష్టపోతారు. బీసీలు సొంతం చేసుకోకపోతే ఈ లెక్కలు పట్టాలెక్కవు కుట్రలను ఛేదించకపోతే బీసీలు శాశ్వతంగా నష్టపోతారు. మంచి చేసిన నన్నే రాళ్లతో కొడదామనుకుంటే నష్టపోయేది బీసీలే కుల గణన వ్యతిరేకిస్తున్న వాడిని వదిలేసి బీసీ లెక్కలు తేల్చిన మాపై ఆరోపణలు చేస్తే కూర్చున్న కొమ్మను నరుక్కున్నట్టే ఈ లెక్కలకు చట్టబద్ధత కల్పిస్తాం. బీసీ మిత్రులకు నా విజ్ఞప్తి మీ కోసం నేను నా శక్తి మేరకు సాహసం చేస్తున్నానని దీనిని సొంతం చేసుకోవాల్సిన బాధ్యత బీసీ కులాలదేనని ఈ సాహసోపిత నిర్ణయానికి నాకు అండగా నిలుస్తారని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నా బాధ్యతగా ప్రజాల సంక్షేమానికి ముందుంటానని ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు.

# కుంభమేళాకు కొనసాగుతున్న తాకిడి

☛60 కోట్ల మంది వచ్చారని వెల్లడించిన యోగి



**లక్నో,ఫిబ్రవరి 22(తెలుగు – వెలుగు):** ప్రయాగ్‌రాజ్‌లో కొనసాగుతోన్న కుంభమేళాకు పెద్దఎత్తున భక్తులు పోటెత్తు తున్నారు. కుంభమేళా తుదిదశకు చేరుకోవడంతో రోజురో జుకు భక్తుల రాక పెరుగుతోంది. పవిత్ర త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు చేసేందకు భారీగా తరలి వస్తున్నారు. ఈ క్రమంలో అయోధ్య, వారణాసిలను సందర్శించుకునేందుకు వెళ్లడంతో అక్కడా భక్తజనసందోహంగా

వివరాలు 2లో

# సొరంగ ప్రమాదానికి బాధ్యత రేవంత్‌దే

☛రక్షణ చర్యలు లేకుండా పనులు చేపట్టారు
☛బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్
☛ముమ్మాటికీ ప్రభుత్వ వైఫల్యమన్న హరీష్ రావు



**హైదరాబాద్,ఫిబ్రవరి 22(తెలుగు – వెలుగు):** ఎస్ఎల్‌బీసీ సొరంగం వద్ద జరిగిన ప్రమాదానికి పూర్తి బాధ్యత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిదేనని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. సుంకిశాలలో

వివరాలు 2లో

# కులగణనతో బిసిల భవిష్యత్ అంధకారం

- కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ కిషన్ రెడ్డి





# బిసి రిజర్వేషన్ల ప్రక్రియ మొదలైంది


☛మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక ప్రకటన

**హైదరాబాద్,ఫిబ్రవరి 22(తెలుగు – వెలుగు):**తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల చట్టబద్ధతపై మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన, బీసీలకు 42? రిజర్వేషన్ కల్పించే పక్రియ ఇప్పటికే ప్రారంభమైందని స్పష్టం చేశారు. ఈ రిజర్వేషన్లను చట్టబద్ధం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. వచ్చే మార్చి మొదటి వారంలో అసెంబ్లీలో దీనికి

వివరాలు 2లో

# శక్తికాంత దాస్‌కు ప్రమోషన్

☛ప్రధాని ప్రిన్సిపల్ సెక్రటరీ-2గా నియామకం



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 22(తెలుగు – వెలుగు):**రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మాజీ గవర్నర్ శక్తికాంత దాస్ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రిన్సిపల్ సెక్రటరీ–2గా నియమితులయ్యారు. ఆయన నియామకాన్ని అపాయింట్‌మెంట్స్ కమిటీ ఆఫ్ క్యాబినెట్ ఆమోదించింది. శక్తికాంత దాస్ భాధ్య తలు చేపట్టినప్పటి నుంచి ఆయన నియమాకం అమల్లోకి వస్తుంది. ప్రధానమంత్రి టర్మ్ వరకు కానీ తదుపరి ఉత్తర్వులు వెలువడేంత వరకూ ఆయన ఈ పదవిలో కొనసాగుతారని ప్రభుత్వ ప్రకటన పేర్కొంది. పీకే మిశ్రా 2019 సెప్టెంబర్ 11 నుంచి ప్రధానమంత్రికి పర్సనల్ సెక్రటరీగా ఉన్నారు. ఆరేళ్ల పాటు ఆర్బీఐ గవర్నర్‌గా పనిచే సిన శక్తికాంత దాస్ గత ఏడాది డిసెంబర్‌లో పదవీ విరమణ చేశారు. దీంతో ఆర్బీఐ 26వ గవర్నర్‌గా సంజయ్ మల్హోత్రా బాధ్యతలు స్వీకరించారు. 67 ఏళ్ల శక్తికాంత దాస్ 2018లో ఉర్జిత్ పటేల్ అకస్మాత్తుగా రాజీనామా చేయడంలో ఆర్బీఐ గవర్నర్ గవర్నర్ బాధ్యతలు చేపట్టారు. 1980 తమిళనాడు ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన దాస్ ఢిల్లీలోని సెయిట్ స్టీఫెన్ కాలేజీలో మాస్టర్ డిగ్రీ చేశారు. బర్మింగ్‌హామ్ యూనివర్శిటీలో పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేశారు. 2016 నవంబర్‌లో పెద్దనోట్లను రద్దు చేసినప్పుడు ఆర్థిక వ్యవహారాల కార్యదర్శిగా శక్తికాంతదాస్ ఉన్నారు. 2017 జూలై 1 నుంచి పలు ప్రత్యక్ష పన్నులు

వివరాలు 2లో



# కోనేరు కోనప్ప సిఎం రేవంత్ రెడ్డితో భేటీ

# నిజామాబాద్ పసుపు యార్డు సందర్శన



# నల్గొండలో బర్డ్‌ఫ్లూ..

☛7 వేల కోళ్లు పాతిపెట్టిన వైనం..



**నల్లగొండ,ఫిబ్రవరి 22(తెలుగు – వెలుగు):** నల్గొండ జిల్లా కేతపల్లి మండలం చెరుకుపల్లి గ్రామంలోని ఓ పౌల్ట్రీ ఫారంలో భారీ సంఖ్యలో కోళ్లు చనిపో వడంతో బర్డ్ ఫ్లూ భయాందోళనకు గురిచేసింది. గ్రామంలోని రైతులు తాము నష్టపోయిన విషయాన్ని తెలియజేస్తూ, ప్రభుత్వ సహాయం కోరుతున్నారు. చెరుకుపల్లి గ్రామంలోని పౌల్ట్రీ ఫారంలో గత కొన్ని రోజులుగా కోళ్ల అనారోగ్యానికి గురవు తుండగా, ఈ సమస్య మరి ంత తీవ్రమై సుమారు 7,000 కోళ్లు ఆకస్మికంగా మరణించాయి. ఈ ఘటనతో గ్రామస్తుల మధ్య భయాందోళనలు వ్యక్తమ య్యాయి. బర్డ్ ఫ్లూ సోకినట్టుగా అనుమానం వ్యక్తమవుతున్న నేపథ్యంలో, రైతులు తక్షణమే స్పందించి, చనిపో యిన కోళ్లను జేసీబీ సహాయ ంతో పూడ్చి పెట్టారు. కోళ్ల అనారోగ్యానికి గురవుతున్న విష యాన్ని గమనించిన వెంటనే రైతులు హైదరా బాద్ నుంచి నిపుణులైన వెటర్నరీ డాక్టర్లను రప్పించారు. అయితే, పలు మార్లు వైద్యం అందించినప్పటికీ ఎటువంటి ఫలితం కనిపించ లేదు. రైతులు తమ కోళ్లను రక్షించేందుకు అన్ని విధాలుగా ప్రయత్నించినప్పటికీ, అనారోగ్యం మరింత తీవ్రమై కోళ్ల మరణాన్ని తలపెట్టింది.

## టన్నెల్ ప్రమాద ఘటనపై ప్రధాని ఆరా

(మొదటి పేజీ తరువాయి)

మూడు మీటర్ల మేర పైకప్పు పడిపోయింది. ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయాలనే లక్ష్యంతో ఇటీవల ప్రభుత్వం పనులను తిరిగి ప్రారంభించింది. ఇందులో భాగంగా నాలుగు రోజుల క్రితం పనులు ప్రారంభమ య్యాయి. ఈ ఉదయం మొదటి షిఫ్ట్‌లో సుమారు 50 మంది కార్మికులు సొరంగంలోకి వెళ్లారు. ఉదయం 8.30 గంటల సమ యంలో కార్మికులు పని చేస్తుండగా.. అకస్మాతుగా పైకప్పు కూలిం ది. దీంతో కార్మికులు భయాందోళనకు గురయ్యారు. వారిలో 42 మంది బయటకి రాగా.8 మంది కార్మికులు లోపల చిక్కుకున్నారు.

## కుంభమేళాకు కొనసాగుతున్న తాకిడి

(మొదటి పేజీ తరువాయి)

మారింది. ఈ క్రమంలో జనవరి 13 నుంచి ఫిబ్రవరి 22 మధ్య 60 కోట్ల మంది పుణ్యస్నానాలు ఆచరించారని యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ వెల్లడించారు. మహాకుంభ్ శక్తిని యావత్ ప్రపంచం కీర్తిస్తోందని ఆయన పేర్కొన్నారు. మన రాష్ట్ర సామర్థ్యం, అభివృద్ధిపై నమ్మకం లేనివారు కుంభమేళాపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. మహాశివరాత్రి లోపు 60 కోట్ల మంది పుణ్యస్నానాలు ఆచరిస్తారని ముందు అనుకు న్నామని.. కానీ దానికి ముందే అంచనాలకు మించి ప్రజలు హాజరయ్యారని అన్నారు. ప్రతీ 12 ఏళ్లకు ఓసారి నిర్వహించే ఈ మహా కుంభమేళా జనవరి 13న మొదలుకాగా.. ఫిబ్రవరి 26 వరకు కొనసాగనుంది. మొత్తం 40 నుంచి 45 కోట్ల మంది రావచ్చని తొలుత అంచనా వేశారు. కానీ, ప్రపంచం నలుమూలల నుంచి నిత్యం సరాసరి కోటిన్నర మంది వరకు వస్తున్నారు. జనవరి 29న మౌని అమావాస్య రోజే దాదాపు 8 కోట్ల మంది ప్రయాగ్‌రాజ్‌కు వచ్చినట్లు యూపీ ప్రభుత్వం పేర్కొంది. మరో నాలుగు రోజుల్లో ముగియనుం డడంతో భక్తులు భారీగా తరలివస్తున్నారు. అలాగే యూపి ప్రభుత్వం ఎప్పటికప్పుడు భద్రతా చర్యలు తీసుకుంటోంది.

## శక్తికాంత దాస్‌కు ప్రమోషన్

(మొదటి పేజీ తరువాయి)

జీఎస్‌టీలో విలీనం చేయడంలో ఆయన కీలకంగా వ్యవహరించారు. 2021లో ఆర్బీఐ గవర్నర్‌గా ఆయన పదవికాలం ముగియాల్సి ఉండగా మరో మూడేళ్లు పదవీకాలాన్ని పొడిగించారు.

## బిసి రిజర్వేషన్ల ప్రక్రియ మొదలైంది

(మొదటి పేజీ తరువాయి)

సంబంధించిన బిల్లును ప్రవేశపెట్టి, చట్టాన్ని అమలు చేసే దిశగా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలను కలుపుకుని ఢిల్లీకి వెళ్లి బీసీ రిజర్వేషన్ బిల్లును ఆమోదించేందుకు కృషి చేస్తామని మంత్రి పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర సర్వేలో 96.9? మంది పాల్గొన్నారని, కేవలం 3.1? మంది మాత్రమే అందులో పాల్గొనలేదని వివరించారు. ఈ క్రమంలో, రెండో విడత కులగణన సర్వేలో ప్రతి ఒక్కరూ పాల్గొని తమ హక్కులను వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

## పట్టాలు తప్పిన గూడ్స్

**భువనేశ్వర్ ,ఫిబ్రవరి 22(తెలుగు - వెలుగు):** ఇటీవల చోటుచేసు కుంటున్న రైలు ప్రమాదాలు ప్రయాణికులను భయాందోళనకు గురిచేస్తున్నాయి. రైళ్లు పట్టాలు తప్పడం, ఒకదానికి ఒకటి ఢీకొట్టడం, ట్రైన్లలో మంటలు చెలరేగడం వంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. టెక్నికల్ సమస్యలతో, మానవ తప్పిదాల కారణంగా కూడా రైళ్లు ప్రమాదబారినపడుతున్నాయి. తాజాగా మరో రైలు ప్రమాదం చోటుచేసుకుంది. ఒడిశాలో ఓ గూడ్స్ రైలు పట్టాలు తప్పింది.ఈ ప్రమాదంలో మూడు బోగీలు దెబ్బతిన్నాయి. ఈ ఘటన శుక్రవారం రాత్రి 8.30 గంటల ప్రాంతంలో చోటు చేసుకుంది.

## మహిళా శిశు సంక్షేమ శాఖలో కొలువులు

**- మొత్తం 14,236 పోస్టుల భర్తీకి రంగం సిద్ధం**

**హైదరాబాద్,ఫిబ్రవరి 22(తెలుగు - వెలుగు):** రాష్ట్రంలోని మహిళా శిశు సంక్షేమ శాఖలో కొలువుల జాతర మొదలైంది. అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల ఖాళీల భర్తీకి ప్రభుత్వం నుంచి గ్రీన్‌సిగ్నల్ వచ్చేసింది. ఖాళీల భర్తీకి సంబంధించిన ఫైల్ మహిళా శిశుసంక్షేమ శాఖ మంత్రి సీతక్క సంతకం చేశారు. మొత్తం 6399 అంగన్వాడీ టీచర్లు, 7837 హెల్పర్ల పోస్టుల భర్తీకి రంగం సిద్ధమైంది. ఎన్నికల కోడ్ ముగియగానే నోటిఫికేషన్ జారీ అయ్యే అవకాశం ఉంది. అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల పోస్టుల భర్తీకి సంబంధించి ఆయా జిల్లాల కలెక్టర్లు నోటిఫికేషన్‌ను జారీ చేయనున్నారు. మొత్తం 14,236 పోస్టులను తెలంగాణ ప్రభుత్వం భర్తీ చేయనుంది. తెలంగాణలో ఈ స్థాయిలో అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల కొలువులను భర్తీ చేయడం ఇదే తొలిసారి. ఖాళీల భర్తీ ప్రకియతో అంగన్వాడీలు మరింత పటిష్టంగా పనిచేయనున్నారు.

# బ్యాలట్ పత్రాల వోటింగ్‌పై ట్రంప్ వ్యాఖ్యలు పట్టించుకోండి

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 22(తెలుగు - వెలుగు):** భారత్‌లో ఎన్నికల ప్రక్రియ సమగ్రతపై మొత్తం దేశం ఆందోళనలను పరిహరించేందుకు ఇవిఎంలను కాకుండా బ్యాలట్ పత్రాలను వినియోగించాలన్న తన మిత్రుడు, యుఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యలను పట్టించుకోవలసిందిగా ప్రధాని నరేంద్ర మోడీకి కాంగ్రెస్ శనివారం విజ్ఞప్తి చేసింది. సమస్త ప్రపంచం చెబుతున్న విషయాన్ని అధికార బిజెపి ఎందుకు పెడచెవిని పెడుతోందని, దాని ప్రభుత్వం పారదర్శకతకు దూరంగా ఎందుకు వెళుతోందని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి (సంస్థాగత) కెసి వేణుగోపాల్ ప్రశ్నించారు. 'బ్యాలట్ పత్రాలు, ఒకే రోజు వోటింగ్‌పై తన అత్యుత్తమ మిత్రుడు డొనాల్డ్ ట్రంప్ సందేశాన్ని ప్రధాని మోడీ పట్టించుకుని, మన ఎన్నికల ప్రక్రియ సమగ్రత గురించి సమస్త దేశం ఆందోళనలను పరిహరిస్తారా?' అని వేణుగోపాల్ 'ఎక్స్' పోస్ట్‌లో ప్రశ్నించారు.గవర్నర్ల సమావేశంలో ట్రంప్ వ్యాఖ్యలను వేణుగోపాల్ ఉటంకిస్తూ, 'మహారాష్ట్రలో అకస్మాత్తుగా లక్షలాది మంది వోటర్ల చేర్పు లేదా ప్రతిపక్ష వోట్ల లక్షిత తొలగింపు విషయమై ఆయన ప్రియతమ మిత్రుడు కూడా కలవరపడతారని నా నమ్మకం' అని తెలిపారు. బ్యాలట్ పత్రాలు, ఒకే రోజు వోటింగ్ విధానానికి తిరిగి వెళ్లాలని, వోటింగ్ యంత్రాలు వ్యయభరితమని



ట్రంప్ ఆ సమావేశంలో గవర్నర్లతో సూచించారు. ఇవిఎంలు లోపభూయిష్టమని ఏ ఒక్కరూ నిరూపించలేకపోయారని ఎన్నికల కమిషన్ స్పష్టం చేస్తున్నప్పటికీ బ్యాలట్ పత్రాలతో తిరిగి ఎన్నికలు నిర్వహించాలని కాంగ్రెస్ కోరుతోంది. బ్యాలట్ పత్రాల విధానానికి తిరిగి వెళ్లేది లేదని ప్రభుత్వం కూడా పార్లమెంట్‌లో పదే పదే స్పష్టం చేసింది.

## కులగణనతో బిసిల భవిష్యత్ అంధకారం

**● కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ కిషన్ రెడ్డి**



**నిజామాబాద్,ఫిబ్రవరి 22(తెలుగు - వెలుగు):** రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపిస్తుందని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి ఆరోపించారు . శనివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కులగణన వల్ల రానున్న కాలంలో బీసీల భవిష్యత్ అంధకారంగా మారే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కులగణనపై తమతో చర్చకు వస్తామని కాంగ్రెస్ చెప్పడం హాస్యస్పదంగా ఉందని పేర్కొన్నారు. తాము చర్చలకు సిద్ధంగానే ఉన్నామని, దానికి ముందు వారు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చిన అనంతరం తమతో చర్చలకు రావాలని కిషన్ రెడ్డి సవాల్ విసిరారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని విమర్శించారు. అధికారంలోకి రాక ముందు వంద రోజుల్లో వాగ్దానాలు పూరి చేస్తామని మాటిచ్చిన కాంగ్రెస్, 400 రోజులు గడుస్తున్న వారిచ్చిన వాగ్దానాలు అమలుకు నోచుకోలేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ కంటున్న కలలు నీరుగారి పోతున్నాయని, దేశంలో జరుగుతున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి వచ్చింది గాడిద గుడ్డేనని విమర్శించారు. అందుకు ఢిల్లీ ఎన్నికలే నిదర్శనమని కేంద్రమంత్రి అన్నారు. రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ పార్టీ బీసీలకు తీవ్ర అన్యాయం చేస్తుందని, బీసీలు కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతారని వెల్లడించారు.ఈ సమావేశంలో జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, ఎంపీ అరవింద్, అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ, బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులచారి, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## కోనేరు కోనప్ప సిఎం రేవంత్ రెడ్డితో భేటీ



**హైదరాబాద్,22(తెలుగు - వెలుగు):** సిర్పూర్ కాగజ్‌నగర్ మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప శనివారం సిఎం రేవంత్ రెడ్డిని కలిశారు. మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి తో కలిసి కోనేరు కోనప్ప సిఎంతో ఆయన నివాసంలో భేటీ అయ్యారు. తాను ఎమ్మెల్యేగాగా ఉన్నప్పుడు మంజూరు చేసిన అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని, నియోజకవర్గ పార్టీ బాధ్యతలను తనకు అప్పగించాలని సిఎంకు ఆయన విజ్ఞప్తి చేసినట్టుగా తెలిసింది. నియోజకవర్గంలో తన మాట నెగ్గడం లేదని, గతంలో మంజూరు చేసిన అభివృద్ధి పనులను పక్కన పెట్టేశారని కోనప్ప సిఎంకు ఫిర్యాదు చేసినట్లుగా సమాచారం.ఈ సందర్భంగా పార్టీ మార్పు విషయమై కోనప్ప స్పందిస్తూ తాను కాంగ్రెస్‌కు రాజీనామా చేసినట్లుగా బిఆర్‌ఎస్ లో చేరబోతున్నట్లుగా జరిగిన ప్రచారాన్ని ఆయన ఖండించారు. చివరివరకు కాంగ్రెస్‌లోనే కొనసాగుతానని కోనప్ప ప్రకటించారు. శుక్రవారం తాను కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లుగా మీడియాకు లీక్ ఇచ్చిన కోనప్ప అనూహ్యంగా యూటర్న్ తీసుకుని మళ్లీ సిఎం రేవంత్ రెడ్డిని కలవడం రాజకీయవర్గాలను విస్మయ పరిచింది. సిఎం రేవంత్ రెడ్డిని కలిసిన అనంతరం కోనప్ప తన మనసు మార్చుకుని కాంగ్రెస్‌లో కొనసాగేందుకు నిర్ణయించుకున్నట్లుగా సమాచారం.

## ఫాల్కన్ ఇన్వాయిస్ కేసులో దర్యాప్తు

**హైదరాబాద్,ఫిబ్రవరి 22(తెలుగు - వెలుగు):** ఫాల్కన్ ఇన్వాయిస్ డిస్కౌంట్ పేరుతో వేల మందిని మోసం చేసిన కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దర్యాప్తును ముమ్మరం చేసింది. ఫాల్కన్ క్యాపిటల్ వెంచర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థపై ఎన్‌ఫోర్స్‌మెంట్ కేస్ ఇన్ఫర్మేషన్ రిపోర్టు నమోదు చేయడంతో విచారణ మరింత వేగవంతమైంది. హైదరాబాద్ హైటెక్ సిటీ హుడా ఎన్‌క్లేవ్ కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహించిన ఈ సంస్థ, ఇన్వాయిస్ డిస్కౌంట్ పేరుతో అధిక లాభాలను వాగ్దానం చేసి, రూ.1,700 కోట్ల మేర నిధులను సమీకరించింది. సైబరాబాద్ ఎకనామిక్ అఫెన్సెస్ వింగ్ నివేదిక ప్రకారం, ఈ సంస్థ నిర్వాహకులు దుబాయ్, మలేషియా సహా 14 షెల్ కంపెనీలకు రూ.850 కోట్లను మళ్లించినట్లు నిర్ధారణ అయ్యింది.

# సొరంగ ప్రమాదానికి బాధ్యత రేవంత్‌దే

(మొదటి పేజీ తరువాయి)

రీటైనింగ్ వాల్ కుప్పకూలిన ఘటన మరువకముందే రాష్ట్రంలో మరో దుర్ఘటన జరగడం కాంగ్రెస్ సర్కారు వైఫల్యానికి నిదర్శనమని మండిపడ్డారు. గుత్తేదార్లతో కుమ్మక్కై, కమీషన్ల వేటలో పర్యవేక్షణ గాలికి వదిలేయడం, నాణ్యతా ప్రమాణాల విషయంలో పూర్తిగా రాజీపడటం వల్లే ఇలాంటి ఘటనలు జరుగు తున్నాయని ఆరోపించారు. చిక్కుకుపోయిన కార్మికులను క్షేమంగా బయటకు తీసుకువచ్చేందుకు యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టాలన్నారు. ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలన్నారు. భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటనలు జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం నిబంధనల మేరకు పనులు జరిగేలా చూడాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా ఒక బ్యారేజీలో కేవలం పిల్లర్ కుంగితే నానా హంగామా చేసిన కాంగ్రెస్ నేతలు.. వారి హయాంలో జరుగుతున్న వరుస వైఫల్యాలపై ఏమంటారని ప్రశ్నించారు. సుంకిశాల ప్రమాదంలో గుత్తేదారును కాపాడేందుకు వాస్తవాలు దాచి పెట్టిన ప్రభుత్వం.. కనీసం ఎస్ఎల్‌బీసీ ఘటనలో పారదర్శకంగా దర్యాప్తు జరిపి ప్రమాదానికి గల కారణాలను బయటపెట్టాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. కోట్లాది రూపాయల ప్రజాధనంతో చేపడుతున్న ఎస్ఎల్‌బీసీ సొరంగం కూలిపోవడం కాంగ్రెస్ సర్కార్ అసమర్ధతకు, చేతగాని తనానికి నిదర్శనం అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు. చేయక చేయక ఒక ప్రాజెక్టు పనులు మొదలుపెట్టి ఆరంభంలోనే అంతం చేసిన ఘనత కాంగ్రెస్ పాలకులదే అని విమర్శించారు. మొన్న సుంకిశాలలో రీటైనింగ్ వాల్ కూలిన ఘటన, నేడు ఎస్ఎల్‌బీసీ సొరంగం కుప్ప కూలడం కాంగ్రెస్ కమిషన్ సర్కారు వైఫల్యానికి నిదర్శనం అని హరీశ్‌రావు విమర్శించారు. ఈ ఘటనకు పూర్తి బాధ్యత ప్రభుత్వానిదే. గత నాలుగు రోజులుగా కొద్దికొద్దిగా మట్టి కూలుతున్నదనీ గుర్తించినప్పటికి ఎలాంటి ముందస్తు జాగ్రత్తలు తీసుకోకపోవడం రేవంత్ సర్కార్ నిర్లక్ష్యమేనని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో ఏడుగురు కార్మికులు తీవ్రంగా గాయపడగా, మరికొంత మంది కార్మికులు లోపల ఉన్నట్లు తెలుస్తుంది. వారిని క్షేమంగా బయటకు తీసుకువచ్చేందుకు యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టాలి. ఈ ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించి వారి ప్రాణాలు కాపాడాలి. డీ వాటరింగ్ చేసి, వెంటనే విద్యుత్ పునరుద్ధరించి, శిథిలాలను తొలగించి కార్మికులను వెంటనే బయటకు తీసుకురావాలి. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ వెంటనే ఈ ఘటనపై దర్యాప్తు చేయాలని డిమాండ్ చేస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## నిజామాబాద్ పసుపు యార్డు సందర్శన

**● రైతులు దారుణంగా మోసపోతున్నారు: కవిత**

**నిజామాబాద్,ఫిబ్రవరి 22(తెలుగు - వెలుగు):** నిజామాబాద్ పసుపు యార్డు ఎమ్మెల్సీ కవిత సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. నిజామాబాద్ పసుపు యార్డులో.. రైతులు దారుణంగా మోసపోతున్నారని, వారం రోజులుగా ధరలు పడిపోయాయన్నారు. కేంద్రం 15 వేలు మద్దతు ధర ఇస్తామని గొప్పలు చెప్పి రైతులను మోసం చేశారని, పసుపు బోర్డు కు చట్ట బద్దత లేదన్నారు ఎమ్మెల్సీ కవిత. పార్లమెంట్ లో బిల్లు పెట్టీ .. బిల్లు పాస్ చేస్తే రైతులకు మేలు జరుగుతుందని, పసుపు మార్కెట్ లో రైతులను బ్లాక్ మెయిల్ చేసే పరిస్థితి అని ఆమె మండిపడ్డారు. ప్రభుత్వం పట్టించుకోక పోవడం వల్లే ఈ పరిస్థితి అని, పసుపు కు 12 వేలు ఇస్తామని గతంలో సీఎం రేవంత్ చెప్పారన్నారు. పసుపు రైతులకు బోనస్ ఇవ్వాలని, కేంద్రం పై పసుపు 15 వేలు ధర ఇవ్వాలని పోరాటం ఉంటుందన్నారు. పసుపు బోర్డుకు చట్ట బద్ధత కల్పించాలని బీఆర్ఎస్ తరపున పోరాటం చేస్తామన్నారు ఎమ్మెల్సీ కవిత.






## మనోజ్ దంపతులకు కాకినాడ ఎంపీ శుభాకాంక్షలు

**తెలుగు - వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో:** అనపర్తి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్, యువనేత నల్లమిల్లి మనోజ్ రెడ్డి సుమేఘరెడ్డి వెడ్డింగ్ రిసెప్షన్ సందర్భంగా ఎంపీ తంగెళ్ళ ఉదయ శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలిపారు.శనివారం రామవరంలో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి నివాసంలో నూతన జంటకు కాకినాడ ఎంపీ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డితో కొద్దిసేపు ఎంపీ తంగెళ్ళ ముచ్చటించారు.కాగా రామకృష్ణారెడ్డి మహాలక్ష్మి దంపతుల తనయుడు మనోజ్ వివాహం ఈ నెల 8 న హైదరాబాద్ లో అంగరంగ వైభవంగా జరిగింది.ఈ సందర్భంగా ఆదివారం (నేడు) అనపర్తిలో ఎమ్మెల్యే నల్లమిల్లి భారీగా వివాహ విందుకు ఏర్పాటు చేయడం జరిగింది. రిసెప్షన్ కు విచ్చేసే వేలాదిమంది అతిరథ మహారథులు, అతిథులు, పార్టీ నేతలు, కార్యకర్తలు, బంధు మిత్రులకు ఎటువంటి అసౌకర్యం,ఇబ్బందులు లేకుండా తగిన విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు.

## ఘనంగా బిజెపి నేత మాధవరం కాంతారావు జన్మదిన వేడుకలు...

**- బిజెపి కార్యాలయంలో రక్తదాన శిబిరం...**



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్పల్లి బిజెపి కార్యాలయంలో రాష్ట్ర బిజెపి నాయకులు కూకట్పల్లి నియోజకవర్గం బిజెపి ఇన్చార్జ్ మాధవరం కాంతారావు పుట్టినరోజు వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. జన్మదినం సందర్భంగా రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, రాష్ట్ర బిజెపి నాయకులు నాయినేని సూర్య ప్రకాష్ రావు తదితరులు రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు కార్యకర్తలు రక్తదానం చేశారు.

## మహాకుంభమేళలో పుణ్య స్నానం ఆచరించిన మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** ప్రయాగ్ రాజ్ మహాకుంభమేళాలో త్రివేణి సంగమంలో శనివారం ఉదయం కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి తమ కుటుంబ సభ్యులతో పుణ్య స్నానం ఆచరించారు. పుణ్య స్నానం చేస్తూ మహాశివునికి సూర్య నమస్కారం చేసి దేశం, తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుఖ శాంతులతో ఉండాలని కోరుకున్నారు.

## విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

- **పాల్గొన్న నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం**
- **బీసీ ఉద్యమ నేత వట్టె జానయ్య యాదవ్**

**నల్గొండ, నకిరేకల్,ఫిబ్రవరి 22:** నకిరేకల్ నియోజకవర్గ పరిధిలోని మంగళపల్లి గ్రామం శ్రీశ్రీశ్రీ లింగమంతుల స్వామి గంగా భవాని, పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో EX ఎంపీపీ గంగాధర్ రావు,కేశబోయిన మల్లయ్య యాదవ్, వల్లాల సైదులు యాదవ్,గొడ్డేటి సైదులు,కుర్ర రామలింగయ్య యాదవ్, మరియు యాదవ పెద్దలు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం...

- **జహీరాబాద్ మాజీ ఎంపీ బీవీ పాటిల్...**




**తెలుగు వెలుగు న్యూస్ పెద్ద శంకరంపేట్ ఫిబ్రవరి 22:** ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని జహీరాబాద్ మాజీ ఎంపీ బీవీ పాటిల్ అన్నారు.. శనివారం పెద్ద శంకరంపేట లోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు.. అనంతరం బిజెపి ఎమ్మెల్సీ పట్టభద్రుల అభ్యర్థి అంజిరెడ్డి.. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్కా కొమరయ్య లకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందన్నారు.. దేశం మొత్తం భారతీయ జనతా పార్టీ వైపు చూస్తుందని.. ఇటీవల ఢిల్లీలో మహారాష్ట్రలో భారీ మెజార్టీతో గెలుపొందడం జరిగిందన్నారు.. బిజెపితోనే సుస్థిర పాలన అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు కోణం విట్టల్.. సంగారెడ్డి జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు పత్రి రామకృష్ణ.. మాజీ సర్పంచ్ సుధాకర్.. మండల బిజెపి నాయకులు శ్రావణ్ కుమార్.. కృష్ణ. రాజమళ్ళ సాయిలు.. ఆయా గ్రామాల బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పని చేస్తున్న అర్హులైన కార్మికులకు సామాజిక న్యాయం, సమస్యలపై పోరాడాలి: బండి రమేష్



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కార్మిక విభాగం బలోపేతం చేస్తు పని చేస్తున్న అర్హులైన కార్మికులకు సామాజిక న్యాయం, సమస్యలపై పోరాడాలని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఐ ఎన్ టి యు సి వైస్ ప్రెసిడెంట్ కాస నర్సింహా యాదవ్ ఇటీవల నూతనంగా ఏర్పాటైన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కమిటీలో కూకట్ పల్లి నియోజకవర్గానికి మూసాపేట్ డివిజన్ ప్రాంతానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కూకట్ పల్లి నియోజకవర్గం ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు కాస నర్సింహా యాదవ్ ని నూతనంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఐ ఎన్ టి యు సి వైస్ ప్రెసిడెంట్ గా నియమిం చారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ని మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. అనంతరం బండి రమేష్ అభినందించి కాంగ్రెస్ పార్టీ నీపై నమ్మకం తో ఈ పదవి ఇచ్చినందుకు కార్మిక విభాగం బలోపేతం చేస్తు పరిశ్రామిక రంగం లో పని చేస్తున్న అర్హులైన కార్మికులకు వారి సామాజిక న్యాయం, సమస్యలపై పోరాడాలని అలాగే సంఘటిత, అసంఘటిత కార్మికులు భవన, ఇతర నిర్మాణ రంగ కార్మికుల కోసం ఉన్న ప్రభుత్వ పథకాలు ఇపించడంలో నీ వంతు కృషి చేయాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు, లక్ష్మయ్య, పుష్పరెడ్డి, సప్పిడి భాస్కర్, పడాల శివ నారాయణ, ప్రకాష్, హుస్సేన్, జమీర్, ఎండీ మోసిన్, ఎం.మైసయ్య, ఎండీ నయీమ్, ఎజాజ్, మోసిన్, ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## నిజాంపూర్ (కే) పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** సదాశివపేట మండలంలోని నిజాంపూర్ (కె) ప్రాథమిక పాఠశాలలో శనివారం ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు జరుపు కున్నారు .విద్యార్థులు ఉపాధ్యాయులుగా నటించి తరగతిలోని తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు.అనంతరం జరిగిన సమావేశంలో ఉపాధ్యా యులుగా నటించిన విద్యార్థులు మాట్లాడుతూ బోధనలో ప్రతిరోజు ఉపాధ్యాయులు ఎంత కష్టపడుతున్నారో ఈరోజు తెలిసిందని అన్నారు .పాఠశాల ప్రధానో పాధ్యాయులు రామకృష్ణ మాట్లాడుతూ ప్రతిరోజు ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలు శ్రద్ధగా విని ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మరియు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. డిఇఓ గా సంజయ్, ఎంఈఓ గా ప్రేమ్ కుమార్, హెడ్మాస్టర్ గా నిహారిక,ఉపాధ్యాయులుగా మమత, శ్రీవిద్య సాత్విక,మనూష ,ఘనసింధు, సిల్వన,ప్రణతి,సాయి సహస్ర వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ ఉపాధ్యాయినిలు నవనీత, సునీత మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆత్మ లింగేశ్వర స్వామి ప్రాణ ప్రతిష్ట మహోత్సవాల్లో పాల్గొన్న జహీరాబాద్ మాజీ ఎంపీ బీబీ పాటిల్...




**తెలుగు న్యూస్ పెద్ద శంకరంపేట్ ఫిబ్రవరి 22:** పెద్ద శంకరంపేట మండల పరిధిలోని గొట్టిముక్కుల గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఆత్మ లింగేశ్వర స్వామి శివాలయ ప్రాణ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాల్లో శనివారం జహీరాబాద్ మాజీ ఎంపీ బీబీ పాటిల్ పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.. వేద బ్రాహ్మణ పండితుల మంత్రోచ్చారణలతో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు పూజలు చేశారు.. శనివారం ప్రతిష్ట మహోత్సవాలలో భాగంగా దేవత పూజలు.. మూల మంత్ర హవనం.. రుద్ర హెూమం.. ధాన్య అభిషేకం.. పుష్పాభిషేకం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొని పూజా కార్యక్రమాల లో పాల్గొంటున్నారు.పేట మండల బిజెపి అధ్యక్షుడు కోణం విట్టల్.. గొట్టిముక్కుల గ్రామ పెద్దలు ఆలయ కమిటీ బాధ్యులు దత్తు సూర్యప్రకాష్ హనుమంతు సంగయ్య కిషన్ గంగారాం . కృష్ణమూర్తి.. బిజెపి నాయకులు పత్రి రామకృష్ణ శ్రావణ్ కుమార్ కృష్ణ అధిక సంఖ్యలో మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సెంట్ ఆంథోనీ హై స్కూల్‌లో ఎస్.డి జి. ఘనంగా నిర్వహణ




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** సెంట్ ఆంథోనీ హై స్కూల్లో విద్యార్థుల ఎస్.డి జి. కార్యక్రమం ఘనంగా జరిగింది. చిన్నారులు వివిధ కార్యక్రమాలు, నృత్యాలు, పాటలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో చిన్నారులు విద్యారంగంలో ప్రతిభను చాటారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు హర్షించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఇందులో భాగంగా పాఠశాల చైర్మన్ ఈ ఆంథోనీ రెడ్డి గారు మాట్లాడుతూ నేటి పిల్లలే రేపటి భవిష్యత్తు అని ఆ భవిష్యత్తుకు నాణ్యమైన విద్యను అందించడం అవసరమని ఇందులో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆనంద్ ప్రశాంత్ రెడ్డి గారు మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తుకు ముఖ్యమైనటువంటి ఆయుధం చదువు అలాంటి చదువు దొరికేది కేవలం నాణ్యమైనటువంటి పాఠశాలలోనే. భవిష్యత్తుకు మంచి పాఠశాలను ఎంచుకోవాలని తల్లిదండ్రులకు తెలియజేస్తూ పిల్లలకు మంచి భవిష్యత్తును కల్పించాలని తెలియజేశారు. ఇందులో పాఠశాల యజమాన్యం,ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కెపిహెచ్బి కాలనీలో జోనల్ కమిషనర్ పర్యటన....



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ శనివారం కెపిహెచ్బి కాలనీలో పర్యటించారు. మలేషియా టౌన్షిప్ పరిసర ప్రాంతాల్లో నెలకొన్న స్థానిక సమస్యలు పారిశుద్ధ నిర్వహణ, వెలగని వీధిదీపాలు టౌన్షిప్ పక్కనే ఉన్న పార్కులో సీనియర్ సిటిజన్స్ కు ప్రవేశ రుసుం వసూలు చేయడంపై కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్తో కలిసి జోనల్ కార్యాలయంలో చౌహాన్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సమస్యలు వెంటనే పరిష్కరించాల్సిందిగా వారు కోరారు. అంతకుముందే వీరు సమస్యలను బండి రమేష్ వద్ద పేర్కొనడంతో ఆయన కాలనీ వాసులతో కలిసి పార్కును టౌన్షిప్ పరిసర ప్రాంతాలను పరిశీలించారు ఆయన జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో చౌహాన్ శనివారం ఆయా ప్రాంతాలను, పార్కును పరిశీలించి అవసరమైన ఏర్పాట్లు చేయనున్నట్లు ప్రకటించారు. పారిశుధ్య పనులను వెంటనే ప్రారంభించారు దీంతో కాలనీవాసులు హర్ష%శీ% వ్యక్తం చేశారు ఇన్చార్జి బండి రమేష్ కి జోనల్ కమిషనర్ చౌహాన్ కి వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

## కూకట్పల్లి బీజేపీ ఇన్చార్జ్ మాధవరం కాంతారావు జన్మదిన వేడుకలు...

- **రక్తదాన శిబిరం సందర్భంగా సర్టిఫికెట్లను ప్రధానం చేసిన వడ్డేపల్లి...**

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్ పల్లీ బిజెపి కార్యాలయం కుకట్ పల్లి అసెంబ్లీ బిజెపి ఇంచార్జ్ మాధవరం కాంతారావు జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని,వారిని ఘనంగా సన్మానించి కేక్ కట్ చేయించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. తదనంతరం కాంతారావు పుట్టినరోజు సందర్భంగా బీజేపీ కార్యాలయ ప్రాంగణం నందు నిర్వహించిన రక్తదాన శిబిరంలో రక్తాన్ని దానం చేసిన దాతలకు రాజేశ్వరరావు సర్టిఫికెట్లు అందించి వారిని అభినందించారు .ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాయినేని సూర్యప్రకాష్ రావు, అర్శనపల్లి సూర్యారావు,జిల్ల కో కన్వీనర్ యాంజాల పద్మయ్య, అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు నియోజకవర్గంలోని బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఎల్లమ్మ బండలో ప్రవేట్ స్థలం చూపిస్తూ ప్రభుత్వ స్థలంలో అక్రమంగా నిర్మిస్తున్న ఐదంతస్తుల భవనంపై చర్యలు తీసుకోండి...

**● బాలానగర్ ఎమ్మార్వోకు ఫిర్యాదు చేసిన బిజెపి నేతలు...**

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు ప్రవేట్ స్థలంలో చూపిస్తూ నిర్మాణం ప్రభుత్వంభూమిలో చేపడుతూ అక్రమంగా ఐదంతస్తుల భవనాన్ని యదేచ్చగా నిర్మిస్తున్న సదరు నిర్మాణదారులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బిజెపి నాయకులు శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో శనివారం బాలనగర్ ఎమ్మార్వోకు ఫిర్యాదు చేశారు. బాలనగర్ మండల పరిధిలోని శంసిగూడ ఎల్లమ్మ బండలో సర్వే నంబరు 57 ప్రభుత్వ భూమిని అక్రమించుకొని 737 స్క్వేర్ మీటర్స్ అనగా 300 చదరపు గజాలలోసర్వే నెంబర్ 32 చూపిస్తూ అధికారులను తప్పుదోవ పట్టిస్తూ అనుమతులు తీసుకొని ప్రభుత్వ స్థలంలో నిర్మాణము చేపడుతున్నారని వినతి పత్రంలో పేర్కొన్నారు. శంషిగూడ ప్రభుత్వ పాఠశాల వెనకాల హై టెన్షన్కు ఆనుకొని బహిరంగంగా జరుగుతున్న అక్రమ నిర్మాణంపై అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఈ విషయంలో కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ



జిహెచ్ఎంసి అధికారులకు మరియు అడిషనల్ కలెక్టర్ కు ఇటీవల ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం జరిగిందనీ వారు తెలియజేశారు. సర్వే నెంబర్ 32, షంషిగూడ గ్రామం, కూకట్పల్లి సర్కిల్ నందు 737 స్క్వేర్ మీటర్ స్లో ఐదంతస్తుల రెసిడెన్షియల్ నిర్మాణం కోసం జిహెచ్ఎంసీ నుంచి అనుమతులు (006663/GHMC/3186/KPL2/2024) అనుమతులు తీసుకోవడం జరిగిందన్నారు. ఇంత జరుగుతున్నా రెవెన్యూ అధికారులు కానీ మున్సిపల్ అధికారులు కానీ ఎలాంటి చర్యలు తీసుకోకుండా సహకరించడం పలు సందేహాలకి ఆస్కారం కలుగుతోందని,గత ఆరు నెలలుగా అక్రమ నిర్మాణం జరుగుతున్న రెవెన్యూ అధికారులు వారికి అనుకూలంగా రెవెన్యూ స్కెచ్ ప్లాన్ అయిన ఇచ్చి ఉండాలి, లేదంటే అనుమతులు ప్రైవేట్ భూముల్లో తీసుకొని ప్రభుత్వ భూములు నిర్మాణం జరుగుతుందంటే మున్సిపల్ రెవెన్యూ అధికారులు సహకరించడం వల్లనే ఇది సాధ్యమవుతుంద నీ ఆరోపించారు. తక్షణమే రెవెన్యూ మున్సిపల్ అధికారులు నిర్మాణం జరుగుతున్న ప్రదేశాన్ని పరిశీలించి అవసరమైతే జాయింట్ సర్వే చేసి ప్రభుత్వ భూమిని గుర్తించి అక్రమ నిర్మాణ అనుమతులు రద్దు చేయడం కాకుండా ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాన్ని కూల్చివేసి మరియు ప్రభుత్వ భూమి అక్రమించుకుని అక్రమా అనుమతులు పొందడమే కాకుండా నిర్మాణము చేస్తున్న వారిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని ప్రభుత్వ భూమిని కాపాడి ప్రజా ప్రయోజనాల కోసం వినియోగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏపీ నాయకులు చేదురుమల్లి శ్రీనివాస్ గౌడ్, శంకర్ రెడ్డి, సంతోష్ గుప్తా, నర్సింగ్ రావు, మంజునాథ తదితరులు పాల్గొన్నారు.





## వికారాబాద్ మండల్ ఎస్సీ సెల్ అధ్యక్షులుగా నియామకం

**- సిద్దులూర్ సి శ్రీనివాస్**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 22 తెలుగు వెలుగు:** వికారాబాద్ పట్టణంలో బి ఆర్ స్ పార్టీ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ తన నివాసంలో సిద్దులూర్ శ్రీనివాస్ ను బి ఆర్ స్ పార్టీ నుంచి వికారాబాద్ మండల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు గా నియమింపబడినారు. అందుచేత వారికి అందరి సమక్షంలో శాలువా వేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస మాట్లాడుతూ ముందుగా జై తెలంగాణ జై కేసీఆర్ జై బి ఆర్ స్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ కు ధన్యవాదాలు తెలుపుతూ నా పైన నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించారు. ఈ కార్యక్రమంలో మండల్ ప్రెసిడెంట్ మైపాల్ రెడ్డి, మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడాల అశోక్, మైనార్టీ అధ్యక్షుడు గాయాజుద్దీన్,సిద్దులూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు సూనిల్ కుమార్, ప్రవీణ్, సునీల్, బాలరాజ్, షఫీద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ శ్రేణులు...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** నిరంతరం ప్రజా సేవ చేస్తూ నియోజకవర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ఎమ్మెల్యే గా అభివృద్ధి పనులే కాదు నా అన్న వారికి ఎవరు లేకున్నా నేనున్నా అంటూ భరోసా ఇస్తున్న కూకట్ పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు లక్ష్మీబాయి దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. బి ఆర్ యస్ పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గ కో ఆర్డినేటర్ సతీష్ అరోరా, తూముకుంట మున్సిపల్ మాజీ చైర్మన్ కారంగుల రాజేశ్వరరావు, బి ఆర్ యస్ పార్టీ సీనియర్ నాయకులు కంచనపల్లి నాగరాజు తదితరులు పూల బొకే అందజేసి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా శ్రీ శ్యామ ఫాల్గుణ ఐదవ మహోత్సవ వేడుకలు...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** శ్రీ శ్యామ ఫాల్గుణ 5'వ మహోత్సవం అత్తాపూర్ లోని ఎస్.ఎన్.సి కన్వెన్షన్ హాల్లో శ్రీ లఖదతర్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో శ్యాం బాబ ఆశీస్సులతో భగవాన్ శ్రీ రాముని భక్తి పార్వస్వమైన భజన కీర్తనలతో పెద్ద ఎత్తున తెల్లవారుజామున వరకు భజన కార్యక్ర మాలను ఘనంగా నిర్వహించారు. లఖదతర్ కుటుంబ సభ్యుల ఆహ్వానం మేరకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని శ్యామ్ బాబ దివ్యదర్శనమును గావించి వారి యొక్క ఆశీర్వాదములు తీసుకున్నారు. వారి ఆహ్వానాన్ని మన్నించి భజన కార్యక్రమంలో పాల్గొన్నందుకు కమిటీ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావుని ఘనంగా సన్మానించారు.



## జాతీయ పోటీలకు ఎంపికైన ఐజా మీర్

**● నాసర్ పోలోలో నేషనల్ జూనియర్ క్వాలిఫైయింగ్ పోటీలు**





**తెలుగు వెలుగు హైదరాబాద్, ఫిబ్రవరి 22:** ఎక్వెస్ట్రియన్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (%EFI%) ఆధ్వర్యంలో నేషనల్ జూనియర్ క్వాలిఫైయింగ్ పోటీలు జన్వాడ లోని నాసర్ పోలోలో శనివారం ఘనంగా జరిగాయి. ఈ పోటీలకు దేశవ్యాప్తంగా యువ రైడర్స్ పాల్గొన్నారు.పోటీల్లో %CH1, CH%2, యంగ్ రైడర్స్ కేటగిరీలలో జంపింగ్ ఈవెంట్స్ నిర్వహించగా, అద్భుత ప్రదర్శన కనబరిచిన ఐజా మీర్ %EFI% రైడర్ %ID: P%103411 తన గుర్రం డెలానో పై అద్భుత ప్రదర్శన కనబరిచింది. ఆమె నేషనల్స్‌లో పోటీ చేసే అర్హత సాధించింది.ఈ ఈవెంట్‌ను నాసర్ పోలో సీఈఓ మీర్ అహ్మద్ సమర్థవంతంగా నిర్వహించారు. పోటీలకు కల్నల్ దుశ్యంత్ బాలి, కల్నల్ ఎస్.ఎల్. రెడ్డి న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు.ఈవెంట్‌కు ముందు ఉదయం సెషన్‌లో డా. రవీందర్ రెడ్డి పోటీల్లో పాల్గొన్న గుర్రాల ఆరోగ్యాన్ని పరిశీలించి, వాటి ఫిట్‌నెస్‌ను నిర్ధారించారు. ఈ పోటీలు భారతీయ ఈక్వెస్ట్రియన్ క్రీడలకు మేటి ప్రతిభావంతులను అందించడానికి ఓ విశిష్ట వేదికగా నిలిచాయి.

## ఫైనాన్షియల్ మేనేజ్మెంట్‌పై సిబ్బందికి అవగాహన కార్యక్రమం..











**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** పని ప్రదేశంలో మహిళా సిబ్బందితో మర్యాదగా నడుచుకోవాలి.ఇతరుల పట్ల గౌరవం అనేది మొదటగా మన నుండి ప్రారంభంకావాలి.3-నెలల వృత్తి నైపుణ్యత శిక్షణను పూర్తి చేసుకున్న కొత్త కానిస్టేబుల్స్ కు పలు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ శ్రీ చెన్నూరి రూపేష్ ఐపియయస్., గారు.ఈ రోజు తేదీ: 22.02.2025 నాడు గీతం ఇంజినీరింగ్ కాళాశాల, రుద్రారం నందు ఏర్పాటు చేసిన పైనాన్షియల్ మేనేజ్మెంట్, వర్క్ ప్లేస్ నందు మహిళలపై జరుగుతున్న లైంగిక వేదింపుల గురించి సిబ్బందికి ఒక రోజు అవగాహన కార్యక్రమాని నిర్వహించిన జిల్లా ఎస్పీ శ్రీ చెన్నూరి రూపేష్ ఐప్నియస్. గారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ.. వర్క్ ప్లేస్ నందు మహిళా సిబ్బందితో మర్యాదగా నడుచుకోవాలని, మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వారి పట్ల కఠినంగా వ్యవహరించడం జరుగుతుంది అన్నారు. నూతన చట్టాల ప్రకారం మహిళల పై జరుగుతున్న నేరాలకు కఠిన శిక్షలు ఉన్నాయని గుర్తుచేశారు. అదే విధంగా పోలీసు స్టేషన్ కు వచ్చిన ప్రతి ఒక్కరితోనూ మర్యాదగా మాట్లాడాలని పోలీసు శాఖకు మంచి పేరు రావాలంటే గ్రౌండ్ లెవెల్ లో ప్రజలకు దగ్గరగా ఉండే సిబ్బంది ప్రవర్తన మీదనే ఆదార పడి ఉంటుందని ఎస్పీగారు అన్నారు.పైనాన్షియల్ మేనేజ్మెంట్ గురించి మాట్లాడుతూ... మొదటి నుండే పైనాన్షియల్ మేనేజ్మెంట్ నందు ఒక సిస్టమేటిక్ గా/క్రమ బద్ధమైన ప్లాన్ ను కలిగి ఉండాలని, ఏది అవసరం, ఏది అత్యవసరం అనేది గుర్తెరిగి డబ్బులు ఖర్చు చేయాలని అన్నారు. అనవసరంగా అత్యాశకు పోయి డబ్బులు రెట్టింపు అవుతాయని, ఇతర సామాజిక మాధ్యామలలో వచ్చే అసత్యపు మాటలను నమ్మి మోసపోరాదని అన్నారు. అనవసర లోన్ యాప్ ల జోలికి వెళ్లరాదని, మన అవసారాన్ని బట్టి ముందుకు వెళ్లాలని అన్నారు. పైనాన్షియల్ మేనేజ్మెంట్ సలహా దారు రూప్ కుమార్ (సి.ఎ) మాట్లాడుతూ.. ఎలాంటి ఇన్వెస్ట్మెంట్ ప్లాన్స్ చేయడం వలన లాభాలు పొందవచ్చు అని, ఇన్ కం టాక్స్ రిటర్న్ ఏవిధంగా ఫైల్ చేయాలి, అనే మెలకువలతోపాటు సిబ్బంది అడిగిన సందేహాలకు వివరణతో కూడిన సమాధనాలు తెలియజేశారు. అదనపు ఎస్పీ ఎ.సంజీవ రావ్ గారు. అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఇ.కళ్యాణి, డియస్పిలు రవీందర్ రెడ్డి, సత్యయ్య గౌడ్, రామ్మోహన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, జిల్లా ఇన్స్పెక్టర్స్, ఎస్ఐలు ఎస్బి ఇన్స్పెక్టర్స్ విజయ్ కృష్ణ, డీసీర్బి ఇన్స్పెక్టర్స్ రమేశ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం...

**● జహీరాబాద్ మాజీ ఎంపీ బీబి పాటిల్...**





**తెలుగు వెలుగు న్యూస్ పెద్ద శంకరంపేట్ ఫిబ్రవరి 22:** ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని జహీరాబాద్ మాజీ ఎంపీ బీబీ పాటిల్ అన్నారు.. శనివారం పెద్ద శంకరంపేట లోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు.. అనంతరం బిజెపి ఎమ్మెల్సీ పట్టభద్రుల అభ్యర్థి అంజిరెడ్డి.. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్కా కొమరయ్య లకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందన్నారు.. దేశం మొత్తం భారతీయ జనతా పార్టీ వైపు చూస్తుందని.. ఇటీవల ఢిల్లీలో మహారాష్ట్రలో భారీ మెజార్టీతో గెలుపొందడం జరిగిందన్నారు.. బిజెపితోనే సుస్థిర పాలన అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు కోణం విట్టల్.. సంగారెడ్డి జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు పత్రి రామకృష్ణ.. మాజీ సర్పంచ్ సుధాకర్.. మండల బిజెపి నాయకులు శ్రావణ్ కుమార్.. కృష్ణ. రాజమళ్ళ సాయిలు.. ఆయా గ్రామాల బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఉమ్మడి మెదక్ జిల్లాలో పట్టభద్రుల పిలుపు ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి గెలుపు- న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** ఉమ్మడి మెదక్ జిల్లా, ఉమ్మడి మెదక్ జిల్లాలోని గుల్షన్ క్లబ్ వద్ద నిర్వహించిన సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి మెదక్, నిజాంబాద్, అదిలాబాద్, కరీంనగర్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి గెలుపు కొరకై వివిధ గ్రామాల్లో మాజీ



సర్పంచులు, మాజీ కౌన్సిలర్లు, ప్రముఖ నాయకులు, యువ నేతలు, పట్టబద్రులు, టీచర్లు కాంగ్రెస్ పార్టీ అధికారాన్ని పట్టభద్రుల మరియు టీచర్ల సంక్షేమం కోసం ఉపయోగించుట కొనకై విస్తృత ప్రచారాన్ని ప్రతి ఒక్క గ్రాడ్యుయేట్ కి అర్ధమయ్యే విధంగా ప్రచారం విజయవంతంగా ముగించుకొని మెదక్ గుల్షన్ క్లబ్ లో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రుల సమక్షంలో ప్రముఖ పట్టబద్రుల నాయకుల సమక్షంలో న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ ఉమ్మడి మెదక్ జిల్లాలో ఇందిరా గాంధీ గెలుపుకు నాంది పలికిన పలు గ్రామాల్లో పర్యటన చేస్తూ ఉంటే పట్టభద్రుల యొక్క స్వాగతం, నాయకుల యొక్క స్వాగతం, ఉమ్మడి మెదక్ , నిజాంబాద్,అదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి గారి ఘన విజయానికి సంకేతం పలుకుతున్నట్టుగా, గ్రాడ్యుయేట్ల యొక్క భవిష్యత్తుకు బంగారు బాట చూపుతున్న విధంగా అనిపించిందని తెలియజేస్తూ, ప్రతి ఒక్క గ్రాడ్యుయేట్ రెండవ సంఖ్యపై ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని అందర్నీ పేరుపేరునా కొనియాడారు. ఈ యొక్క ప్రచారంలో భాగంగా పాల్గొన్న పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా మెదక్ కాంటెస్టెడ్ ఎంపీ జి సాయ గౌడ్, మెదక్ ఎంఆర్పిఎస్ అధ్యక్షులు కొలుపుల రత్నయ్య మాదిగ, మాజీ సర్పంచులు వెంక గౌడ్, గుట్ట కిందిపల్లి లక్ష్మణ్ యాదవ్, మెదక్ జిల్లా ఇన్చార్జ్ మంగ మోహన్ గౌడ్, యువ నాయకులు జయరాజ్, ఆంజనేయులు, సాయిబాబా గౌడ్ మరియు పట్టబద్రులు పాల్గొన్నారు.



# వేలాల జాతర ఏర్పాట్లను పరిశీలించిన డీసీపీ

**మంచిర్యాల: ఫిబ్రవరి 22:** కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల జోన్ జైపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మహాశివరాత్రి సందర్భంగా ఫిబ్రవరి 26 నుండి 28 వరకు జరిగే వేలాల జాతర ఏర్పాట్లను మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ పోలీస్ అధికారులతో కలిసి వేలాల గుట్టపైన,గ్రామంలో గల దేవాలయం,తదితర ప్రాంతాలను పరిశీలించారు.ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ ప్రజలకు, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని,ఏలాంటి ప్రమాదాలు జరగకుండా రోడ్డు మరమ్మతులు చేయించాలని జాతర సమయంలో ట్రాఫిక్ సమస్యలు, జాతరకు వచ్చిన భక్తులకు దేవుడి దర్శనం గోదావరి నది లో స్నానం గట్టాల సమస్యల పై సూచనలు చేశారు.ఈ పర్యవేక్షణలో డీసీపీ వెంట జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, శ్రీరాంపూర్ సీఐ వేణు చందర్, జైపూర్ ఎస్ఐ శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



**మేడ్చల్ మల్కాజిగిరి, ఉప్పల్,ఫిబ్రవరి 22:** ఉప్పల్ మున్సిపల్ కార్యాలయం ఉప్పల్ మండలానికి చెందిన 116 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి షాధి మరియు ముభారాక్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలలో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులకు గత ప్రభుత్వం ఇచ్చిన ఒక లక్ష 116 రూపాయలతో పాటు తులం బంగారం కూడా ఇస్తామని హామీ ఇచ్చారు ఇచ్చిన హామీ ప్రకారం లబ్ధిదారులకు తులం బంగారం కూడా ఇస్తే పేదింటి ఆడపిల్లలకు ఎంతో లాభం చేసినట్లు ఉంటుందని ఇకనైనా రాబోయే లబ్ధిదారులకు తులం బంగారం కూడా అందజేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్, చిలుక నగర్ డివిజన్ కార్పొరేటర్ గీత ప్రవీణ్ ముదిరాజ్, హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ చేతన హరీష్, రామంతా పూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్ రావు, MROకార్యాలయ సిబ్బంది ,BRS నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డాక్టర్ నిర్లక్ష్యం వల్ల తల్లి మృతి..



**పెద్దపల్లి:** పెద్దపల్లి మాతా శిశు ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యం వల్ల తల్లి మరణించింది.పెద్దపల్లి మండలం పెద్దబొంకురు గ్రామనికి చెందిన కలవైన.సౌమ్య వై ఫ్ ఆఫ్.నవీన్ శుక్రవారం ఉదయం 21 రోజున పెద్ద ఆపరేషన్ చేయగా రాత్రి 2 గంటలకు సీరియస్ కండీషన్ లో తల్లి ఉందని కరీంనగర్ హాస్పిటల్ కు పంపించారు.అక్కడి డాక్టర్లు తల్లి చనిపోయింది.అని తెలిపారు.పదే పదే ఇలా అవుతున్నా ఎందుకు ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోంది,పేద ప్రాణాలకు విలువ లేదా?తల్లి మరణానికి ఎవరు కారకులు? ప్రభుత్వం వారి పైన ఎలాంటి చర్యలు తీసుకుంటుంది.ఆస్పత్రిలో పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చిన తల్లి మరణించడంతో ఆ బిడ్డ ఇప్పుడు అనాధ తనకి తల్లి ప్రేమను ఎవరు చూపిస్తారు.

# ఎన్నికల్లో భాగంగా కార్యకర్తల సమావేశం





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** శనివారం సంగారెడ్డిలో ని మల్కాపూర్ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్‌లో %mlc% ఎన్నికల పై కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సిట్టింగ్ స్తానం కైవసం చేసుకోవాలని బీజేపీ %brs% రెండు పార్టీలు ఒక్కటే అని మళ్ళీ రుజువు అయినది అన్నారు నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ అభ్యర్థి కి భారీ మెజారిటీ ఖాయం అన్నారు ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ నరేందర్ రెడ్డి మంచి విద్యవేత్త అన్నారు చాలామంది పేద విద్యార్థులకు ఉచితంగా చదువు చెప్పిస్తునరాని అన్నారు బీజేపీ అభ్యర్థికి %brs% నాయకులు కుమ్మక్కై %brs% అభ్యర్థి ని నిలపెట్టలేదు అన్నారు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థి గెలుపుపై కృషి చేయాలని అన్నారు నియోజకవర్గం లో మెజారిటీ రావాలని తెలిపారు పట్టభద్రుల ఓటర్ నమోదు చేసుకున్న వారి ఇంటికి వెళ్లి ఓట్ అభ్యర్థించాలని కోరారు %mlc% ఎన్నికలకు సంగారెడ్డి నియోజకవర్గానికి ఇంచార్జి గా నియమితులైన మక్తల్ %mla% శ్రీహరి మాట్లాడుతూ కష్ట పడ్డ వారికి గుర్తింపు ఉంటుందని అన్నారు దానికి నిదర్శనం నేనే అన్నారు యూత్ కాంగ్రెస్ నుండి పార్టీ నమ్మి ఉన్నందున %mla% కగలిగాను అన్నారు %mlc% ఎన్నికల విషయం ఎప్పుడు అందుబాటులో ఉంటానని తనకి ఎప్పుడైనా సంప్రదించొచ్చు అన్నారు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి మండలి లో సమస్యల పరిష్కారానికి కై కృషి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ రామ్ రెడ్డి ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు మార్కెట్ కమిటీ ఛైర్మన్ రామ్ చందర్ నాయక్ ,కుమార్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రఘు గౌడ్ కాంగ్రెస్ నాయకులు తోపాజి అనంత్ కిషన్,కూన సంతోష్,కిరణ్, మహేష్, నవత్ నగరాజ్,సోహైల్, కసిని రాజు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ అవకాశాల కోసం కంపెనీని నమ్మి మోసపోయిన నిరుద్యోగులు...

**● విద్యార్థులను ఆదుకొని అభయమిచ్చిన వడ్డేపల్లి రాజేశ్వరరావు...**



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** ఎవియేషన్ రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్న ఓ ప్రైవేట్ కంపెననినీ నమ్మి తెలంగాణ ప్రాంతంలోని వివిధ జిల్లాల నుండి వచ్చిన నిరుద్యోగులు లక్షల అధిరూపాయలు కంపెనీకి అప్పచెప్పారు. దాదాపు ఆరు నెలలు కావస్తున్న ఉద్యోగ అవకాశాలు ఇవ్వకపోవడంతో మోసపోయామని గ్రహించిన కొందరు విద్యార్థులు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ని ఆశ్రయించగా వారికి వడ్డేపల్లి అభయమిచ్చారు. విద్యార్థుల దగ్గర నుంచి వివరాలు తెలుసుకుని సదరు ప్రైవేట్ కంపెనీ యజమానిని పిలిచి డబ్బులు తీసుకొని అవకాశాలు కల్పించకపోగా వారిని అయోమయానికి గురిచేసి ఎందుకు ఇబ్బందులు పెడుతున్నారని బాధితుల పక్షాన నిలదీశారు. కంపెనీ యజమాని తాను చేసిన తప్పును ఒప్పుకుని, బాధితులకు న్యాయం చేస్తానని వడ్డేపల్లి రాజేశ్వరరావు ముందు విద్యార్థులకు నచ్చ చెప్పారు. అంతేకాకుండా తాను తీసుకున్నటువంటి డబ్బును కొద్దిరోజుల్లోనే తిరిగి ఇచ్చేస్తానని వాగ్దానం చేశారు. వివిధ ప్రాంతాల నుండి ఇప్పిచ్చిన తమకు తెలియని ప్రాంతంలో ఎవ్వరు పరిచయం లేరని మమ్మల్ని ఆదుకునే నాధుడు లేడని చింతిస్తుండగా ఆపదలో ఆదుకునే అన్నలాగా మీరు మా గురించి తెలుసుకొని, మా సమస్యను పరిష్కరించినందుకు మీకు రుణపడి ఉంటామని సదరు విద్యార్థులు వడ్డేపల్లి రాజేశ్వరరావుకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

# విద్యార్థుల కలలు సాకారం కావాలి

**● కృషి, సమర్పణే విజయానికి మార్గం పరకాల ఎస్ఐ శివకృష్ణ**

**పరకాల:** పదవ తరగతి విద్యార్థుల ప్రతిభను వెలికితీసేందుకు ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో టాలెంట్ టెస్ట్ పరీక్ష ఘనంగా నిర్వహించబడింది. శనివారం పరకాల పట్టణంలోని శారద లిటిల్ ఫ్లవర్, చైతన్య, ఎస్ఆర్ డిజి, బాలాజీ స్కూల్స్‌లలో ఈ పరీక్ష జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పరకాల ఎస్ఐ శివకృష్ణ పరీక్షా పత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “విద్యార్థులు కష్టపడి చదివి, ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి. కేవలం మంచి మార్కులు మాత్రమే కాకుండా, నిజమైన విజయం సమాజానికి సేవ చేయడంలో ఉంది” అని సూచించారు. విద్యార్థులు తల్లిదండ్రులకు గర్వకారణంగా మారి, ఊరి పేరు నిలిపేలా ముందుకు సాగాలని ఆయన అన్నారు. అదేవిధంగా, చేడు అలవాట్లకు దూరంగా ఉండి, మంచిని అలవర్చుకోవాలని సూచించారు.శారద హై స్కూల్ చైర్మన్ సత్యం, ఎస్ ఆర్ డిజి ప్రిన్సిపల్ విజయశ్రీ, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్, జిల్లా కమిటీ సభ్యులు మడికొండ ప్రశాంత్, బొజ్జ హేమంత్, బొచ్చు ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థుల భవిష్యత్తును మెరుగుపరిచే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఈ టాలెంట్ టెస్ట్, మంచి విజయం సాధించిందని నిర్వాహకులు తెలిపారు.



# వికారాబాద్ మండల్ బిఆర్ఎస్ ఎస్సీ సెల్ అధ్యక్షులుగా సిద్ధలూరు శ్రీనివాస్ నియామకం





**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 22 తెలుగు వెలుగు:** వికారాబాద్ మండల బిఆర్ఎస్ ఎస్సీ సెల్ అధ్యక్షులుగా సిద్ధలూరు శ్రీనివాస్ నియమించబడ్డారు. వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ తన నివాసంలో సిద్దులూర్ శ్రీనివాస్ ను బి ఆర్ స్ పార్టీ వికారాబాద్ మండల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు నియమించారు. ఎస్సీ సెల్ అధ్యక్షులు నియమించబడిన శ్రీనివాస్ కు అందరి సమక్షంలో శాలువా వేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస మాట్లాడుతూ ముందుగా జై తెలంగాణ జై కేసీఆర్ జై బి ఆర్ స్ అని నినాదం చేసి వికారాబాద్ ఎస్సీ సెల్ అధ్యక్షులు నియమించిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ కు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ నా పైన నమ్మకం ఉంచి ఇంత పెద్ద బాధ్యతలు ఇచ్చిన మెతుకు ఆనంద్ కు బిఆర్ఎస్ ఎప్పటికీ రుణపడి ఉంటానని ఆయన అన్నారు . వికారాబాద్ మండలంలో బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధికై ఎల్లవేళలా కృషి చేస్తానని రాబోయే పంచాయతి ఎన్నికలలోనూ పార్టీ గెలుపుకై కష్టపడి పని చేస్తానని శ్రీనివాస్ అన్నారు.ఈ కార్యక్రమంలో మండల్ ప్రెసిడెంట్ మైపాల్ రెడ్డి, మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడాల అశోక్, మైనార్టీ అధ్యక్షుడు గాయాజుద్దీన్,సిద్దులూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు సూనిల్ కుమార్, ప్రవీణ్, సునీల్, బాలరాజ్, షఫీద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఏకలవ్య కో పరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ పదవిని ఎరుకల హక్కుల కోసం పోరాట చేసిన నాయకుడి కే ఇవ్వాలి

**● తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎరుకల సంఘం ఎరకలి బలరాం**



**తెలుగు-వెలుగు పెబ్బేరు:** ఎరుకల హక్కుల పోరాట సమితి నేతృత్వంలో ఎరుకల ప్రజల హక్కుల కోసం ఎరుకల తెగ ప్రజలకు చేసిన సుదీర్ఘ కాల పోరాటాల ఫలితమే ఎరుకల తెగ ప్రజల అభివృద్ధి కోసం ప్రభుత్వం ఏకలవ్య కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు నిర్ణయాన్ని ఆహ్వానిస్తున్నాం అదేవిధంగా కార్పొరేషన్ చైర్మన్ పదవిని కూడా ఎరుకల హక్కుల పోరాట సమితికే ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం ఎరుకల హక్కుల పోరాట సమితి సంఘంలో పనిచేసే నాయకత్వం అనేక త్యాగాలు చేశారు ఎరుకల తెగ ప్రజలకు సామాజిక రాజకీయ చైతన్యాన్ని కల్పించారు. ఎరుకల తెగ ప్రజలకు విద్యా ఉద్యోగ సంక్షేమ ఆర్థిక రాజకీయ సామాజిక సాంస్కృతిక రంగాలలో ఎరుకల జాతికి జరుగుతున్న సామాజిక అన్యాయానికి వ్యతిరేకంగా పోరాటాన్ని కొనసాగిస్తూనే ఉన్నాము. ఎరుకల జాతికి సంస్కృతిక రంగంలో జరుగుతున్న అన్యాయాన్ని గుర్తించి ఏకలవ్యున్ని నాంచారమ్మల చరిత్రలను వెలుగులోకి తెచ్చింది. ఎరుకల హక్కుల పోరాట 27సంవత్సరాల సుదీర్ఘ కాలంలో పూర్తిగా ఎరుకల ప్రజల హక్కుల సాధన కోసమే సంఘం పనిచేసిందని నాటి ఉమ్మడి రాష్ట్రంలో 1999 సంవత్సరం నుంచి ఖమ్మం ,ఆదిలాబాద్, నిజామాబాద్ ,కరీంనగర్ వరంగల్ ,మెదక్ ,నల్గొండ, మహబూబ్ నగర్ ,హైదరాబాద్ మరియు రంగారెడ్డి జిల్లాలో వేలాది మందితో జిల్లా సదస్సులు బహిరంగ సభలను నిర్వహించి ఎరుకల జాతి ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేయడం జరిగినదని ఆయన అన్నారు. సమైక్యంధ్రులు తీవ్రమైన రిజర్వేషన్ల అసమానతలకు గురైన గిరిజనులు అందులో ఎరుకల ప్రజలకు తీవ్రమైన నష్టం వాటిల్లింది సమితి రిజర్వేషన్ల ప సాధించుకోవడం జరిగింది. అయితే మొత్తం ఎరుకల జాతి ప్రజలను సంతోష తగ్గ విషయంగా భావిస్తూ ప్రతీ కులములు తెగలు ఒక రాజకీయ దళారీ వర్గం ఏర్పడి వారి వ్యక్తిగత అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న నేటి కాలంలో ఎరుకల హక్కుల పోరాట సమితి నిజాయితీగా నిస్వార్థంగా ఎరుకల ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తున్న సంఘం గత 27 సంవత్సరాలుగా ఎన్నో సామాజిక సాంస్కృతిక ఉద్యమాలను నిర్వహించిన సంఘంగా ప్రభుత్వాన్ని రాజకీయ పార్టీల నేతలకు విన్నవించుకునేది ఏమిటంటే ఏకలవ్య కో -ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఎరుకల హక్కుల పోరాట సమితికి ఇవ్వడం వలన అటు ప్రభుత్వ లక్ష్యం ఇటు ప్రజల అభివృద్ధి ఏకకాలంలో జరుగుతుందని నమ్మకంతో ఉన్నాం మీ ప్రకటన కోసమే ఎదురుచూస్తున్నామని వారన్నారు.

# నూతన జంటకు శుభాకాంక్షలు తెలిపిన వైసిపి ఎమ్మెల్సీ తోట

**తెలుగు – వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** ఈనెల 8వ తేదీన జె ఆర్ సి కన్వెన్షన్,విష్పర్ వ్యాలీ(హైదరాబాద్)లో తూర్పుగోదావరి జిల్లా అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మహాలక్ష్మి దంపతుల కుమారుడు, నియోజవర్గం టిడిపి ఇన్చార్జ్ నల్లమిల్లి మనోజ్ రెడ్డి, ప్రముఖ పారిశ్రామికవేత్త ఆవుల శ్రీ గిరి ప్రకాశ్ రెడ్డి సుమ దంపతుల కుమార్తె సుమేఘ రెడ్డి వివాహం అతిరథ మహారథుల రాకమధ్య అంగరంగ వైభవంగా జరిగింది.కాగా నేడు (ఆదివారం) ఎమ్మెల్యే తన నియోజకవర్గ కేంద్రం అనపర్తి లో పెద్ద ఎత్తున వివాహ విందు ఏర్పాటు చేశారు. దీంతో పలువురు అతిథులు శనివారమే ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఇంటికి చేరుకుని నూతన దంపతులను ఆశీర్వదించారు.కాగా శనివారం వైసిపి ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు ఎమ్మెల్యే ఇంటికి చేరుకుని నూతన దంపతులు మనోజ్ రెడ్డి సుమేఘరెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.






# పునర్జీవం పోసుకున్న చారిత్రక బావి.. !!



మామిడి బావి








## •పాడు వడ్డ బావిని.. వాడకంలోకి తీసుకొస్తున్న ధాత్రినాథ్...

**తెలంగాణ తెలుగు వెలుగు, ప్రత్యేక ప్రతినిధి(గున్నాల అనిల్ రెడ్డి):** ఆనాడు ఎంతోమంది వ్యక్తులకు... నీటి దహార్తిని తీర్చిన అలనాటి బావి ... కాలక్రమేనా కొంతకాలంగా ఆ బావిని ఆలనా పాలన చూసుకోకపోవడంతో చారిత్రాత్మకమైన భావిలో పిచ్చి మొక్కలతో మురుగునీరుగా తయారయింది. ఆ బావిలో నీటిని ఎవరు తాగలేని దుస్థాయిస్థితికి చేరింది. ఆ గ్రామ లో నివసిస్తున్న ప్రజలతోపాటు బాటసారిలకు చుట్టుపక్కల ప్రాంతాల వారికి ఆ బావి దిక్కు ఉండేది ఆ భావి నుండి ప్రతి ఒక్కరు నీటిని తోడుకొని సేవించేవారు కాలక్రమేనా బోర్లు రావడంతో ఈ భావి పూర్తిగా మరుగున పడింది .ఆ బావి నుండి నీటిని తోడే వారే లేకుండా పోయారు. వాటిని ఉపయోగానికి కూడా వాడకుండా పోయారు .ఆ బావి నేడు దయనీయమైన స్థితికి చేరుకుంది. ఆ బావిని మళ్లీ పునర్జీవం పోసే విధంగా ఓ మహానుభావుడు ముందుకొచ్చి సొంత ఖర్చులతో అందు లో పేరుకుపోయిన చెత్తాచెదారం పిచ్చి మొక్కలను తొలగించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు... ఇలాంటి వ్యక్తులు నుటికో కోటికో ఒక్కరు పు డతారు... వారే వీరు... పైసలు ఎన్ని ఉన్నా సేవ చేసే గుణం కూడా ఉం డాలి ఆ గుణం. ధాత్రి లో కలిగి ఉంది.. ఎం తో దా తృత్వమైన మ నసున్న వ్యక్తి కష్టపడే గుణం. ..సేవ చేసే తత్వం... కలిగివున్న వ్యక్తి తమ పూర్వీకులు తవ్విన బావి వారి గుర్తుగా మళ్లీ ఈ బావిని ప్రజలకు పరిచయం చేయాలని నిర్ణయం తీసుకుని ఈ నీటిని ఉపయోగంలోకి తేవాలన్నా తపన ధాత్రిలో కలిగింది.. ఆ గ్రామంలో ఎంతోమంది కోటీశ్వరులు ఉన్నప్పటికీ ఈ ఆలోచన ఎవరికీ రాలేదు... అంటే ధాత్రి ఆలోచనలో కి వచ్చింది. ఎలాగైనా ఈ బావిని మళ్లీ పునర్జీవం పోసి ప్రజలకు అందించాలన్న తపన ఆయనలో కలిగింది. పూర్వికులు తవిన బావి వారికి జ్ఞాపకాలను అందరి మదిలోకి తీసుకురావాలని ఆలోచన ఆయనలో కలిగింది . ఎంతోమంది బోర్లు వచ్చాయి. ఎందుకు ఈ భావి పూడ్చి వేయచ్చు కదా అన్న ఆలోచనలు చాలామందిలో ఉంటాయి.కానీ అలా కాకుండా భిన్నమైన ఆలోచనలతో ఈ బావిని శుద్ధి చేసి నీటిని ప్రజలకు అందించా లనుకున్నాడు. ఆయనే ప్రజల మనిషి... ప్రజా సేవకుడు... పదవులు ఉన్నా లేకున్నా ప్రజాసేవ చేయాలన్న కోరిక ఉండాలి.. అది ధాత్రి లో కనిపిస్తుంది.ప్రస్తుత హఫీజ్ పేట్ డివిజన్ లోని జనప్రియ నగర్లో పురాతన చారిత్రక మామిడిబావిగా చాలా ప్రసిద్ధి గాంచినది. దీనికి హఫీజ్ పేట్ గ్రామ స్థానికుల పూర్వికులు నిర్మించడం జరిగి ంది.కేవలం హఫీజ్ పేట్ కే కాకుండా చుట్టుప్రక్కల ఉన్న గ్రామ ప్రజల త్రాగు నీరు మరియు ఇతర గృహ అవసరాలకు ఎంతగానో ఉప యోగపడింది. అయితే కాలక్రమేణా చుట్టు పక్కల అపార్ట్మెంట్లు నిర్మించి జనాభా పెరిగిపోవడం, బోర్ లు వేయించడంతో దాదాపు 20 సంవత్సరాలనుండి ఈ బావిలోని నీటిని వాడుకోవడం మానేశారు. అందువల్ల ఆ బావిలో చెత్త చెదారం వేయడంతో నీరంతా మురికి నీరుగా మారి, పిచ్చి మొక్కలు పెరిగి చాలా అధ్వాన్నంగా తయారయ్యింది. అయితే ఈ మధ్య కొంతమంది స్థానికులు దీనిని శుద్ధి చేస్తే మన అవసరాలకు పనికివస్తుందని గుర్తించి స్థానిక హఫీజ్ పేట్ యువ నాయకులు నిమ్మల దాత్రీనాథ్ గౌడ్ ని కలిసి ఈ బావి గురించి తెలియజేసి వీలైనంత త్వరగా ఈ బావిలోని చెత్తను తొలగించి, నీటిని శుభ్రం చేపించే ఏర్పాట్లు చేయవలసిందిగా కోరారు. దానికి దాత్రీనాథ్ వెంటనే స్పందించి తన స్వంత నిధులు వెచ్చించి త్వరిత్తగాతిన పనులను పూర్తి చేసి నిరుపయోగంగా ఉన్న ఈ పురాతన బావిని శుభ్రపరచి బావిలోని నీరుని వాడుకలోకి తెచ్చారని స్థానిక ప్రజలు అంటున్నారు.



# అనుమతులు లేకుండా మట్టి, గ్రావెల్ తవ్వకాలు జరిపితే శిక్షార్హులు: కలెక్టర్ పి ప్రశాంతి

**తెలుగు - వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి, రాజమహేంద్రవరం):** అనుమతులు లేకుండా మట్టి,గ్రావెల్ త్రవ్వకాలు జరపరాదని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ చిన్న తరహా ఖనిజ నియమావళి 1966 ప్రకారం గనులు భూగర్భ శాఖ అనుమతి లేకుండా ఏ వ్యక్తి క్వారీ నిర్వహణ చేపట్టరాదని,అనుమతి రవాణా పత్రము లేకుండా ఖనిజ రవాణా నిర్వహించకూడదని నియమ ఉల్లంఘన చేసిన వారు శిక్షార్హులని అటువంటి ఉల్లంఘన కు పాల్పడిన వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి శనివారం ఒక ప్రకటన లో హెచ్చరించారు. క్వారీ అనుమతులు పొందడానికి క్వారీ లీజు/తాత్కాలిక పర్మిట్ పొందుట కోసం దరఖాస్తును డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ. మైన్స్. ఏపీ. జిఓవి.ఇన్ ద్వారా పేరు, చిరునామా, పాన్ కార్డ్, ఆధార్ కార్డ్, సెల్ నంబర్ మొదలైన వివరాలు, దరఖాస్తు చేసిన ప్రాంత వివరాలు,సర్వే నంబర్, గ్రామం, మండలం,విస్తీర్ణం, స్కెచ్ (జె పి జి), డాక్యుమెంట్లు మొదలైన వాటిని నమోదు చేసి పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని వెల్లడించారు.తక్షణ లేదా సకాలంలో అవసరాలను తీర్చడానికి, సీనరేజ్ రుసుము, డిఎంఎఫ్, మెరిట్ అదనపు పరిగణన మొత్తం, పర్మిట్ జారీ చేయడానికి పరిగణించబడే ప్రాంతానికి పేర్కొన్న ప్రీమియం మొత్తం మరియు నియమాలలో పేర్కొన్న ఇతర వర్తించే పన్నులు మరియు సెస్‌లను ముందుగానే చెల్లించడం ద్వారా క్వారీ కార్యకలాపాలను నిర్వహించడానికి తాత్కాలికపర్మిట్ ద్వారా అనుమతించబడునని ప్రకటనలో పేర్కొన్నారు.క్వారీ లీజు మంజూరు ప్రక్రియలో బాగంగా సంబంధిత తహాశీల్దార్ నుండి నిరభ్యంతర ధృవీకరణ పత్రం పొందాలని, తదుపరి ఖనిజ లభ్యతను నిర్ధారించడానికి క్షేత్ర తనిఖీ నిర్వహించబడుతుందని తెలిపారు. దరఖాస్తుదారు సంబంధిత అధికారుల నుండి మైనింగ్ ప్లాన్ ఆమోదం, పర్యావరణ అనుమతి (ఈసీ), కాలుష్య నియంత్రణ మండలి నుండి కార్యకలాపాలకు సమ్మతి (సి టి ఈ , సిటిఓ) వంటి చట్టబద్ధమైన అనుమతులను పొందాలన్నారు.అయినప్పటికీ ఎం ఓ, ఈ ఈఎఫ్ శాఖ, ఎస్ ఓ 1224(ఇ),తేదీ 28.03.2020 ద్వారా పర్యావరణ అనుమతుల నుండి క్రింద తెల్పిన కొన్ని పనులను మినహాయించడ మైందని కలెక్టర్ ప్రశాంతి తెలిపారు.గ్రామ చెరువులు లేదా ట్యాంకుల పూడిక తీయడం, గ్రామ రోడ్లు, చెరువులు లేదా గట్ల నిర్మాణం-ఎంజిఎన్ఆర్ఇజిఏలో చేపట్టబడే, ఇతర ప్రభుత్వ ప్రాయోజిత పథకాలు మరియు సమాజ పనులు కొరకు, నీటిపారుదల లేదా తాగునీటి ప్రయోజనం కోసం బావులు తవ్వడం భవనం కోసం పునాది తవ్వడం,నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా వారి రోడ్డు వర్క్ నిమిత్తం వర్క్ ఆర్డర్ తేదీ 21.03.2024లోపు మంజూరు చేసిన యెడల తాత్కాలిక పర్మిట్ పొందుట కోసం ఎన్విరాన్మెంటల్ క్లియరెన్స్ మినహాయించబడునని కలెక్టర్ చెప్పారు.రైతులు వ్యవసాయం కొరకు పంట భూముల్లో మట్టిని చదును చేసుకొనుటకు శాఖ పరమైన అనుమతులు అవసరం లేదని కానీ సదరు త్రవ్విన మట్టిని అమ్మకము లేదా రవాణా చేయవలెనన్న ఆంధ్రప్రదేశ్ చిన్న తరహా ఖనిజ నియమావళి, 1966 ప్రకారం గనులు భూగర్భ శాఖ వారి అనుమతి తప్పనిసరన్నారు.దరఖాస్తుదారు చట్టబద్ధమైన అనుమతులను పొంది ముందస్తు సీనరేజ్ రుసుము, డీఎంఎఫ్, మెరిట్, అదనపు పరిగణన మొత్తం చెల్లింపులు చేసి, గనుల శాఖ ఖనిజ రవాణా పత్రము పొందిన పిదప మాత్రమే అనుమతించిన లీజు ప్రాంతం నుండి ఖనిజమును త్రవ్వి రవాణా చేయవలెనని ప్రకటనలో కలెక్టర్ పేర్కొన్నారు.






## కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రిని కలిసిన ఎల్పిజి డిస్ట్రిబ్యూటర్

**రాయచోటి బ్యూరో ఫిబ్రవరి 22(తెలుగు - వెలుగు):** కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి రణదీప్ సింగ్ పూరిని ఎల్పిజి డిస్ట్రిబ్యూటర్స్ విజయవాడ నవతాల్ లో జరిగిన ఎల్పిజి సమావేశంలో రాష్ట అధ్యక్షులు శ్రీనాథరెడ్డి అన్నమయ్య జిల్లా మేధావుల సంఘం అధ్యక్షులు రాధాకృష్ణ, అన్నమయ్య జిల్లా బిజెపి అధికార ప్రతినిధి తోట శివ సాయి, పిటిఎం చక్రవర్తి, రాయలసీమ సంయుక్త కార్యదర్శి చింతల వెంకటసుబ్బారెడ్డి మంత్రివర్యులకు సన్మానం చేసి వివిధ సమస్యల మీద చర్చించారు. ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకము తొందరలో అమలు చేయాలని కోరడం జరిగినది ఆ విన్నపాని మన్నించి తొందర్లో ప్రధానమంత్రి ఉజ్వల కనెక్షన్ లు వదులుతామని హామీ ఇచ్చారు

## అన్నదానానికి కదిలిన పోచిమిరెడ్డి సేవాదళం



**పత్తికొండ ఫిబ్రవరి 22(తెలుగు - వెలుగు):** రానున్న మహాశివ రాత్రి సందర్భంగా శ్రీశైలం మహా క్షేత్రానికి కాలిన నడకన వస్తున్న భక్తులకు ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా అన్నదానం చేయడానికి పోచమిరెడ్డి మురళీధర్ రెడ్డి సైన్యం కదిలింది. శనివారం కర్నూలు జిల్లా పత్తికొండ నుండి దాదాపుగా రెండు లారీల్లో అన్నదానానికి కావలసిన సరుకులతో మురళీధర్ రెడ్డి సైన్యం తరలి వెళ్లారు. అంతకుముందు అన్నదానానికి తరలుతున్న వాహనాలకు మురళీధర్ రెడ్డి దంపతులు పూజలు నిర్వహించారు. 18వ సారి కైలాస ద్వారం వద్ద భక్తులకు పోచిమి రెడ్డి మురళీధర్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు. ఆయన చేస్తున్న సేవా కార్యక్రమానికి ప్రతి ఏడు భక్తులు, స్వాములు ఆయన్ను ఆశీర్వదిస్తారు.

## ఇద్దరు దొంగల అరెస్ట్

### - ఏడు ద్విచక్ర వాహనాల స్వాధీనం



**జమ్మలమడుగు ఫిబ్రవరి 22(తెలుగు - వెలుగు):** ఇద్దరు దొంగలను అరెస్ట్ చేసి, 2 లక్షల 50 వేల రూపాయల విలువైన 7 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు కడప జిల్లా జమ్మలమడుగు డిఎస్పి వెంకటేశ్వరావు తెలిపారు. శనివారం సాయంత్రం జమ్మలమడుగు పట్టణ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. జమ్మలమడుగు మండలం గొరిగనూరుకు చెందిన మిద్దె రాముడు, పోరెడ్డి నాగేశ్వర్ రెడ్డిలు బైకులు దొంగతనం చేసి వాటిని అమ్మగా వచ్చిన డబ్బులను జల్సా ఖర్చులకు వాడుకునే వారన్నారు. జమ్మలమడుగులో 3, ప్రొద్దుటూరు లో 2, రైల్వే కోడూరు, తిరుపతిలో ఒక్కొక్కటి చెప్పిన మొత్తం 7 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకొని ఇద్దరిపై కేసు నమోదు చేసామన్నారు. వెంకటేశ్వరరావు, డిఎస్పి, జమ్మలమడుగు

## ఘనంగా వన్నూరు వలి స్వామి ఉరుసు మహొత్సవం



**దేవనకొండ, ఫిబ్రవరి 22 (తెలుగు - వెలుగు):** కోరిన కోరికలు తీర్చే.. కుల మతాలకు అతీతంగా వెలిసిన వన్నూరు వలి స్వామి పురుష మహొత్సవం ఘనంగా నిర్వహిస్తున్నారు. శనివారం కర్నూలు జిల్లా దేవనకొండ మండలం కరివేముల గ్రామంలో వెలసిన వన్నూరు వల్లి తాత ఉరుసు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం నుండే భక్తులు స్వామి వారికి ఫాతిహాలు చదివించేందుకు భారీగా తరలివచ్చారు. ఉరుసు మహొత్సవాన్ని పురస్కరించుకొని దర్గా వద్ద హార్మోనీ బజన పోటీలు నిర్వహించారు. ఉరుసు సందర్భంగా దర్గాను రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు.

# శతగాత్రుడికి రూ.47,000లు ఆర్థిక సహాయం అందించిన ఏటూరునాగారం బ్లడ్ డోనర్స్

**- దాతలకు రుణపడి ఉంటాం: నరిశెట్టి ఆనంద్ రావు**



**ములుగు జిల్లా, ఫిబ్రవరి 22(తెలుగు - వెలుగు):** ఏటూరు నాగారం గ్రామం కు చెందిన పండగ సునీల్ అనే యువకుడు తాడ్వాయి సమీపలో బైక్ పైన వస్తుండగా లారీ డికొట్టగా తలకు తీవ్రగాయం అవటం తో హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్ కు తరలించినరు సునీల్ ఆర్థిక స్థోమత తెలుసుకున్న ఏటూరునాగారం బ్లడ్ డోనర్స్ సయ్యద్ వహీద్ దాతల ద్వారా 47,000 రూపాయలు సేకరించిన్నారు అట్టి రూపాయలు బ్లడ్ డోనర్స్ గౌరవసభ్యులు ఆనంద్రావ్ వారి కుటుంబ సభ్యులకు అందించినారు. ఆనంద రావ్ మాట్లాడుతూ సునీల్ ఆరోగ్యం బాగుండాలని కోరుకున్నారు అలాగే సహాయం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలియచేసారు ఈ కార్యక్రమం లో బ్లడ్ డోనర్స్ సభ్యులు మహమ్మద్ మున్నా ఎండీ సులేమాన్ సర్వ సాయి ఎండీ రియాజ్ ప్రశాంత్ చాంద్ లకావత్ పాల్గొన్నారు

# నేడు మాదిగ ఔత్సాహిక పారిశ్రామిక వేత్తల అవగాహనా సదస్సు

**ఖమ్మం, ఫిబ్రవరి 22(తెలుగు - వెలుగు):** మాదిగ ఔత్సాహిక పారిశ్రామిక వేత్తల అవగాహనా సదస్సును ఖమ్మంలోని అంబేద్కర్ భవన్‌లో ఆదివారం మధ్యాహ్నం 1 గంట నుండి సాయంత్రం ఐదు గంటల వరకు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు డాక్టర్ జె.చంద్రమౌళేశ్వరరావు, బొక్కా దయాకర్, కె.అనిల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సులో వ్యాపార రంగంలో రాణించడం ఎలా.? పారిశ్రామిక రంగంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా మనుకున్న అవకాశాలు, మార్కెటింగ్ రంగంలో మెజార్టి వాటాను పొందడం ఎలా..? వివిధ రకాల పరిశ్రమ స్థాపనకు స్థలం పొందడ ఎలా..? వ్యాపార రంగంలోకి ప్రవేశించకపోతే జరిగే నష్టాలు, కలిగే ప్రయోజనాలు తదితర అంశాలపై నిపుణులచేత అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ఈ సదస్సుకు గుంటూరుకు చెందిన ఈటిఎండి ఫౌండర్ ఏ.ఎం డేవిడ్ రాజు, కెయు రిటైర్డ్ ప్రొఫెసర్ జె.మధుకర్ హాజరు కానున్నట్లు తెలిపారు. మాదిగ నిరుద్యోగులు హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు.

# మనో వ్యాధికి మందు లేదు - నిజమా?: డా. పిల్లుట్ల స్వామి

**మేడ్చల్ ప్రతినిధి,ఫిబ్రవరి 22(తెలుగు - వెలుగు):** మనసు చాలా చంచలమైనది. అది ఎప్పుడూ ఒకేలా ఉండదు. కొన్ని సందర్భాల్లో ఆనందంగా ఉంటుంది, మరికొన్ని సందర్భాల్లో బాధలో మునిగిపోతుంది. మనస్సు మారే విధానాన్ని ఎవరూ ఖచ్చితంగా చెప్పలేరు. అందుకే పెద్దలు "మనో వ్యాధికి మందు లేదు" అని అంటారు. కానీ దీని అర్థం మనసును బాగుచేయలేమనే కాదు. నిజానికి, మనస్సును మనమే మారుస్తామని అర్థం.మనస్సును మారుస్తున్నది ఎవరు?మన జీవితం అనేక అనుభవాలతో నిండిపోతుంటుంది. కొన్ని అనుభవాలు మమ్మల్ని మోటివేట్ చేస్తాయి, మరికొన్ని నిరాశ కలిగిస్తాయి. కానీ మనిషి నిజమైన శక్తి అతని ఆలోచనలే. మన ఆలోచనలు మన జీవితాన్ని నిర్దేశిస్తాయి. చెడ్డ ఆలోచనల్ని దాచిపెట్టడం వల్ల అవి మనల్ని లోపల నుంచి తినేస్తాయి. అలాంటివి ఎవరికీ చెప్పకూడదు, అమలు చేయకూడదు.మంచి ఆలోచనల పయనంమంచి ఆలోచనలు వచ్చినప్పుడు వాటిని పదిమందితో పంచుకోవడం ఎంతో మంచిది. కేవలం చెప్పడం మాత్రమే కాదు, వాటిని మన జీవితంలో అమలు చేయడం చాలా ముఖ్యమైనది. మంచి ఆలోచనలు, మంచి అలవాట్లు మన మనస్సును స్వచ్ఛంగా, ప్రశాంతంగా ఉంచుతాయి. ఇది సాధించాలంటే మనలో చిత్తశుద్ధి ఉండాలి. ఈ చిత్తశుద్ధి మన జీవితాన్ని సానుకూల మార్గంలో నడిపిస్తుంది.మనస్సు మలుపు తిరగడం మన చేతిలోనే ఉందిమనో వ్యాధికి మందు లేదని అనేది ఒక భావన మాత్రమే. నిజానికి, మన మనస్సును ఆరోగ్యంగా, ఆనందంగా ఉంచుకోవడం పూర్తిగా మన చేతిలోనే ఉంటుంది. మంచి ఆలోచనలను పెంచుకుంటూ, చెడు ఆలోచనలను తుడిచిపెట్టేస్తూ ముందుకు సాగితే, మన జీవితంలో ప్రశాంతత పెరుగుతుంది. అందుకే, మనస్సును మంచి మార్గంలో నడిపించుకోవడం మన బాధ్యత.మనసు ఆరోగ్యంగా ఉంటేనే జీవితం ఆనందంగా ఉంటుంది!



# ఆర్థిక పరిపుష్టితో జిల్లా ముందంజలో సాగడం అభినందనీయం

**● కేంద్ర ఆర్థిక సేవారంగ**

**డిప్యూటీ డైరెక్టర్ జెనరల్ ఎం. జి. జయశ్రీ**




**కడప ఫిబ్రవరి 22(తెలుగు - వెలుగు):** ఆకాంక్షిత జిల్లాల అభివృద్ధి సాధనలో భాగంగా.. ఆర్థిక పరిపుష్టితో పాటు అన్ని ప్రమాణికాలలో వైఎస్ఆర్ జిల్లా ముందంజలో కొనసాగడం అభినందనీయం అని కేంద్ర ఆర్థిక సేవారంగ డిప్యూటీ డైరెక్టర్ జెనరల్ ఎం. జి. జయశ్రీ అన్నారు.శనివారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ అధ్యక్షతన.. ఆకాంక్షిత జిల్లాలో "ఆర్థిక పరిపుష్టి - కీ పర్ఫార్మెన్స్ ఇండికేటర్" అనే అంశంపై బ్యాంకు అధికారులు, సంబంధిత శాఖల జిల్లా అధికారులతో.. ప్రత్యేక సమీక్ష సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ నుండి ఆర్థిక సేవారంగ డిప్యూటీ డైరెక్టర్ జెనరల్ ఎం. జి. జయశ్రీ ముఖ్య అతిథిగా హాజరు కాగా.. వారితో పాటు కెనరా బ్యాంక్ డిజిఎం ఆర్తి అగర్వాల్, ఎస్.ఎల్.బి.సి. కన్వీనర్ శ్రీనివాస్ హాజరయ్యారు.ఈ సందర్భంగా డిప్యూటీ డైరెక్టర్ జెనరల్ ఎం. జి. జయశ్రీ మాట్లాడుతూ.. ఆకాంక్షిత జిల్లాల అభివృద్ధి సాధనలో భాగంగా ఆర్థిక పరిపుష్టి, నైపుణ్య అభివృద్ధి అనే అంశాల్లో అత్యుత్తమ పనితీరును కనబరిచినందుకు వైఎస్ఆర్ జిల్లాకు కేంద్ర ప్రభుత్వం "నీతీ ఆయోగ్" ద్వారా అత్యుత్తమ పురస్కారం బహుకరించడం అభినందనీయం అన్నారు. దేశవ్యాప్తంగా 112 ఆకాంక్షిత జిల్లాల్లోని 36 జిల్లాలకు ఈ అత్యుత్తమ పురస్కారం వరించగా.. అందులో వైఎస్ఆర్ జిల్లా కూడా ఒకటిగా పురస్కారాన్ని అందుకోవడం గర్వించదగ్గ విషయం అన్నారు. అందుకోసం సంబందిత అన్ని రకాల ప్రమాణికాలలో అత్యుత్తమ సేవలు, అన్ని రకాల లక్ష్యాలను సాధించడంలో జిల్లా యంత్రాంగం చేపట్టిన నిర్దిష్ట ప్రణాళికలు, క్షేత్రస్థాయిలో ఆయా శాఖల జిల్లా అధికారుల కృషి అభినందనీయం అన్నారు. ఆకాంక్ష జిల్లాల లక్ష్య సాధనలో ఆర్థిక పరిపుష్టి అనే ప్రమాణిక పాత్ర 10% శాతమే అయినా.. బ్యాంకర్ల సహకారం ఎంతో కీలకమైనదన్నారు. ఇప్పటి వరకు ఆకాంక్షిత జిల్లాల లక్ష్య సాధనలో వైఎస్ఆర్ జిల్లా నోర్దేశించిన అన్ని రంగాల్లో పురోగమనంలో ముందుకు సాగడంపై ఆమె సంతోషం వ్యక్తం చేశారు. బ్యాంకర్లు సమర్థవంతంగా పని చేస్తేనే.. ఆర్థిక వ్యవస్థ మరింత దృఢంగా ఉంటుందన్నారు. ముఖ్యంగా జిల్లాలో డీఆర్డీఏ, మెప్మా పరిధిలోని అన్ని స్వయం సహాయక సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసి.. జిల్లా ఆర్థిక అభివృద్ధిలో మహిళా సంఘాలను భాగస్వామ్యం చేయాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందిస్తున్నాయని... ఈ విషయంలో డిఆర్డీఏ, మెప్మా శాఖల అధికారులు స్వయం సహాయక సంఘాల్లో ఆసక్తిని, బిజినెస్ స్కిల్స్ ను అభివృద్ధి చేయాలన్నారు. అందుకోసం బ్యాంకర్లు పొదుపు సంఘాల మహిళలకు రుణాలు అందించి.. ఆర్థిక చేయుతనివ్వాలన్నారు.జిల్లాలో మహిళా స్వయం సహాయక సంఘాలతో పాటు వికలాంగులు, వృద్ధాప్య, ఎఫ్.పి.ఓ., రాగ్ పికర్స్, చిరు వ్యాపారుల గ్రూపులను ఏర్పాటు చేసి.. వారి జీవన ప్రమాణాలను, ఆర్థిక స్థితిని మెరుగు పరచాలన్నారు. సమాజిక భద్రతలో భాగంగా.. వృద్ధాప్య మహిళా సంఘాలను ఏర్పాటు చేసి.. ఆయా సంఘాల పటిష్టతకు కృషి చేయాలన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేద ప్రజల కోసం అనేక రకాల సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని.. అందుకు సంబంధించి అన్ని రకాల బ్యాంకు శాఖలు ఆయా పట్టణ, గ్రామీణ పరిధిలో రుణ పథకాలకు అర్హత పొందిన లబ్దిదారులకు లబ్ధి చేకూర్చాలని బ్యాంకు అధికారులను సూచించారు. అంగన్వాడీ కేంద్రాలు, వైద్య ఆరోగ్య శాఖలు, వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక శాఖ ద్వారా.. వారికి నిర్దేశించిన ప్రమాణికాల ఆధారంగా బ్యాంకుల సహకారంతో జిల్లా ఆర్థిక పరిపుష్టి పెంపొందించాలన్నారు. కార్యక్రమంలో ముందుగా జేసీ ఆడితిసింగ్ మాట్లాడుతూ.. జిల్లాలో ఆర్థిక అక్షరాస్యతను పెంపొందించడం, బ్యాంకింగ్ యాక్సెస్‌ను విస్తరించడం, డిజిటల్ లావాదేవీలను ప్రోత్సహించడంతో పాటు విస్తృతంగా నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల అమలు వంటి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడం, ప్రజలను ఆర్థికంగా చైతన్యవంతం చేయడం, సామాజికంగా శక్తివంతం చేయడంలో జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపుతున్నారని, జిల్లా పరిపాలన యంత్రాంగం, ఆయా శాఖల అధికారులు కూడా నిబద్ధతతో పనిచేస్తున్నారన్నారు. జిల్లా ఆర్థిక రాబడులను పెంచే లక్ష్యాలను నిర్దేశించుకుని, అన్ని రంగాల్లో నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టి.. మెరుగైన ఉపాధి అవకాశాలను సృష్టించడంపై జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ప్రభుత్వం విడుదల చేసిన 10 రూపాయల నాణేలను మార్కెట్లో సులభంగా చెలామణి అయ్యేలా వ్యాపారులకు అవగాహన పెంచాలని.. జిల్లా యంత్రాంగం బ్యాంకర్లను ప్రోత్సహించిందన్నారు. జిల్లాలో ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడం, ప్రజల సామాజిక-ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచడమే లక్ష్యంగా వినూత్న వ్యూహాలతో చురుకైన పాలన సాగించడం జరుగుతోందన్నారు.అనంతరం జిల్లాలోని అన్ని బ్యాంకులకు నిర్దేశించిన పలురకాల ఋణ లక్ష్యాలు, సాధించిన ప్రగతిని, ఆకాంక్షిత జిల్లా లక్ష్య సాధనలో భాగంగా కీ పాయింట్ ఇండికేటర్స్ పై ఆయా బ్యాంకుల ప్రతినిధులతో డిప్యూటీ డైరెక్టర్ జెనరల్ సమీక్షించారు. కార్యక్రమంలో జిల్లా లీడ్ బ్యాంకు చీఫ్ మేనేజర్ జనార్ధనం... సమావేశం కు సంబంధించిన అజెండా, వివరాలను, పలు శాఖల ద్వారా ప్రభుత్వం అందజేస్తున్న రుణాల ప్రగతిని వివరించారు. ఈ సమావేశంలో నాబార్డ్ ఏజిఎం విజయ విహారి, రీజర్వ్ బ్యాంక్ ఎల్డిఓ నవీన్ కుమార్, కెనరా బ్యాంకు ఏజిఎం మురళి మోహన్, ఎస్బిఐ ఎజిఎం వాణీ కిషోర్ కుమార్ రెడ్డి, యూబీఐ ఎజిఎం లక్ష్మీ తులసి, ఏపీజిబి ఎజిఎం శ్రీనివాస ప్రసాద్, డిఆర్డీఏ, మెప్మా పిడీలు ఆనంద్ నాయక్, కిరణ్ కుమార్, వ్యవసాయశాఖ జిల్లా అధికారి నాగేశ్వరరావు, పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి డా. శారదమ్మ, పరిశ్రమల శాఖ జీఎం చాంద్ బాషా, వసాయ అనుబంధశాఖల అధికారులు, వివిధ బ్యాంకుల ప్రతినిధులు పాల్గొన్నారు.

# వచ్చేది వేసవికాలం "త్రాగు నీటి ఎద్దడి" లేకుండా చర్యలు తీసుకోవాలి

**● వేముల మండల ఎం.పీ.పీ మరియు జడ్.పి.టి.సి. ● సర్వసభ్య సమావేశంలో అన్ని శాఖలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించిన ఎం.పీ.డీ.ఓ ● మండలంలో ఎక్కడైన త్రాగునీటి సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలన్న ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ● సకాలంలో రైతులకు వాటర్ క్యారీయింగ్ పైపులు అందించాలని డిమాండ్. ● పై అధికారులతో మరొకసారి చర్చిస్తామన్న ఏ.ఓ. ● ఉపాధి నిధుల ద్వారా ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పిస్తున్నమన్న ఏ.పీ.ఓ మధు ● రైతులకు ఉదయం పూట వ్యవసాయ కరెంట్ అందజేయాలన్న జడ్పిటిసి**




**వేముల ఫిబ్రవరి 22(తెలుగు - వెలుగు):** వచ్చే వేసవి కాలం దృష్ట్యా వేముల మండలంలో ఎక్కడ కూడా "త్రాగు నీటి ఎద్దడి" లేకుండా చూడాలి అని అధికారులను వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ,వేముల జడ్పీటీసీ కొకటం వెంకట బయపు రెడ్డి లు ఆదేశించారు.వేముల మండలం కేంద్రంలోని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ అధ్యక్షతనలో మండల సర్వసభ్య సమావేశంను ఎంపిడిఓ మల్లికార్జున రెడ్డి నిర్వహించారు.ఈ సమావేశంకి వేముల జడ్పీటీసీ కొకటం వెంకట బయపు రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా అన్ని శాఖలపై సమీక్ష నిర్వహించారు.అందులో భాగంగా ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రమేష్ రెడ్డి మాట్లాడుతూ... మండల వ్యాప్తంగా ఎక్కడైనా త్రాగునీటి సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకు వస్తే వెంటనే పరిస్కరిస్తం అని తెలిపారు.వ్యవసాయం,ఉద్యాన శాఖలపైన ఏ.ఓ చెన్నారెడ్డి మాట్లాడుతూ..వేముల మండలం వ్యాప్తంగా రైతులు తమ విశిష్ట సంఖ్యను స్థానిక ఆర్ ఏస్ కే అసిస్టెంట్లు వద్ద నమోదు చేసుకోవాలి అని అందుకు ఈ నెల 27 వ తేది చివర తేది అని అన్నారు,అంతే కాకుండా ఆయా ఆర్.ఎస్.కె కేంద్రాలలో ఎరువులు అందుబాటులో ఉన్నాయని కావాల్సిన వారు ఉపయోగించుకోవాలని అన్నారు.పలువురు సభ్యులు గతం లో పాడ నిధులతో రైతులకు వాటర్ క్యారింగ్ పైపుల కోసం డీడీలు అందజేశామని ఇంతవరకు పైపులు ఇవ్వలేదని ఈ విషయాన్ని పలుసార్లు కలెక్టర్ దృష్టికి తీసుకుపోయినప్పటికి స్పందనలేదని పేర్కొన్నారు.సకాలంలో రైతులకు వాటర్ క్యారీయింగ్ పైపులు ఇవ్వక పోతే ధర్నా చేస్తామని తెలిపారు.స్పందించిన ఏ.ఓ ఈ విషయంపై అధికారులతో మరోసారి చర్చిస్తామన్నారు.అలాగే ఇన్చార్జి ఏపీఓ మధు మాట్లాడుతూ...ఉపాధి నిధుల ద్వారా ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పిస్తున్నామని, మండల వ్యాప్తంగా మూగజీవాలకు షెడ్ లు ఏర్పాటు చేస్తున్నామన్నారు.ఏపీఎం ఆంజనేయులు మాట్లాడుతూ..మండలం వ్యాప్తంగా మహిళలకు పుడ్ ప్రాసెసింగ్ యూనిట్ లపై రాయితీలు అందిస్తున్నాం అని,అలాగే మండల వ్యాప్తంగా ప్రతి ఒక్క గ్రూప్ కి విరివిగా రుణాలు అందిస్తున్నాం అని అన్నారు.ఎవరైనా తమ సిబ్బంది అవినీతి కి పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటాం అని అలాంటి వారిని తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.అనంతరం,విద్య శాఖ, హౌసింగ్, పీబీసీ కాలువ,వెటర్నరీ,సాంఘిక సంక్షేమ వసతి గృహాలపై సమీక్షించారు.అలాగే వైద్య,ఆరోగ్యంపై వైద్యురాలు అఫ్రిన్ వివరించారు.అనంతరం అంగన్వాడి సూపర్వైజర్ హసీనా శ్రీ సంక్షేమ శాఖ,అంగన్వాడి పై వివరించారు.అలాగే మండల పంచాయతీరాజ్ ఏ.ఈ అబ్దుల్లా మాట్లాడుతూ..మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో సిసి రోడ్లు నిర్మిస్తున్నామని, అలాగే జడ్పిటిసి నిధులతో దాదాపు 20 లక్షల నిధులతో వేముల, దుర్గన్న గారి పల్లి, పలు గ్రామాల్లో ప్రహరీ గోడలు త్రాగునీటి సమస్యలు పనులు చేపట్టమన్నారు.అనంతరం వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ,వేముల జడ్పీటీసీ కొకటం వెంకట బయపు రెడ్డి లు మాట్లాడుతూ..ప్రతి ఒక్క అధికారి సమయ పాలన పాటించాలని అలాగే మండల వ్యాప్తంగా అన్ని శాఖలలో ఇన్చార్జులు సంవత్సరాలుగా తిష్ట వేశారని పూర్తి స్థాయి అధికారులను నియమించాలని తెలిపారు.రాబోయే మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా ఉద్యోగుల కు,డ్వాక్రా మహిళలకి ప్రత్యేక ఆటల పోటీలను ఏర్పాటు చేయాలని వారికి బహుమతులను ఎంపీపీ,జడ్పీటీసీ సొంత నిధులతో ఏర్పాటు చేస్తాం అని హామీ ఇచ్చారు.అలాగే వేముల సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహం లోని విద్యార్థులకు వేసవి కాలం దృష్ట్యా వారికి కావాల్సిన పురిఫైడ్ డ్రింకింగ్ వాటర్ ను తన సొంత నిధులతో అందిస్తాను అని వేముల జడ్పీటీసీ పేర్కొన్నారు.అలాగే జూనియర్ కళాశాల మరమ్మతులకు సంబంధించి పలు తీర్మానాలను కలెక్టర్ కి పంపిస్తాం అని పేర్కొన్నారు.గ్రామాలలో రైతులకు ఉదయం పూట వ్యవసాయ కరెంట్ అందజేయాలని,గ్రామాలలో కోత లేని విద్యుత్ సరఫరా అందించాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు.సమావేశం అనంతరం అధికారులకు ప్రజా ప్రతినిధులు కు ప్రజలకు పత్రిక విలేఖర్లకు ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఇందిరా రాణి ,మండల ఉపాధ్యక్షులు నర్సింహారెడ్డి,లీలావతి, ఎంపీటీసీలు బాబ్జాన్,లక్ష్మీదేవి,కో ఆప్షన్ సభ్యులు మండి మా పీర,మండల అధికారులు చెన్నారెడ్డి,అబ్దుల్లా,రమేష్ రెడ్డి,శశికళ,అఫ్రిన్,పద్మావతి,సర్పంచ్ లు చెన్నారెడ్డి,నిర్మల,అర్జున్,శ్రీనివాసులు, ఎం ఈ ఓ రఫిక్, శశి,అల్లురయ్య,సులోచన, వెంకటేష్,వీరయ్య, గురప్ప, ఉమాదేవి,హసీనా ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

ఆదివారం,
23 ఫిబ్రవరి 2025

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



# "సంపూర్ణ సురక్ష" ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంపు






**బయ్యారం,ఫిబ్రవరి 22(తెలుగు - వెలుగు):** మండల పరిధిలో గంధంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,కొత్తపేట సబ్ సెంటర్ పరిధిలో నామాలపాడు,సమ్మక్క సారక్క టెంపుల్ ఆవరణంలో సంపూర్ణ సురక్ష కేంద్రం ఆధ్వర్యంలో మేనేజర్ రమేష్ అధ్యక్షతన మెగా హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 284 మందిని ఓపి చూశారు. ఇందులో అందరికీ జనరల్ చెకప్ తో పాటు బీపీ షుగర్, చెవి ముక్కు గొంతు, స్త్రీ వైద్య నిపుణులచే పరీక్షలు చేయడం జరిగిందని, అదేవిధంగా కంటి సంబంధించిన ఐస్క్రీనింగ్, ఈ.ఎన్.టి పరీక్షలు కూడా చేయడం జరిగిందనిజిల్లా హెచ్ఐవి,ఎయిడ్స్,టీబిప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ విజయ్ కుమార్ తెలిపారు. రెండు వారాల నుంచి దగ్గు ఉన్న వాళ్ళందరికీ, క్షయ వ్యాధికి పరీక్ష, హెచ్ఐవి,ఎయిడ్స్, సుఖలైంగిక వ్యాధుల పై అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ శ్రవణ్ కుమార్,స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ కీర్తి,డాక్టర్ సతీష్,డాక్టర్ ఉస్మాన్, డాక్టర్ సాగర్, డాక్టర్ వరుణ్, డాక్టర్ శివ, డాక్టర్ పృథ్వి,, హెల్త్ ఎడ్యుకేటర్స్ కెవి రాజు,పురుషోత్తం సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ,దిశా క్లస్టర్ ఆఫీసర్ సారయ్య సంపూర్ణ సురక్ష కేంద్ర మేనేజర్ రమేష్ ఎన్ టి ఈ పి కోఆర్డినేటర్ నీలిమ శ్వేత, అశోక్,ఐసీటీసీ కౌన్సిలర్ రమేష్ ఎల్ టీ రమేష్, నూతన్, ఫార్మసిస్ట్ ప్రసాద్ సూపర్వైజర్ కృష్ణ చైతన్య, శ్రీ సత్య లైన్స్ ఐ హాస్పిటల్స్ సహాయ సహకారంతో, ఉచిత కంటి పరీక్షలు చెసి రోగులకు ఉచిత మందులు పంపిణీ చేశారు.

# క్షయ వ్యాధిని నివారణ,నిర్మూలనకు వంద రోజుల ప్రచారం చేపట్టిన ఓరియంట్ అధికారులు

- క్షయవాదిని నిర్మూలిద్దాం... అందర్నీ ఆరోగ్యంగా ఉంచుదాం





**మంచిర్యాల ప్రతినిధి,ఫిబ్రవరి 22(తెలుగు - వెలుగు):** మంచిర్యాల జిల్లా,కాసిపేట మండలం, దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ కర్మాగారం సున్నపురాయి గనులలో పనిచేస్తున్న కార్మికులకు శనివారం క్షయ వ్యాధి నిర్మూలన పై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్ వారి ఆధ్వర్యంలో సున్నపురాయి గని టి జి ఎం డి సి లిమిటెడ్ (ఓరియంట్ సిమెంట్ లిమిటెడ్) వారు గనిలో పని చేయుచున్న కార్మికులందరికి అవగాహనా కార్యక్రమాన్ని చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాగం నవీన్ నిర్వహించారు. ఈ సంధర్భంగా కార్మికుల అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు.క్షయ వ్యాధి వ్యాప్తికి గల కారణాలు, క్షయ వ్యాధి లక్షణాలు మరియు నివారణా చర్యలు గురించి క్షుణ్ణంగా చిత్ర రూపం లో వివరించారు. ఈ కార్యక్రమం లో గని అధికారులు ఎన్ పి సహారే ,కమలేశ్ , మనోహర మాలెం , ఇతర గని అధికారులు మరియు గని కార్మికులు పాల్గొన్నారు.

# మానవతా దృక్పథంతో మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి చేతుల మీదుగా చేయూత అందించిన మాజీ ఎంపీపీ వుట్కూరి వెంకట రమణ రెడ్డి



**ఇల్లంతకుంట,ఫిబ్రవరి 22(తెలుగు - వెలుగు):** ఇల్లంతకుంట మండలంలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన నిరుపేద పారిశుధ్య కార్మికురాలు మంద బాలలక్ష్మి కూతురు మంద అనూష పెళ్లికి మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ చేతుల మీదుగా చీర మరియు పది వేల రూపాయలు అందించిన మాజీ ఎంపీపీ వుట్కూరి వెంకట రమణ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేపు అనూష పెళ్లి ఉన్నందున వారికి ఆర్థికపరమైనటువంటి ఇబ్బందులు ఉండడం వల్ల ఈ పేద కుటుంబాన్ని ఆదుకోవడానికి ఒక చీర మరియు 10,000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించామన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మంద రాములు, లింగయ్య, కాంగ్రెస్ లీగల్ సెల్ జాయింట్ కన్వీనర్ కడగండ్ల తిరుపతి అడ్వకేట్,రాజయ్య, శీను, శంకర్, చంద్రయ్య, సుమన్, మహేష్,కిష్టస్వామి మరియు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్‌క్లబ్ అధ్యక్షునికి సన్మానం

**చిట్యాల, ఫిబ్రవరి 22(తెలుగు - వెలుగు):**చిట్యాల మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ కు నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు శ్రీ కాట్రేవుల ఐలన్నకు చిట్యాల మండల కళాకారుల ఐక్యవేదిక తరపున సన్మాన కార్యక్రమం చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన చిట్యాల మండల కళాకారుల అధ్యక్షులు గూడెపు రజనీకాంత్ మాట్లాడుతూ ప్రజల సమస్యలపై కలాన్ని ఎక్కిపెట్టి నిరంతరం అక్షర శ్రామికుడిగా ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తూ ఎన్నో సేవలు చేస్తున్నారని ఐలన్నను కొనియాడారు ఈ కార్యక్రమంలో సీనియర్ కళాకారులు మండల గౌరవ అధ్యక్షులు చింతల రమేష్ , జానపద గేయ రచయిత దాసారపు నరేష్, బానోతు రాజు నాయక్, గాయకులు పుల్ల ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు



# అంగన్ వాడి కేంద్రాలలో సూపర్ వైజర్ల పర్యవేక్షణ శూన్యం

- గ్రామాలలో అంగన్వాడి సెంటర్లకు తాళాలు




**బయ్యారం,ఫిబ్రవరి 22(తెలుగు - వెలుగు):**బయ్యారం మండల పరిధిలో గల పలు అంగన్ వాడి కేంద్రాలలో సిబ్బంది నామ మాత్రంగా విధులు నిర్వహించిస్తున్నారని, సెంటర్ లలో ఆయాలతో విధులు నిర్వహిస్తూ,టీచర్లు వారి స్వంత పనుల్లో నిమగ్నమై పోతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.మండలంలో 29 పంచాయతీల పరిధిలో 90 మిని, మెయిన్ అంగన్ వాడి సెంటర్ లలో టీచర్లు విధులు నిర్వహిస్తునారు.శనివారం కాచపల్లి పంచాయతీ పరిధిలోని మొట్ల గూడెం, కోయగూడెం,చొక్లా తండ, సోమ్లా తండా,పాప్లి తండ పంచాయతీ పరిధిలలో చుంచుబంధం తండా మిని అంగన్ వాడి కేంద్రాలకు శనివారం తాళాలు వేసి ఉన్నాయి.కిష్టాపురం అంగన్ వాడి కేంద్రంలో అంగన్వాడి టీచర్ విధులకు హాజరు కాకుండా ఆయాలతో మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పిల్లలకు పౌష్టికాహారం ఇస్తూ విద్యాబుద్ధులు నేర్పుటకు అంగన్వాడీ సెంటర్స్ ఏర్పాటు చేశారు,దీనితో మండలంలో అంగన్వాడీ సెంటర్ లపై సూపర్వైజర్ల పర్యవేక్షణ లేకపోవడంతో అంగన్వాడీ కేంద్రాల్లోని టీచర్లు, ఆయాలు విధులు సక్రమంగా నిర్వహించడం లేదని ఆరోపణలు ఉన్నాయి. అంగన్వాడి టీచర్లు వారి సొంత గ్రామాలలో మొక్కుబడిగా విధులు నిర్వహిస్తూ వారి సొంత పనులు నిర్వహిస్తున్నట్లు విద్యార్థు లు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.దీనిపై మండల అంగన్ వాడి సూపర్ వైజర్ కు ఫోన్ చేయగా అందు బాటులో లేరు.దీనిపై మహబూబాబాద్ జిల్లా అంగన్ వాడి సిడిపిఓ శిరీష ను వివరణ కోరగా అంగన్ వాడి టీచ్చర్లు,సూపర్ వైజర్ లకు ముందస్తు సమాచారం లేకుండా,అంగన్ వాడి కేంద్రాలకు తాళాలు వేస్తే సూపర్ వైజర్, టీచర్లకు మెమో జారి చేస్తామని తెలిపారు. దీనిపై మండల సూపర్ వైజర్ లకు ఫోన్ చేసి పూర్తి సమాచారం తీసుకొని బాధ్యులపై తదుపరి చర్యలు తీసుకుంటానని తెలిపారు.

# లవంగంతో పాలు సేవిస్తే ఎంతో మేలు..

- ఆయుర్వేద నిపుణులు



**బయ్యారం,ఫిబ్రవరి 22(తెలుగు - వెలుగు):** లవంగం పాలు తరచూ తాగుతూ ఉంటే ఆరోగ్యానికి అనేక ఉపయోగాలు వున్నాయి. పాలలో లవంగా పొడిని కలిపి తాగడం వల్ల అద్భుతమైన ప్రయోజనాలను పొందవచ్చు అంటున్నారు ఆయుర్వేద,ఆరోగ్య నిపుణుల.లవంగా పాలు తాగితే జీర్ణవ్యవస్థ బలపడుతుంది. పొట్టను శుభ్రపరచడంలో లవంగాలు సాయపడతాయి. ముఖ్యంగా లవంగ పాలు పురుషుల్లో సంతానోత్పత్తికి స్టామినా బూస్టర్గా పనిచేస్తుందని నిపుణులు చెబుతున్నారు. లవంగాలలో ప్రోటీన్, ఐరన్, కార్బోహైడ్రేట్లు, కాల్షియం పుష్కలంగా ఉంటాయి. ఇవి బీపిని అదుపులో ఉంచుతాయి.బద్ధకం, అలసట,నీరసం అన్ని క్షణాల్లో మాయమవుతాయి. మలబద్ధకం,అజీర్ణం,కడుపు ఉబ్బరం,నొప్పి వంటి సమస్యలకు లవంగం పాలు అమృత సమాన ఔషదంగా చెబుతున్నారు ఆయుర్వేద నిపుణులు. లవంగాలలో ప్రోటీన్, ఐరన్, కార్బోహైడ్రేట్లు, కాల్షియం పుష్కలంగా ఉంటాయి.ఇవి బీపిని అదుపులో ఉంచుతాయి. బద్ధకం,అలసట,నీరసం అన్ని క్షణాల్లో మాయమవుతాయి. బరువు తగ్గడానికి సహాయ పడుతాయి. పెద్ద పేగును శుద్ధి చేసి జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచడంలో లవంగం పాలు అద్భుతంగా సహాయ పడతాయి.దంతాలు, ఎముకలు బలపడతాయి. పంటి నొప్పి, నోటి దుర్వాసన, వాపు నుండి ఉపశమనం కలిగిస్తాయి. చిగుళ్ళ వాపు, మొదలైన సమస్యల నుంచి బయటపడవచ్చని నిపుణులు చెబుతున్నారు. లవంగం పాలు తాగడం వల్ల శరీరంలోని రక్తపోటు స్థాయి అదుపులో ఉంటుంది. రక్తపోటును నియంత్రించే లక్షణాలు లవంగాల్లో ఉన్నాయి. అందుకే బీపీ రోగులు లవంగాల పాలు తాగాలని నిపుణులు చెబుతున్నారు. లవంగాల పాలు తాగితే జీర్ణవ్యవస్థను బలపడుతుంది. పొట్టను శుభ్రపరచడంలో లవంగాలు సాయపడతాయి. లవంగాల్ని పాలులో కలిపి తాగితే జీవ క్రియ వేగవంతం మై శరీరానికి బలం చేకూరుతుంది.అలసట, బద్ధకం తొలగిపోతాయి. ఇందులో ఉండే క్యాల్షియం, పొటాషియం శరీరంలో కొత్త శక్తిని నింపుతాయి. ఇమ్యూనిటీ పవర్ పెరుగుతుంది. జలుబు, దగ్గుతో బాధపడేవారికి ఇది సూపర్ డ్రింక్ అంటున్నారు సేవించే ప్రజలు.

# దేవుని మందిరం పరలోక రాజ్యానికి మార్గం

- యావె సమాజ ప్రార్ధన మందిర పాస్టర్ పాలడుగు రత్నపాల్
- ఘనంగా యావె సమాజ ప్రార్ధన మందిర వార్షికోత్సవం






**ఖమ్మం,ఫిబ్రవరి 22(తెలుగు - వెలుగు):**దేవుని మందిరంలో ప్రార్ధన పరలోకరాజ్యానికి మార్గమని యావె సమాజ ప్రార్థనా మందిర పాస్టర్ పాలడుగు రత్నపాల్ అన్నారు. ఖమ్మం నగరంలోని రమణగుట్టలో యావే సమాజ ప్రార్ధన మందిర 9వ వార్షికోత్సవం శనివారం ఘనంగా జరిగినది. ఈ సందర్భంగా పాస్టర్ రత్నపాల్ బైబిల్ ను బోధిస్తూ... పరిశుద్ధ గ్రంథమైన బైబిల్ లోని అదికాండం 28 : 17, 2దినవృత్తాంతములు 7 : 13-14, కీర్తనలు 84 : 4 వాక్యాలను పరిశీలించినట్లయితే పరమ తండ్రి అయిన యావె మందిరం ప్రాముఖ్యతను తెలియజేస్తుందన్నారు. కొత్త నిబంధన 1తిమోతి 3 : 14-15 ప్రకారం సత్యాన్ని అనుసరించే సంఘమే దేవుని మందిరం అని స్పష్టం చేశారు. ప్రవక్తలు, శిష్యులు, యాషువ మెస్సీయ వారు ఆచరించిన లేఖానుసారమైన 1 పేతురు 2 : 5 ప్రకారం ధర్మశాస్త్రము, కట్టడలు, పండుగలు, దినాలు ఆచరించువారే ఆత్మ సంబంధమైన మందిరాలుగా కట్టబడుతున్నారని అన్నారు. వారికి పరలోకరాజ్యం కలదన్నారు. బైబిల్ నందు ఎలాంటి సందేహాలున్నా పూర్తి వివరాలకు 9989841107 ఈ నెంబర్ ను సంప్రదించాలని అన్నారు. ముందుగా చేసిన ప్రారంభ ప్రార్ధనలు, భక్తిశ్రద్ధలతో విశ్వాసులు, చిన్నారులు పాడిన పాటలు, చదవబడిన ధర్మశాస్త్రము, పరలోక ప్రార్ధన ఎంతో విశ్వసనీయతను కనబరిచాయి. అనంతరం సంఘ పెద్దల కమిటీ ఏర్పాటు జరిగినది. వారిలోబాసిపంగు ప్రసాద్, మోదుగు మోషే, ఆంబోజి జీవరత్నం, పాలడుగు అభిషేక్, గడ్డం కలమ్మ, జిల్లా ఏమీమా, మోదుగు సుధ ఉన్నారు. వీరు సంఘ అభివృద్ధికి, సువార్త పరిచర్యకు, సంఘ కాపరికి, సంఘానికి మధ్య వారిదిగా ఉంటూ దేవుని వాక్యానికి లోబడి పనిచేయాల్సి ఉంటుంది. ఈ కార్యక్రమంలో హుజూర్నగర్ సువార్తికులు ఆర్ నెహెమ్యా పాల్, సువార్త సహకారులు వడ్లమూడి ప్రశాంత్, రూప్లాల్, కొరకుప్పుల డేవిడ్, పాలడుగు అనిత, ఆంబోజి పావని, సుజాత, స్వరూప, పర్మిళ, ఎస్తేరు, రూతు, రిబ్కా, కొరకుప్పుల సునీత, దానియేలు, హానోకు, ఐజక్ పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి పరామర్శ

**- 50 కేజీల బియ్యం అందజేసిన బీఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇన్చార్జి బడే నాగ జ్యోతి**



**ములుగు జిల్లా,ఫిబ్రవరి 22(తెలుగు - వెలుగు):** తాడ్వాయి మండల కేంద్రంలోని కొడిశేల గ్రామానికి చెందిన పిడబోయిన లక్ష్మయ్య ఇటీవల మృతి చెందగా వారి కుమారులైన సతీష్ వెంకన్న వారి కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇన్చార్జ్ బడే నాగజ్యోతి స్థానిక నాయకులతో కలిసి వెళ్లి పరామర్శించి వారికి 50 కేజీల బియ్యాన్ని అందజేసి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు ఈ కార్యక్రమంలో ఆమె వెంట బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దండగుల మల్లయ్య మాజీ జెడ్పిటిసి రామ సహాయం శ్రీనివాస్ రెడ్డి మాజీ వైస్ ఎంపీపీ పాయం నరసింహారావు యాప నారాయణ చేల లక్ష్మి మంకిడి లక్ష్మి పిడబోయిన సుగుణ నాలి కాంతారావు ఇర్ప విజయ నాలి రమేష్ చింత సమ్మక్క పాయం నర్సింగారావు ఊకే రమేష్ చెన్నూరి వెంకన్న పాయం లక్ష్మీనారాయణ పాల్గొన్నారు

# కురవి వీరభద్రుడికి 300 గ్రాముల వెండి కుంభహారతి బహుకరణ...



**కురవి, ఫిబ్రవరి 22(తెలుగు - వెలుగు):** తెలంగాణలోనే ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రాలలో ఒకటిగా పేరుగాంచిన పుణ్యక్షేత్రమైన కురవి వీరభద్ర స్వామి కీ ఖమ్మం వాస్తవ్యులు వేదం నరేష్ కుమార్ శర్మ అనే భక్తుడు 300 గ్రాముల వెండి కుంభ హారతి ని బహుమానంగా దేవస్థానానికి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రావణ సత్యనారాయణ, ఆలయ చైర్మన్ కొర్ని రవీందర్ రెడ్డి, ధర్మకర్తలు, బాలగాని శ్రీనివాస్, భక్తులు పాల్గొన్నారు.

# బావిలో పడి వివాహిత మృతి

**- కేసు నమోదు చేసిన ఎస్.ఐ తిరుపతి**

**బయ్యారం క్రైమ్, ఫిబ్రవరి 22(తెలుగు - వెలుగు):** మండల కేంద్రంలోని రుద్రమదేవి కాలనీ చెందిన బత్తుల ఉష ( 32) బావిలో పడి మృతి చెందినది. ఎస్సై తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం మృతురాలి భర్త బత్తుల అప్పయ్య ల మధ్య కుటుంబ విషయంలో శుక్రవారం మాట మాట అనుకొని భర్త ఇంటి నుండి బయటకు వెళ్లిన అనంతరం బార్య ఇంట్లో కనిపించక పోవడంతో అన్ని ప్రాంతాలలో వెతికినా దొరికక పోవడంతో ఇంటి పక్కనే బావిలో మృతి దేహం కనిపించడంతో పోలీసులకు సమాచారం ఇవ్వడం తో మృతురాలి అన్న పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.మృతు రాలికి ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నట్లు తెలిపారు.

# బయ్యారంలో కబడ్డీ 'షూట్ అవుట్ కం లీగ్ మ్యాచ్'

**బయ్యారం క్రీడ, ఫిబ్రవరి 22(తెలుగు - వెలుగు):** కబడ్డీ క్రీడకు పూర్వ వైభవాన్ని తీసుకు వచ్చేందుకు బయ్యారం స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉమ్మడి మూడు జిల్లాల స్థాయి కబడ్డీ షూట్ అవుట్ కం లీగ్ మ్యాచ్ లు శనివారం అట్టహాసంగా ప్రారంభించారు. ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాల స్థాయి పోటీలను సీనియర్ క్రీడాకారులు ప్రారంభించారు. ఈ పోటీలలో మొదటి మ్యాచ్ కాలనీ నాచారం వర్సెస్ (ఆలేరు) ఇస్రా తండ మధ్య జరిగింది. ఈ మ్యాచ్ లో కాలనీ నాచారం జట్టు విజయం సాధించింది. బయ్యారం స్పోర్ట్స్ క్లబ్ సారథ్యంలో కబడ్డీ క్రీడలు మొదటి సరిగా మ్యాట్ పై నిర్వహించడం వల్ల క్రీడాకారులకు జిల్లా,రాష్ట్ర స్థాయిలో అదే అనుభవం వస్తుందని నిర్వాహకులు తెలిపారు.ఈ కబడ్డీ పోటీలు నిర్వహణ కార్యక్రమంలో కబడ్డీ క్రీడాకారులు,వ్యాయామ ఉపాధ్యాయులు,కబడ్డీ సంఘాల ప్రతినిధులు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# నగరంలో ప్రెస్ క్లబ్ ఏర్పాటు







- జగన్నాధ గట్టు జర్నలిస్ట్‌ల ఇళ్ల స్థలాలు అభివృద్ధి
- జర్నలిస్ట్‌ల పిల్లలకు 100శాతం విద్యారాయితీ
- జర్నలిస్ట్‌ల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తాం
- నూతన నగర కమిటీ ఎన్నిక
- యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం (యుజెఎఫ్)

**కర్నూలు టౌన్, ఫిబ్రవరి 22(తెలుగు - వెలుగు):** కర్నూలు నగరంలో ప్రెస్ క్లబ్ ఏర్పాటు, జగన్నాధ గట్టు జర్నలిస్ట్ ల ఇళ్లస్థలాలు అభివృద్ధి,జర్నలిస్ట్ ల పిల్లలకు 100విద్యారాయితీ వంటి సమస్యలపై లక్ష్యంగా పనిచేస్తామని యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం (యుజెఎఫ్) నాయకులు పేర్కొన్నారు. శనివారం యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం (యుజెఎఫ్) ఆధ్వర్యంలో కర్నూలు హార్ట్ ఫౌండేషన్ లో నీలం సత్యనారాయణ,చిన్న రామాంజనేయులు అధ్యక్షతన జర్నలిస్ట్ ల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కర్నూలు నగర కమిటీ నూతన కార్యవర్గంను ప్రజాస్వామ్య పద్ధతిలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం శేషఫణి,కంది వరుణ్ కుమార్,లీగల్ అడ్వజర్ గురుప్రసాద్ చిన్న రామాంజనేయులు మాట్లాడారు. సమాజంలో జర్నలిజం ప్రధాన పాత్ర పోషిస్తున్నట్లు చెప్పారు. అలాంటి జర్నలిస్ట్ లు నేడు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఏర్పడుతుందన్నారు.సంస్థల టార్గెట్ లను పూర్తిచేయలేక ఇబ్బందులు పడుతున్నారు. అంతేకాకుండా వార్తలు రాసే సమయంలో సైతం సంకెళ్లు వేసే విధంగా కుట్రలు జరుగుతున్నాయని చెప్పారు. మరోవైపు సరైన వేతనాలు లేకుండా కుటుంబాలు ఆర్థికంగా చితికిపోతున్న కూడా ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ప్రజలకు, ప్రభుత్వాలకు మధ్య వారధిగా పనిచేస్తున్నారని అన్నారు.ఇలాంటి నేపథ్యంలో జర్నలిస్ట్ ల సంక్షేమ పథకాలు నీరు గారుస్తున్న దుస్థితి ఉందన్నారు. కావున యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం (యుజెఎఫ్) ఆధ్వర్యంలో జర్నలిస్ట్ లను చైతన్యం చేసి పెండింగ్ లో ఉన్న సమస్యలపై న్యాయం జరిగేవరకు దీర్ఘకాల పోరాటాలు సాగిస్తామని చెప్పారు. భవిష్యత్ లో యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం (యుజెఎఫ్) పోరాటాలకు జర్నలిస్ట్ లు తమ మద్దతు తెలియచేయాలనీ వారు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాగర్,విజయ్ కుమార్,పరమేష్, చంద్రమోహన్, యూసుఫ్ ఖాన్,మల్లికార్జున,విజయ్ కుమార్, గంగాధర్,విజయ్ కుమార్,వరప్రసాద్, సీనియర్ జర్నలిస్ట్,వివిధ సంస్థల జర్నలిస్ట్ లు పాల్గొన్నారు.**నగర కమిటీ :** అధ్యక్షులు పి.నాగేంద్రుడు, ప్రధాన కార్యదర్శి జి.మునిస్వామి,కోశాధికారి యు.రాజశేఖర్, ఉపాధ్యక్షులు వి.ప్రసాద్,ఎన్.కె.మధు, డి.సంజీవయ్య,సహాయ కార్యదర్శులు టి.జయబాబు, రవి గౌడ్,మధుసూదన్,ఎగ్జిక్యూటివ్ సభ్యులు పి.రవి .ఆర్.చంద్రశేఖర్, ఈ.రవిశంకర్ గౌడ్,పి.సుంకన్న,రాజు,పి.జయరాజు,ఎన్.వజ్రరాజు.

# ఘనంగా రేనాటి సూర్యచంద్రుల సంస్మరణ సభ..





- త్యాగధనులు "రేనాటి సూర్యచంద్రులు......
- ఘనంగా "ఉయ్యాలవాడ", "బుడ్డా వెంగళరెడ్డి"ల వర్ధంతి...

**నంద్యాల, 22(తెలుగు - వెలుగు):** రేనాటి సూర్యచంద్రులుగా పేరుగాంచిన ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ,బుడ్డా వెంగళ రెడ్డి సంస్మరణ సభను నంద్యాలలో శనివారం ఘనంగా నిర్వహించారు. రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో "రేనాటి సూర్యచంద్రల స్మారక సమితి" అధ్యక్షులు మాజీ పార్లమెంట్ సభ్యులు పోచా బ్రహ్మానంద రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ శాస్త్రవేత్త కె.రవీంద్రనాథ్ , ప్రధాన వక్త కొట్టే చెన్నయ్య, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ దేశం సులోచన, రోటరీ క్లబ్ మాజీ గవర్నర్ కల్లూరి రామలింగారెడ్డి ఏపీ హెూటల్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి శ్రీనిధి రఘువీర్ తదితరులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఉయ్యాలవాడ నరసింహారెడ్డి, బుడ్డా వెంగళరెడ్డి, చిత్రపటాలతో పాటు వారి త్యాగాలను వెలుగులోకి తెచ్చిన చరిత్రకారులు, ప్రముఖులు తంగిరాల సుబ్బారావు, ముక్కమల్ల నారాయణరెడ్డి, పల్లేటి లక్ష్మీ కులశేఖర్ , గొట్టిముక్కల సుబ్రహ్మణ్య శాస్త్రి, దేవులపల్లి చెంచు సుబ్బయ్య తదితరుల చిత్రపటాలకు అతిథులు నివాళులర్పించారు. పోచా రాధాకృష్ణారెడ్డి, సాహితీ స్రవంతి అధ్యక్షులు యం.శ్రీనివాసమూర్తి, రెడ్డి సంక్షేమ సంఘ ప్రతినిధులు మనోహరరెడ్డి, ముక్కమల్ల భాస్కర్ రెడ్డి, కర్నాటి రామకృష్ణారెడ్డి , డా. ఉదయశంకర్ తదితరులు పాల్గొని రేనాటి సూర్యచంద్రుల త్యాగాలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా డా.రవీంద్రనాథ్ మాట్లాడుతూ నంద్యాల పట్టణములో రేనాటి సూర్యచంద్రుల సంస్మరణ కార్యక్రమం ప్రతి ఏటా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రేనాటి సూర్యచంద్రుల చరిత్రను పల్లెపల్లెకు తిరిగి వెలికితీయటంలో కీ.శే ఆచార్య తంగిరాల వేంకట సుబ్బారావు చేసిన కృషిని చరిత్ర మరచిపోదన్నారు. పోచా బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ కలియుగ దాన కర్ణుడి గా పేరుగాంచిన బుడ్డా వెంగళ రెడ్డికి దాతృత్వములో ఎవరు సాటి లేరన్నారు. దాన, శౌర్యవీరులను స్మరించుకోవడం మన కనీస బాధ్యతని ఉయ్యాలవాడ, బుడ్డా వెంగళరెడ్డిల స్ఫూర్తితో నేటి యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. రామకృష్ణ విద్యాసంస్థల అధినేత డా? రామకృష్ణారెడ్డి ప్రసంగిస్తూ ప్రథమస్వాతంత్ర సమరబీజం నాటిన ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విప్లవ గర్జనలు భారత స్వాతంత్రోద్యమానికిఊపిరిలూదాయన్నారు. పౌరుష, పరాక్రమాలలో పేరుగాంచిన ఉయ్యాలవాడ, బుడ్డా వెంగళ రెడ్డి లు భారతావని ముద్దుబిడ్డలని దేశం సులోచన పేర్కొన్నారు. కల్లూరి రామలింగారెడ్డి మాట్లాడుతూ రాయలసీమలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి బానిస సంకెళ్ళను తెంచటానికి మండే సూర్యుడిలా పోరాటం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో రేనాటి సూర్యచంద్రుల పోరాటపటిమను తెలిపేలా ఏర్పాటుచేసిన చిత్రప్రదర్శన అందరిని ఆకట్టుకుంది. శ్రీశైల పబ్లిక్ స్కూల్ విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో కర్నాటి రామకృష్ణారెడ్డి, శ్రీనివాసరెడ్డి, నంది రైతు సమాఖ్య ప్రతినిధులు చంద్రశేఖర్ రెడ్డి ఓబులపతి, రఫీ, కృష్ణారెడ్డి, పోచా ఈశ్వర్ రెడ్డి ,నారాయణరెడ్డి, డా.నీలం వెంకటేశ్వర్లు, కొప్పుల ప్రసాద్, శేషఫణి, నీలకంఠమాచారి, మాబుబాష, బాలచంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

# భూమికి జీవం వినూత్న సేంద్రియ ఎరువులు

- రైతు బడి అగ్రి షోలో ఆకట్టుకున్న వినూత్న అగ్రోటెక్ ఉత్పత్తులు






**రాప్తాడు,ఫిబ్రవరి 22(తెలుగు - వెలుగు):** భూమికి జీవం వినూత్న ఆగ్రోటెక్ ఎల్.ఎల్. పి వారి సేంద్రిఏరులతోపాటు జీవన ఎరువులు ద్వారా రైతన్నల ఆర్థిక అభివృద్ధి చెందుతుందని వినూత్న త్న ఆగ్రోటెక్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, ఏ ఎస్ ఎం .చిన్న కేశవ, నాగారాజు, ఏస్ ఓ.ఉదయ రెడ్డి ,హరి డి ఎండి టీం . బిల్లా రాజేష్ యాదవ్ ,ప్రవీణ్ ,వినీత్ పవన్ , దంన్ల లు పేర్కొన్నారు. శనివారం రైతు బడి అగ్రీ షో కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాప్తాడు శాసన సభ్యురాలు పరిటాల సునీతమ్మ, పరిటాల శ్రీరామ్ లుపాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వినూత్న అగ్రోటెక్ ఎల్ పి వారి ఉత్పత్తులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. శాసనసభ్యులు పరిటాల సునీతమ్మ మాట్లాడుతువినూత్న అగ్రోటెక్ ఎల్ ఎల్ పి వారి సేంద్రియ జీవన ఎరువులు రైతన్నలకు ఎంతో ఉపయోగకరమని మంచి పంటలు అధిక దిగుబడులు సాధించేందుకు దోహత పడతాయన్నారు. అనంతరం వినూత్న అగ్రో టెక్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన పరికరాలు యంత్రాలను ప్రదర్శించటం పట్ల రైతు సోదరులు కొత్త వరవడితో నూతన టెక్నాలజీతో , మరియు ఆరోగ్యకరమైన పంటలు పండించేందుకు సేంద్రియ ఎరువులు ఉపయోగించుకుంటూ అధిక దిగుబడును సాధించేందుకు వీలవుతుందన్నారు. అలాగే తమ సంస్థ ఉత్పత్తులైన సేంద్రియ ,జీవన ఎరువుల వాడటం వల్ల అధిక దిగుబడును సాధ్యమై అన్నదాతల ఆర్థిక అభివృద్ధిని మెరుగుపరి చేందుకు దోహదపడతాయి అన్నారు. పంటల తెగుళ్లు తట్టుకుని అధిక దిగుబడి సాధించేందుకు వీలవుతుందన్నారు. వినూత్న అగ్రి టెక్ ఎల్.ఎల్. పి వారి ఉత్పత్తులైన సేంద్రియ ఎరువులనురైతు సోదరులు వాడటం వల్ల అధిక దిగుబడులు సాధించవచ్చు అన్నారు.రైతులకు అందించే సేంద్రీయ జీవన ఎరువులైనా "యోధ సేంద్రియ ఎరువులు, యోధ సి ఎం ఎస్ జీవన్ గోల్డ్, రైతుమిత్ర, ప్రణయ్, గ్రో హై గ్రాన్యూల్స్, గ్రో హై లిక్విడ్, డెల్టా ప్రో, తులిప్, యువరాజ్, డైనమైట్, జనని, ట్రిగర్ , టర్బో కే జి ఎఫ్6, రోషిని, ఉజ్వల్ , త్రిసూల్, ధర్మవీర్ , రత్నా, పృధ్వీరాజ్, తిరంగా, నైట్స్, త్రిలోక్, ఇగ్నిస్ 5 అవనీ న్యూట్రిన్, అవనీ గోల్డ్, అవనీ జింక్ ప్లస్ (జెడ్33%ఎస్15%), అవనీ న్యూట్రిసోల్ కే ఎం ఎస్-22.18.20), అవనీ కాబన్, అవనీ సీ గోల్డ్ (పౌడర్/గ్రానువాల్స్) , అవనీ సీ గోల్డ్ (లిక్విడ్), అగ్ని, విభా ప్లస్, వాల్ట్, ధన్వి , వాల్ యు ప్యాక్, టిల్లరింగ్ బోస్టర్, సాయిల్ రిసువేటర్, లను పంటకు వాడి భూమిలోని మిత్ర పురుగులు అయినటువంటి సూక్ష్మజీవులను అభివృద్ధి చేసి మొక్కలకు కావాలసిన పోషకాలను అందించి మొక్కలలో వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయని రైతులకు తెలిపారు. "వినూత్న ఆగ్రో టెక్ఎల్.ఎల్.పి." సంస్థ గత 2 సం?రాలుగా సేంద్రీయ, జీవన ఎరువులను అందిస్తూన్నారు. పలు గ్రామాల్లో సేంద్రీయ జీవన ఎరువులపై "రైతు అవగాహన సదస్సు " కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు, రైతు సోదరులు అగ్రికల్చరల్ అధికారులు ప్రజలు పాల్గొన్నారు.



## కలెక్టరేట్లో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి 178వ వర్ధంతి

**నంద్యాల,ఫిబ్రవరి 22(తెలుగు - వెలుగు):** ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు, రేనాటి సూర్యుడుగా కొలవబడే ఉయ్యాలవాడ నరసింహారెడ్డి దేశం కోసం చేసిన త్యాగనిరతిని డిఆర్ఓ రాము నాయక్ కొనియాడారు. శనివారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో స్వాతంత్ర సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి 178వ వర్ధంతి సందర్భాన్ని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. రెడ్డి సేవా సంఘం ప్రతినిధులు రామకృష్ణారెడ్డి, మనోహర్ రెడ్డి, తిరుపం రెడ్డి, సాయిరాం రెడ్డి, శివకుమార్ రెడ్డి, కలెక్టరేట్ ఏవో రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఆర్ఓ రాము నాయక్ మాట్లాడుతూ బ్రిటిష్ పాలకులను ఎదిరించి సాయుధ పోరాటం చేసిన విప్లవ వీరుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డిని ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలన్నారు. సాంప్రదాయ వ్యవసాయ వ్యవస్థలో బ్రిటిష్ వారు చేసిన మార్పులకు వ్యతిరేకంగా నరసింహారెడ్డి నిరసన తెలిపారన్నారు. 1806 నవంబర్ 24న కర్నూలు జిల్లాలోని రూపన గుడిలో జన్మించి స్వాతంత్ర సాధన కోసం బ్రిటిష్ పాలకులతో వ్యతిరేకంగా పోరాటం చేసి 1847 ఫిబ్రవరి 22న వీరమరణం పొందారన్నారు.

## ఇంటింటి వైద్య పరీక్షలు



**రుద్రవరం, 22(తెలుగు - వెలుగు):**మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో ఇంటింటి వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని వైద్యాధికారిని కావ్య అన్నారు. శనివారం ఆమె మాట్లాడుతూ ప్రతి ఇంటికి వెళ్లి ప్రతి ఒక్కరికి వైద్య పరీక్షల్లో భాగంగా బీపీ ,షుగర్, ప్రత్యేకంగా క్యాన్సర్ పరీక్షలను చేయడం జరుగుతుందన్నారు, ఈ వైద్య పరీక్షల ఆధారంగా క్యాన్సర్ వ్యాధిగ్రస్తులను గుర్తించడం జరుగుతుందని అన్నారు. అలా గుర్తించిన వారిని మెరుగైన వైద్య పరీక్షల నిమిత్తం వారిని జిల్లా కేంద్ర వైద్య కేంద్రానికి తరలించడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఆమె వెంట వైద్య సిబ్బంది ఉన్నారు.

## శాంతిరాం ఇంజనీరింగ్ కళాశాలలో రక్తదాన శిబిరం




**పాణ్యం,ఫిబ్రవరి 22(తెలుగు - వెలుగు):** స్థానిక శాంతిరాం ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ మరియు శాంతిరాం మెడికల్ కాలేజ్ అండ్ జనరల్ హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వి సుబ్రహ్మణ్యం గారు తెలిపారు. రక్తదానం అనేది ప్రాణాలను కాపాడే నిస్వార్థ చర్య దీనివల్ల అవసరమైన వారికి సమయానికి రక్తాన్ని అందచేయవచ్చన్నారు. రక్తంలో ఇనుము స్థాయిని మరియు హృదయ సంబంధిత వ్యాధులను నియంత్రించడానికి రక్తదానము ఎంతో అవసరమని, యువతలో మానవతా విలువలు పెరుగుతాయని తెలియజేశారు. ప్రస్తుత దినాలలో కిడ్నీ డయాలసిస్, యాక్సిడెంట్స్ మరియు ఇతరత్రా వ్యాధుల ద్వారా బాధపడుతున్న వారికి మా కళాశాల తరపున రక్తదానం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ నాగరాజు, బ్లడ్ బ్యాంక్ ఇంచార్జ్ సురేష్, వైద్య సిబ్బంది మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఒక అరెస్టు, 6 బైండోవర్‌లు

**నంద్యాల,ఫిబ్రవరి 22(తెలుగు - వెలుగు):** ఒకరి అరెస్టుతో పాటు ఆరు బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు నంద్యాల ఎక్సైజ్ సీఐ కృష్ణమూర్తి శనివారం పేర్కొన్నారు. పొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెంట్ రవికుమార్ ఆదేశాల మేరకు మహానంది మండలంలోని గాజులపల్లె ఆర్ఎస్ నందు బెల్టు షాపు నిర్వాకుడు నుండి మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశామన్నారు. దీంతోపాటు మండలంలోని సారా క్రయ విక్రయ దారులను 6 మందిని మహానంది మండల తాసిల్దార్ రమాదేవి ముందు బైండోవర్ చేసినట్లు ఎక్సైజ్ సీఐ కృష్ణమూర్తి తెలిపారు. సిఐ తో పాటు ఎక్సైజ్ ఎస్సై బ్రహ్మయ్య ఇతర సిబ్బంది పాల్గొన్నట్లు తెలిపారు.

# మారని ఎయిర్ ఇండియా తీరు

- విరిగిన సీట్లో గంటన్నర ప్రయాణించా
- కేంద్రమంత్రి చౌహాన్ అసహనం

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి22:** ప్రముఖ విమానయాన సంస్థ ఎయిర్ ఇండియా తీరుపై కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ మండిపడ్డారు. టాటాల చేతికి వచ్చినా పనితీరులో మార్పు రాలేదని అన్నారు. ఇంత అద్వానంగా ఉంటుందని ఊహించలేక పోతున్నానని అన్నారు. ఇటీవల భోపాల్ నుంచి దిల్లీకి ప్రయాణించిన సందర్భం లో తనకు విరిగిపోయిన సీటు కేటాయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి చర్యలు ప్రయాణికులను మోసం చేయడమే అవుతుందని వ్యాఖ్యానించారు. ఎయిర్ ఇండియా నిర్వహణను టాటా గ్రూప్ తీసుకున్న తర్వాత ఎయిర్‌లైన్స్ సేవలు మెరుగుపడతాయని అనుకున్నానని.. కానీ అది తన అపోహేనని అర్థమయ్యిందని మంత్రి అసహనం వ్యక్తంచేశారు. విమానం ఎక్కిన వెంటనే నేను బుక్ చేసుకున్న సీటు విరిగి ఉండడంతో ఆశ్చర్యపోయాను. దీనిపై ఎయిర్‌లైన్స్ సిబ్బందిని ప్రశ్నించగా.. ఈ సమస్యను యాజమాన్యం ఆలస్యంగా గుర్తించిందని..ఈ సీటు టికెట్‌ను ప్రయాణికులకు విక్రయించకూడదని ఆదేశించిందని తెలిపారు. విమానంలో అదొక్కటే కాకుండా మరిన్ని సీట్లు కూడా సరిగా లేవని సిబ్బంది చెప్పారని కేంద్రమంత్రి సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. తోటి ప్రయాణికులు తమ సీట్లలో కూర్చోమని ఆఫర్ చేశారని అన్నారు. కానీ వారికి ఇబ్బంది కలిగించడం ఇష్టంలేక తాను అదే విరిగిపోయిన సీట్‌లోనే గంటన్నర పాటు కూర్చొని ప్రయాణించానని తెలిపారు. ప్రయాణికుల నుంచి పూర్తి ఛార్జీలు వసూలు చేసి, అసౌకర్యమైన సీట్లు కేటాయించడం ప్రయాణికులను మోసం చేసినట్లు కాదా అని మండిపడ్డారు. భవిష్యత్తులో అయినా ఎయిర్ ఇండియా యాజమాన్యం తమ ప్రయాణికులను ఇటువంటి అసౌకర్యానికి గురికాకుండా చర్యలు తీసుకుంటుందా లేదంటే వారి అవసరాన్ని సొమ్ము చేసుకోవడానికి వాడుకుంటుందా అని ప్రశ్నించారు. కేంద్రమంత్రి ట్వీట్‌పై ఎయిర్‌లైన్స్ స్పందిస్తూ.. ఆయనకు కలిగిన అసౌకర్యానికి క్షమాపణలు చెప్పింది. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు జరగకుండా తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొంది.

# మన దేశ వ్యవహారాల్లో వేలు పెడుతున్నదెవరు ?

స్వాతంత్ర్యానంతరం మనం ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నాం. ఇటీవల మళ్లీ అలాంటి కుయుక్తులు సాగుతున్నాయి. తాజాగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన వ్యాఖ్యలు ఆందోళన కలిగిస్తున్నాయి. మనదేశఅంతర్గత వ్యవహారాల్లో బైడెన్ ప్రభుత్వం జోక్యం చేసుకున్నట్లు వెల్లడయ్యింది. అదికూడా ఎన్నికల వ్యవహారంలో తలదూర్చి నిధులు కేటాయించినట్లుగా తెలుస్తోంది. ఇక్కడ ఓ విషయం గమనిస్తే..కాంగ్రెస్ నేత రాహుల్ గతంలో అమెరికాలో పర్యటించారు. ఆయన అక్కడే ఉండి మనదేశ అంతర్గత వ్యవహారాలపై అనేకం మాట్లాడారు. ఆ తరవాతే ఆదానీ గ్రూపుపై హిండెన్‌బర్గ్ నివేదిక వచ్చింది. ఇప్పుడు ట్రంప్ మరో బాంబు పేల్చారు. ఈ రెంటికీ ఏమైనా సంబంధం ఉందా అన్న అనుమానాలు కలుగుతున్నాయి. వీటిని జాగ్రత్తగా గమనిస్తే అనుమానాలు ఉన్నట్లు రాజకీయ నిపుణులు కూడా భావిస్తున్నారు. అయితే అంతర్గ వ్యవహారాల్లో దూరి దేశాన్ని అస్థిరపరచాలన్న చీప్ ట్రిక్స్ ఆడారా అన్నది మున్ముందు తేలనుంది. భారత్, అమెరికాలు ప్రపంచంలో రెండు అతి పెద్ద ప్రజాస్వామిక దేశాలు మాత్రమే కాదు, అగ్రగామి ఆర్థిక వ్యవస్థలు కూడా. ఆర్థిక సత్తాలో ప్రథమ స్థానంలో ఉన్న అమెరికా, ఐదవ స్థానంలో ఉన్న భారత్ మధ్య సన్నిహిత సంబంధాలు ఏర్పడడం ప్రపంచానికీ అత్యంత ప్రయోజనకరంగా మారనుంది. అతిపెద్ద మార్కెట్‌గా ఉన్న భారత్‌ను అమెరికా వదులుకోవడానికి సిద్దంగా లేదు. అలాగే అనేకమంది మన మేధావులు ఇప్పుడు అమెరికన్ ఐటిని శాసిస్తున్నారు. గతంలో మోదీ పర్యటనతో భారతీయ అమెరికన్లలో ఒక రకమైన ఆత్మ స్థైర్యం, బలం ఏర్పడిందనడంలో సందేహం లేదు. అమెరికా జనాభాలో ఒక శాతంగా ఉన్న భారత అమెరికన్లు ఇరు దేశాల మధ్య సంబంధాలు మరింత బలోపేతం కావాలని కోరుకుంటున్నారు. ఈ క్రమంలో కొందరు అస్థిరపరచే చర్యలు చేస్తున్నట్లుగా తెలుస్తోంది. ఇలాటి వారిపై కఠినంగా ఉండాల్సిందే. నిజానికి మనం ఏ దేశంలోనూ వేలుపెట్టే అవకాశం తెచ్చుకోం. ఇతరులు జోలికి వస్తే ఊరుకోం. ఏ దేశానికైనా పటిష్టమైన విదేశాంగ విధానం ఉండాలి. ప్రపంచ దేశాల్లో ఇదే ముఖ్యం. ఇతర దేశాలు కష్టసమయాల్లో ఉంటే ఆదుకోవాలి. అన్నార్తులను ఆదుకునే ప్రయత్నం చేయాలి. ఇరుగుపొరుగుతో ఇచ్చిపుచ్చుకునే ధోరణి ముందునుంచీ మనం పాటిస్తున్నాం. దేశ సార్వభౌమత్వాన్ని కాపాడుకుంటూనే.. సర్వస్వతంత్రంగా మనగలగేలా మన గత పాలకులు, ప్రస్తుత పాలకులు వ్యవహరిస్తున్నారు. గతంలో పాక్ మంత్రులు పలువురు ఇలాగే ప్రేలారు. తల్లిపాలు తాగి రొమ్ముగుద్దే రకంలో పాక్ ముందుంటుంది. ఇప్పుడు బంగ్లా తోడయ్యింది. బిబిసి కూడా అడపాదడపా తన కుట్రలను వెల్లడిస్తోంది. మొన్నటికి మొన్న మాజీ చీఫ్ జస్టిస్ డివై చంద్రచూడ్ ఇంటర్వ్యూలో కూడా బిబిసి అడిగిన ప్రశ్నలు దాని కుత్సిత స్వభావాన్ని బయటపెట్టాయి. ఆదానీ విషయంలో కూడా అమెరికా హిండెన్‌బర్గ్ చేసిన ఆరోపణలను గర్హించాల్సిందే. దేశంలో మనం నిలదీయాల్సిన సమస్యల్లో విదేశీయులను తలదూర్చేలా చేయడం వల్ల అంతర్జాతీయంగా మనపరువును మనమే పోగొట్టుకున్న వారం అవుతాం. నిజానికిమోదీ హయాంలో ప్రపంచ దేశాల్లో భారత్‌కు లభించినంత గుర్తింపు మరే ప్రధానమంత్రి హయాంలో లభించలేదన్న విషయం ఎవరైనా గుర్తించాల్సిందే. కరోనా సమయంలో అనేక పేద దేశాలకు ఉచితంగా వ్యాక్సిన సరఫరా చేసి వారికి అండగా నిలిచారు. అలాగే టర్కీ, సిరియా భూకంప బాధితులకుఅండగా నిలిచిన మన బృందాలు సహాయక చర్యల్లో పాల్గొన్నాయి. గత పదేళ్లలో మోదీ ప్రపంచంలోని దాదాపు అన్ని దేశాలలోనూ పర్యటించి భారత్‌కు అంతర్జాతీయంగా అనితరసాధ్యమైన గుర్తింపు తీసుకుని వచ్చారు. ఏదేశమేగినా మోడీ గురంచి చర్చించుకునేలా చేశారు. విదేశాగ విధానంలో మోడీ కొత్త ఒరవడిని సృష్టించారు. అగ్రరాజ్యాలైన అమెరికా, రష్యాలతోపాటు చైనాతో కూడా సత్సంబధాలు నెలకొల్పడంలో మోదీ విజయం సాధించారు. చిన్నిచిన దేశాలకు ఆపన్నహస్తం అందించడం ద్వారా భారత్ వారికి అండగా నిలుస్తుందన్న భరోసా ఇచ్చారు. భారతదేశంలో విచ్ఛిన్నకర శక్తులను ఏరివేయడం, కశ్మీర్‌లో పాక్ ఉగ్రవాదానికి కళ్లెం వేయడం వెనుక ప్రపంచ దేశాల అండదండలున్నాయని,మోదీ వివిధ దేశాధినేతలతో ఏర్పర్చుకున్న సత్సంబంధాల వల్లే ఇవాళ మనకు అంతర్జాతీయ మద్దతు లభిస్తున్నదని విదేశీ వ్యవహారా లను పరిశీలించే వారెవరికైనా అర్థమవుతుంది. పాక్‌ను ఉగ్రవాద దేశంగా ప్రకటించడం, ఇస్లామిక్ దేశాలు కూడా ఆ దేశానికి మద్దతు నీయకపోవడం, అంతర్జాతీయంగా పాకిస్థాన్ ఏకాకి కావడం మొదలైన పరిణా మాలు భారత్‌కు అంతర్జాతీయంగా ఉన్న పట్టును సూచిస్తున్నాయి. ముఖ్యంగా అమెరికా అండదండలు బలంగా లభించాయని స్పష్టమవుతోంది. ప్రపంచంలో మోడీ సమర్థ నేతగా ఎదగడం వల్లనే అనేక దేశాలు ఇప్పుడు భారత్‌వైపు చూస్తున్నాయి. ఈ రకమైన మద్దతు ద్వారా మనదేశ ప్రతిభ విస్తరించడమే గాకుండా ప్రపంచంలో మనకు పెద్దన్న పాత్రను కట్టబెడుతున్నాయి. ప్రధానంగా ఇస్లామిక్ టెర్రరిజంపై పోరాడుతున్న దేశంగా భారత్‌తో కలసి అనేక దేశాలు ముందుకు వస్తున్నాయి. అందులో అమెరికా కూడా ఉంది. అందుకే అమెరికాలో మోదీ పర్యటించినప్పుడల్లా ప్రపంచం ఆసక్తిగా చూస్తోంది. ఇరు దేశాల్లో గతంలో ఎన్నడూ లేనంత చెలిమి నెలకొంది. ముఖ్యంగా మోదీ ప్రధానమంత్రి అయిన తర్వాత భారత్ – అమెరికాల మధ్య సాన్నిహిత్యం మరింత పెరిగింది. భారత్, అమెరికా ప్రభుత్వాధినేతల మధ్య ఎన్నడూ లేని రీతిలో దృఢంగా వున్నాయి.ఉగ్రవాదం,ఆర్థిక అసమానతలు, రక్షణ సహకారం,ఇంటెలిజెన్స్ సమాచార పంపిణీ, పర్యావరణం, సైబర్ నేరాలు, ఇంధన భద్రత, కమ్యూనికేషన్ విప్లవం, వర్తక సంబంధాలు, పెట్టుబడులు, మార్కెట్ విస్తరణ, ఉపాధి కల్పన వంటి అనేక విషయాలపై అమెరికా భారత్‌లు ఒక స్పష్టమైన అవగాహనతో ఉన్నాయి. ఉగ్రవాదాన్ని కలిసికట్టుగా నిర్మూలించడం ఎంత ముఖ్యమో, ప్రపంచ మార్కెట్‌లో చైనా దూకుడు తగ్గించడం కూడా అంతే ముఖ్యమని ఇరు దేశాలు భావిస్తున్నాయి. అమెరికా,చైనా దేశాల మధ్య పెరుగుతున్న స్పర్థలు, వాణిజ్య పోటీ భారత్‌కు ఎంతో ఉపకరిస్తుందనడంలో సందేహం లేదు. అంతేకాక అమెరికా టెక్నాలజీ సంస్థలకు భారత్‌లో లభిస్తున్న అతి పెద్ద వినియోగ మార్కెట్, బహిరంగ డేటా వరప్రదాయినిగా కనిపిస్తోంది. టెక్నాలజీ రంగంలో వస్తున్న మార్పులను వినియోగించుకోకపోతే ఆర్థికాభివృద్ధి సాధ్యం కాదని అందరికీ తెలుసు. ఈ క్రమంలో ఎలాంటి సవాళ్లనయినా తిప్పికొట్టగలగాలి.

# గ్రామాల్లో కోతుల బెడద.. నగరాల్లో కుక్కల బాధ



- పిల్లలు,మహిళలు, వృద్దులు స్వేచ్ఛగా వెళ్లలేని పరిస్థితి
- చర్యలు తీసుకోవడంలో అధికారుల విఫలం

**హైదరాబాద్,ఫిబ్రవరి22:** గ్రామాల్లో కోతుల బెడద తీవ్రంగా ఉంది. పంటలను నాశనం చేస్తున్నాయి. ప్రజలమీద పడి రక్కుతున్నాయి. గ్రామాల్లో ప్రజలు తమ ఇంటిని ఓ జైలులాగా గ్రిల్స్‌తో నిర్మించుకుంటున్నారు. స్థానిక ఎన్నికల మడావిడిలో ఇప్పుడు చాలామంది కోతుల సమస్యను తెరపైకి తెస్తున్నారు. కోతుల నిర్మూలనకు ఏం చేస్తారో చెప్పాలని అడుగుతున్నారు. అయితే అటవీ అధికారులు మాత్రం ఇన్నేళ్లయినా కోతులను తరలించే చర్యలు చేపట్టలేదు. గతంలో కెసిఆర్ సిఎంగా ఉన్న సమయంలో కోతులు వాపస్ పోవాలని నినాదం ఇచ్చారు. ఆయన పోయారు తప్ప, కోతులు మాత్రం అక్కడే ఉన్నాయి. పాలకుల్లో చిత్తశుద్ధి లేదనడానికి ఇదే నిదర్శనం. అలాగే రేవంత్ సర్కార్ కూడా పెద్దగా పట్టించుకోవడం లేదు. అటవీశాఖ మంత్రి కొండా సురేఖ ఏనాడూ ఈ సమస్యపై కనీస విచారణ కూడా చేయలేదు. ఏదైనా ఘటన జరిగినప్పుడు హడావిడి చేయడం..తరవాత మిన్న కుండడం ప్రభుత్వాలకు పరిపాటిగా మారింది. అగ్నిప్రమాదాలు, బస్సుల ప్రమాదాలు, రోడ్డు ప్రమాదాలు, కాలువల్లో కొట్టుకు పోవడం, వీధికుక్కల బారిన పడడం వంటి అనకానేక ప్రమాదాల సందర్భంగా జరుగుతున్న తీరు ఇందుకు నిదర్శనంగా చూడాలి. ప్రమాదాలు జరగ్గానే కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పడం, మళ్లీ మరచి పోవడం..జరుగుతోంది. యథారాజా తథా ప్రజ అన్న చందంగా అధికారుల తీరు ఉంటోంది. అధికారులు అప్పటికప్పుడు హడావిడి చేయడం తప్ప మరోటి కానరావడం లేదు. ఎపిలో గ్యాస్ లీక్ ప్రమాదాలు కూడా ఈ కోవలోకే వస్తాయి. ఈ క్రమంలో హైదరాబాద్ నగరంలో కుక్కల గుంపులు అనేకమందిని బలి తీసుకున్నాయి. ఉదయం ఒంటరిగా వెళ్లలేని పరస్థితి ఉంది. నగరంలో దాదాపు 4 లక్షల 61 వేల కుక్కలు ఉన్నాయని అధికారిక లెక్కలు చెబుతున్నాయి. అయితే వీటికి తోడు పెంచుకుంటున్న కుక్కలు కూడా మరో ఐదు లక్షలు ఒక్క గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోనే ఉంటాయని తెలుస్తోంది. ఇందులో జర్మన్ షెఫర్డ్, డాబర్మెన్ లాంటిలాంటి భయంకరమైన కుక్కలు కూడా ఉన్నాయి. ఈ కుక్కలన్నీ వీధుల్లో తిరుగుతూ.. సామాన్య ప్రజలకు భయ భ్రాంతులను కలిగిస్తున్నాయి. అలాగే కుక్కల దాడితో ప్రమాదాలు జరుగతున్న ఘటనలు కూడా ఉన్నాయి. అధికారులు చేస్తున్న ఖర్చు వల్ల ప్రభుత్వ ఖాజానా గుల్ల అవుతోందే తప్ప లక్ష్యం నెరవేరడం లేదని హైదరాబాద్ డెవలప్‌మెంట్ కమిటీ ఛైర్మన్ కె. కాశీనాథ్ గతంలో అనేకమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకుని వచ్చారు. కుక్కలు పరుగెత్తుకుని వస్తున్న సందర్భాల్లో టూవీలర్‌పై పోతూ కిందపడి దెబ్బలు తాకిన వారు, ప్రమాదాలకు గురయిన వారు అనేకులు ఉన్నారు. అలాగే నడకదారిలో ఇవి అడ్డగించి కరుస్తున్న కేసులు అనేకం ఉన్నాయన్నారు. పిల్లలు వీధుల్లో లేదా పార్కుల్లో స్వేచ్ఛగా ఆడుకునే పరిస్థితి నగరంలో లేదు. మహిళలు, వృద్దులు ధైర్యంగా రోడ్డుపై అడుగు పెట్టకుండా కుక్కలు అడ్డుకుంటు న్నాయి. ఇకపోతే వీధికుక్కలకు తోడు పెంచుకుంటున్న కుక్కలు కూడా రోడ్లపైనే మలమూత్రాలు పోయడం వల్ల వీధులు ఖరాబు అవుతున్నాయని, వాటిని క్లీన్ చేయడం పారిశుధ్య సిబ్బందికి కూడా సమస్యగా ఉంది. కుక్కల పెంపకందారులు నిబంధనలు పాటించకుండా రోడ్లపైనే వాటిని మలమూత్రాలకు వదిలేస్తున్నారు. పెట్ డాగ్స్‌కు లైసెన్స్ తప్పనిసరి చేసి,నిబంధనల మేరకు పెంచుతున్నారా లేదా అన్నది కూడా చూడాల్సి ఉంది. కుక్కల కోసం నగర శివార్లలో సషెల్టర్లు ఏర్పాటు చేసి, స్టెరిలైజ్ చేయడం వల్ల మంచి ఫలితాలతో పాటు డాగ్ లవర్స్‌కు కూడా వాటిని రక్షించుకునే అవకాశం ఉంటుంది. నగరంలో ఉన్న వీధికుక్కల్లో 75 శాతం కుక్కలు అంటే 3 లక్షల20 వేల కుక్కలకు స్టేరిలైజేషన్ పూర్తి చేశామని బల్దియా వెటర్నరీ ఆఫీసర్లు చెబుతున్నారు. నగరంలో వీధి కుక్కలు, కోతుల సమస్యను పరిష్కరిం చేందుకు తోణ చర్యలు తీసుకోవాల్సి ఉంది. గతంలో కుక్క కరిచి ఓ బాలుడు చనిపోతే.. ఆ కుటుంబానికి నష్ట పరిహారం ఇవ్వకుండా ప్రభుత్వం కేవలం సారీ చెప్పి చేతులు దులుపుకుందని పీసీసీ చీఫ్‌గా ఉన్న రేవంత్ రెడ్డి ఆనాడు ఆరోపించారు. కనీస సానుభూతి చూపని రాక్షస ప్రభుత్వం ఇది అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కానీ ఇప్పుడు కనీస చర్యలకు ఆయన కూడా ఉపక్రమించడం లేదు.



# మళ్లీ హిందీ వ్యతిరేక ఉద్యమం తప్పదా?

కేంద్ర ప్రభుత్వం బలవంతంగా త్రిభాషా సూత్రం కింద హిందీ భాషను అమలులోకి తీసుకురావాలన్న ప్రయత్నాలను దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ముఖ్యంగా తమిళనాడులో అమలు చేయడానికి ప్రయత్నించడాన్ని మొదటినుంచి ఆ రాష్ట్రం వ్యతిరేకిస్తున్న చరిత్ర ఉంది. హిందీ వ్యతిరేక ఉద్యమాల్లో ఎందరో ప్రాణాలు కోల్పోయారు. కొన్ని వేలమంది అరెస్టు అయ్యారు. ఇప్పుడు మళ్లీ ఈ వివాదం తెరపైకి వచ్చింది. హిందీని అంగీకరించే రాష్ట్రాలు తమ మాతృభాషను కోల్పోతాయని, అవసరమైతే తమ రాష్ట్రం భాషా యుద్ధానికి సిద్ధంగా ఉందని తమిళనాడు డిఎంకె ప్రభుత్వం స్పష్టం చేయడం కేంద్రానికి, రాష్ట్రానికి మధ్య వివాదం రాజుకుంటోంది. జాతీయ విద్యా విధానాన్ని పూర్తిగా స్వీకరించకపోతే, ప్రస్తుతం అమలవుతున్న సమగ్ర శిక్ష అభియాన్ (ఎస్ఎస్ఎ) కింద రాష్ట్రానికి దాదాపు రూ. 2400 కోట్ల నిధులు కేటాయించడం కుదరదని కేంద్ర విద్యామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తెగేసి చెప్పడం మళ్లీ హిందీ వ్యతిరేక ఉద్యమానికి సన్నాహాలు ప్రారంభమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి.దీనిపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్, ఉపముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ తీవ్రంగా స్పందించి కేంద్ర ప్రభుత్వానికి ఘాటుగా సమాధానం ఇచ్చారు.ఇది మీ సొంతడబ్బు కాదని, పన్నుల వికేంద్రీకరణనుండి తమ రాష్ట్రానికి రావలసిన డబ్బు వాటా మాత్రమే డిమాండ్ చేస్తున్నామని ఎత్తిచూపారు. కేంద్రంలో బిజెపి నేతృత్వంలోని ప్రభుత్వాన్ని ఉద్దేశిస్తూ మీరు (బిజెపి) మమ్మల్ని బెదిరించాలని అనుకుంటే అది తమిళనాడులో ఎప్పటికీ జరగదు” అని చెన్నైలో డిఎంకె సారథ్యంలో జరిగిన నిరసన ర్యాలీలో స్టాలిన్ హెచ్చరించారు. ఇది ద్రావిడ భూమి, పెరియార్ భూమి%ొ% అని బిజెపికి గుర్తు చేస్తూ.. గతసారి మీరు తమిళ ప్రజల హక్కులను హరించడానికి ప్రయత్నించినప్పుడు వారు ‘గోబ్యాక్ మోడీ’ అని ఉద్యమించారు. మీరు మళ్లీ ప్రయత్నిస్తే ఈసారి ‘గో అవుట్ మోడీ’ అన్న నిరసనలతో మిమ్మల్ని వెనక్కు పంపడానికి భారీ ఎత్తున ఆందోళన లేవడం తథ్యం’ అని హెచ్చరించారు. ఉదయనిధి స్టాలిన్ హిందీని అంగీకరించడంపై ఎదురయ్యే అనర్థాలను తెలియజేస్తూ అనేక రాష్ట్రాలు తమ మాతృభాషలను కోల్పోతున్నాయని ఉదాహరణగా భోజ్‌పురి, బీహార్, హర్యానీ భాషలు హిందీ చొరబాటుతో దాదాపు అంతరించాయని వివరించారు.





# సోఫీ ఖాన్‌తో ధావన్ చెట్టా పట్టాల్

భారత మాజీ ఓపెనర్ శిఖర్ ధావన్ తాజాగా మిస్టరీ విమెన్ తో తారాస పడ్డాడు. ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీకి బ్రాండ్ అంబాసిడర్ గా వ్యవహరిస్తున్న ధావన్.. తాజాగా భారత్, బంగ్లాదేశ్ తో మ్యాచ్ కు హాజరయ్యాడు. భారత ప్లేయర్లను కలిసి, పేరుపేరునా పలకరించి ఉత్సాహంగా గడిపాడు. అనంతరం వీఐపీ బాక్స్ నుంచి మ్యాచ్ ను వీక్షించాడు. అయితే అతనితోపాటు విదేశీ యువతి ఉండటంపై చాలా గుసగుసలు వినిపిస్తున్నాయి. గతంలోనే ఆమెతో కలిసి చాలాసార్లు ధావన్ కనిపించాడని తెలుస్తోంది.ఐర్లాండ్ కు చెందిన సోఫీ ఖాన్ ఆమె పేరని తెలుస్తోంది. అయితే వీరిద్దరి రిలేషన్ పై మాత్రం ఇప్పటివరకు ఎలాంటి అప్డేట్ లేదు. 39 ఏళ్ల ధావన్ కు ఇప్పటికే పెళ్లై, విడాకులయ్యాయి. ఆస్ట్రేలియాకు చెందిన ఆయేషా ముఖర్జీని పెళ్లాడగా, ఈ జంటకు జోరావర్ అనే బాలుడున్నాడు. అయితే ధావన్ కంటే పదేళ్లు పెద్దదైన ఆయేషాకిది రెండో వివాహం కావడం విశేషం. మొదటి భర్తతో ఆమెకు ఇద్దరు కూతుర్లున్నారు. విడాకుల అనంతరం తన కొడుకుని కలవలేకపోతున్నట్లు సోషల్ మీడియాలో చాలాసార్లు ధావన్ అసంతృప్తి వ్యక్తం చేశాడు. తాజాగా సోఫీతో బహిరంగంగా చెట్టాపట్టాలు వేసుకోవడంపై సోషల్ మీడియాలో అభిమానులు నానా రకాలుగా పోస్టులు చేస్తున్నారు. ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీని మూడోసారి సాధించాలని భావించిన భారత్ కు ఆదిలోనే ఎదురుదెబ్బ తాకింది. స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా గాయం కారణంగా టోర్నీ మొత్తానికి దూరమయ్యాడు. అతడు లేని లోటు పూరించలేనదని, ప్రపంచంలోనే అత్యుత్తమ బౌలర్ బుమ్రా అని ధావన్ కొనియాడాడు. అతను దూరం కావడంతో భారత విజయవకాశాలపై గండి పడినట్లు వ్యాఖ్యానించాడు. అయితే బుమ్రా దూరమైన వేళ, యువ పేసర్లు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని సూచించాడు. వెటరన్ పేసర్ మహ్మద్ షమీకి తోడుగా హర్షిత్ రాణా, అర్షదీప్ సింగ్ లను టీమిండియా కోసం ఎంపిక చేసిన సంగతి తెలిసిందే. ఇంగ్లాండ్ తో తొలి వారంలో జరిగిన వన్డే సిరీస్ లో అరంగేట్రం చేసిన హర్షిత్ సత్తా చాటిన సంగతి తెలిసిందే. దీంతో ఏకంగా అతడిని మెగాటోర్నీకి ఎంపిక చేశారు. బంగ్లాదేశ్ తో జరిగిన మ్యాచ్ ద్వారా తొలి ఐసీసీ టోర్నీ ఆడిన హర్షిత్ .. మూడు వికెట్లతో సత్తా చాటాడు. హర్షిత్ లోని అగ్రెసివ్ నెస్ తనకు బాగా నచ్చిందని, తనో వికెట్ టేకింగ్ బౌలరని కొనియాడాడు. ఇంగ్లాండ్ సిరీస్ లో నిరూపించుకుని జట్టులోకి వచ్చిన అతడు, అదరగొడుతున్నాడని వ్యాఖ్యానించాడు. ఈ టోర్నీలో తను సత్తా చాటిన భారత్ కు ఒక ఎక్స్ ఫ్యాక్టర్ రూపంలో తను ఉపయోగపడగలడని వ్యాఖ్యానించాడు. ఇక మెగా టోర్నీలో బంగ్లాదేశ్ తో తొలి మ్యాచ్ ఆడిన ఇండియా.. ఆరు వికెట్లతో ఘన విజయం సాధించింది. రెండో మ్యాచ్ లో భాగంగా చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్ తో ఆదివారం దుబాయ్ వేదికగా లీగ్ మ్యాచ్ ఆడనుంది. ఇక తొలి మ్యాచ్ లో న్యూజిలాండ్ చేతిలో చిత్తుగా ఓడిన పాక్.. ఒత్తిడిలో ఉంది. భారత్ చేతిలోనూ ఓడితే టోర్నీ నుంచి నిష్క్రమిస్తుంది.

# నేడు పాకిస్తాన్‌తో భారత్ మ్యాచ్

- ఛాంపియన్స్ ట్రోఫీలో పాక్ దే పైచేయి
- దుబాయ్ వేదికల్లో టీమిండియాకు అద్భుత రికార్డు
- బంగ్లాపై గెలుపుతో ఊపులో భారత్

భారత్-పాకిస్తాన్ మ్యాచ్ నేడు దుబాయ్‌లో జరగనుంది. భారత్ బంగ్లాదేశ్‌పై గెలిచి మంచి ఊపులో ఉంది. పాక్‌పై భారత్ రికార్డు బలంగా ఉన్నా, ఛాంపియన్స్ ట్రోఫీలో పాక్ పైచేయి. . నిజానికి టోర్నమెంట్ కంటే కూడా పాకిస్తాన్‌తో జరిగే మ్యాచ్‌పైనే భారత్ క్రికెట్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. టోర్నీ అంతా ఒకెత్తు అయితే.. దాయది దేశం పాకిస్తాన్‌తో భారత్ తలపడనున్న మ్యాచ్ మరో ఎత్తు. దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో పాకిస్తాన్‌తో భారత్ తలపడనుంది. ఇక, ఇండియా-పాకిస్తాన్ మ్యాచ్ కోసం ఆన్‌లైన్‌లో టిక్కెట్లను సేల్‌కి పెడితే.. నిమిషాల్లో ఖతమయ్యాయి. బుకింగ్ వెయిటింగ్ టైమ్ గంటకు పైన ఉందంటేనే అర్థం చేసుకోవచ్చు, ఈ మ్యాచ్ కోసం అభిమానులు ఏ రేంజ్‌లో ఎదురుచూస్తున్నారని. ప్రస్తుతం రెండు టీమ్స్‌లో భారత్ బలంగా కనిపించినా.. ఛాంపియన్స్ ట్రోఫీలో మాత్రం పాకిస్థాన్ టీమ్‌దే పైచేయి ఉంది. ఈ టోర్నమెంట్‌లో రెండు జట్ల మధ్య జరిగిన ఐదు మ్యాచుల్లో పాక్ మూడు మ్యాచుల్లో గెలుపొందింది. ఇందులో 2017 ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌లో భారత్‌పై పాక్ విజయం సాధించింది. మొత్తంగా భారత్-పాక్ మధ్య మొత్తం 134 మ్యాచులు జరిగాయి. వీటిలో భారత్ 56 మ్యాచులు గెలుపొందగా.. పాక్ 73 మ్యాచుల్లో విజయం సాధించింది. ఐదు మ్యాచుల్లో రిజల్ట్ తేలలేదు. ఐతే, ఛాంపియన్స్ ట్రోఫీ 2025 మొదటి మ్యాచ్‌లో పాక్ పేలవ ప్రదర్శన కనబర్చింది. న్యూజిలాండ్ నిర్దేశించిన 320 టార్గెట్‌ను పాక్ చేదించలేకపోయింది. కేవలం 260 పరుగులకే ఆలౌటైంది. దీంతో పాక్ పెర్ఫామెన్స్‌పై తీవ్ర విమర్శలు వచ్చాయి. దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియంలో టీమిండియాకు మంచి రికార్డు ఉంది. ఇక్కడ ఆడిన 15 మ్యాచుల్లో పది మ్యాచులు భారత్ గెలుపొందింది. ఐతే.. వన్డేల్లో ఆరుసార్లు తలపడగా.. ఇందులో ఐదు మ్యాచుల్లో భారత్ విజయం సాధించింది. ఒకమ్యాచ్ టైగా ముగిసింది. అంటే దుబాయ్ వేదికగా జరిగిన వన్డేల్లో టీమిండియాకు అద్భుత రికార్డు ఉంది. మరోవైపు భారత్ తమ తొలి మ్యాచ్ బంగ్లాదేశ్‌తో ఆడింది. భారత్ బౌలర్ల ధాటికి బంగ్లా కేవలం 228 పరుగులకే ఆలౌటైంది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన భారత్.. మరో నాలుగు ఓవర్లు మిగిలి ఉండగానే టార్గెట్‌ను ఫినిష్ చేసింది. దీంతో ఆడిన ఫస్ట్ మ్యాచ్ గెలిచి.. టోర్నీని మంచి పాజిటివ్ వైబ్‌తో ప్రారంభించింది టీమిండియా.బంగ్లాపై ఆడిన టీమ్‌తోనే పాక్‌పై కూడా బరిలోకి దిగే అవకాశం ఉంది. ఐతే, కుల్దీప్ యాదవ్‌కి బదులుగా వరుణ్ చక్రవర్తిని తీసుకుంటారనే అంచనాలు ఉన్నాయి. బంగ్లాపై మ్యాచ్‌లో కుల్దీప్ ఒక్క వికెట్ కూడా తీయలేదు. అంతేకాకుండా.. పరుగులు కూడా బాగానే ఇచ్చాడు. ఈ నేపథ్యంలో మంచి ఫామ్‌లో ఉన్న వరుణ్‌ను జట్టులోకి తీసుకుంటారని తెలుస్తోంది. రెండు వారాలపాటు సాగే ఈ ఛాంపియన్స్ ట్రోఫీ పాకిస్తాన్, %ఖూజు%లో హైబ్రిడ్ మోడల్‌లో నిర్వహిస్తారు. ఈ టోర్నీలో 8 జట్లు పాల్గొననున్నాయి. 19 రోజుల పాటు 15 మ్యాచ్‌లు ఆడతాయి. గ్రూప్ %గూ%లో బంగ్లాదేశ్, భారత్, పాకిస్తాన్, న్యూజిలాండ్ ఉన్నాయి. గ్రూప్ %దీ%లో ఆఫ్ఘనిస్తాన్, ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా టీమ్స్ ఉన్నాయి.



# ఆర్సీబీ వరుస విజయాలకు చెక్



- ముంబై ఇండియన్స్ ఉత్కంఠ భరిత విజయం

డబ్ల్యూపీఎల్ లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) వరుస విజయాలకు బ్రేక్ పడింది. ఒక్కరోజు విరామం తర్వాత శుక్రవారం ప్రారంభమైన లీగ్ మ్యాచ్ లో ఆర్సీబీపై 4 వికెట్లతో ముంబై ఇండియన్స్ ఉత్కంఠ భరిత విజయం సాధించింది. బెంగళూరులో జరిగిన ఈ మ్యాచ్ లో టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన ఆర్సీబీ నిర్ణీత 20 ఓవర్లలో ఏడు వికెట్లకు 167 పరుగులు చేసింది. ఎలీసా పెర్రీ విధ్వంసకర ఫిఫ్టీ (43 బంతుల్లో 81, 11 ఫోర్లు, 2 సిక్సర్లు)తో సత్తా చాటింది. అమన్ జ్యోత్ కౌర్ ఆల్ రౌండ్ షో (34 నాటౌట్, 3-22)తో సత్తా చాటడంతో టార్గెట్ ను 19.5 ఓవర్లలో ఆరు వికెట్లకు 170 పరుగులు చేసి పూర్తి చేసింది. బౌలర్లలో జార్జియా వారెహమ్ మూడు వికెట్లతో సత్తా చాటింది. ఆల్ రౌండర్ గా రెండు విభాగాల్లో రాణించిన అమన్ జ్యోత్ కు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు దక్కింది. శనివారం మ్యాచ్ లో ఢిల్లీ క్యాపిటల్స్ తో యూపీ వారియర్జ్ తలపడతారు. బ్యాటింగ్ ఫస్ట్ చేసిన ఆర్సీబీకీ మంచి ఆరంభం దక్కలేదు. 48 పరుగులకే ఓపెనర్లు స్మృతి మంధాన , డాని వ్యాట్ వికెట్లను కోల్పోయింది. ఈ దశలో పించ్ హిట్టర్ గా బరిలోకి దిగిన పెర్రీ.. ఆద్యంతం బౌండరీలతో ఆకట్టుకుంది. 11 ఫోర్లు, 2 సిక్సర్లతో ప్రత్యర్థి బౌలర్లను ఓ ఆటాడుకుంది. దీంతో 30 బంతుల్లోనే ఫిఫ్టీ పూర్తి చేసుకుంది. పెర్రీతో పాటు రిచా ఘోష్ (28) ఫర్వాలేదనిపించగా, మిగతా బ్యాటర్లు అంతా సింగిల్ డిజిట్ స్కోరుకే పరిమితమయ్యారు. తాను ఉన్నంత వరకు స్కోరు బోర్డును పరుగులెత్తించిన పెర్రీ.. ఇన్నింగ్స్ ఆఖరి ఓవర్ ఐదో బంతికి ఔటయ్యింది. బౌలర్లలో షబ్నిం ఇస్మయిల్, నాట్ స్కివర్ బ్రంట్, హీలీ మాథ్యూస్, సంస్కృతి గుప్తా తలో వికెట్ సాధించారు. కీలకమైన మ్యాచ్ లో ముంబై కెప్టెన్ హర్మన్ ప్రీత్ సింగ్ (38 బంతుల్లో 50, 8 ఫోర్లు, 1 సిక్సర్) రాణించింది. ఓపెనర్లు యస్తిక భాటిక, హీలీ మథ్యూస్ విఫలమైనా బ్రంట్ (21 బంతుల్లో 42, 9 ఫోర్లు) తో కలిసి జట్టును నడిపించింది. ఆరంభంలో యాంకర్ రోల్ పోషించిన హర్మన్.. స్ట్రైక్ ఎక్కువగా బ్రంట్ కి ఇచ్చింది. దీంతో బ్రంట్ వేగంగా ఆడి బౌలర్లపై ఒత్తిడి పెంచింది. తను ఔటయ్యాక గేర్ మార్చి 36 బంతుల్లో ఫిఫ్టీ పూర్తి చేసుకుంది. అయితే టార్గెట్ కు సమీపంచిన దశలో కీపర్ క్యాచ్ ఇచ్చి అనూహ్యంగా హర్మన్ ఔటయ్యింది. ఈ దశలో అమన్ జ్యోత్ చివరికంటా నిలిచి జట్టును విజయ తీరాలకు చేర్చింది. స్లో ఓవర్ రేట్ కారణంగా చివరి ఓవర్లో ఒక ఫీల్డర్ సర్కిల్ లోపలే ఉండటం కూడా ముంబైకి కలిసొచ్చింది. బౌలర్లలో కిమ్ గార్త్ కు రెండు, ఏక్తా బిస్త్ కు ఒక వికెట్ లభించింది.



# కెప్టెన్ రోహిత్ శర్మపై భారీ అంచనాలు

- క్రీజులో కుదురుకుంటే ఈజీగా సెంచరీ
- రోహిత్‌పై మాజీ క్రికెటర్ యువరాజ్ సింగ్? కామెంట్స్

2025 ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్- పాకిస్థాన్ మ్యాచ్ కోసం క్రికెట్ అభిమానులు ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. ఆదివారం జరగనున్న ఈ మ్యాచ్?కు దుబాయ్ వేదిక కానుంది. అయితే ఈ మ్యాచ్? నేపథ్యంలో కెప్టెన్? రోహిత్ శర్మపై భారీ అంచనాలు ఉన్నాయి. ఇటీవల ఇంగ్లాండ్?తో సిరీస్?లో ఫామ్?లోకి వచ్చిన హిట్?మ్యాన్ బంగ్లాదేశ్?తో మ్యాచ్?లో దూకుడుగా ఆడి ఆకట్టుకున్నాడు. దీంతో రోహిత్?పై మాజీ క్రికెటర్ యువరాజ్ సింగ్? ఇంట్రెస్టింగ్ స్టేట్?మెంట్ ఇచ్చాడు. రోహిత్ తన ఫామ్?ను కొనసాగించాలని, అతడు క్రీజులో కుదురుకుంటే ఈజీగా సెంచరీ బాదేయగలడని అన్నాడు.'రోహిత్ శర్మ తన ఫామ్‌ను కొనసాగిస్తే కేవలం 60 బంతుల్లోనే సెంచరీ బాదేస్తాడు. అతడి ఆటతీరు అలా ఉంటుంది. ఒక్కసారి క్రీజులో కుదురుకున్నాడంటే అంతే ఇక. కేవలం ఫోర్లు, సిక్స్‌లతోనే పరుగుల వరద పారిస్తాడు. షార్ట్ పిచ్ బంతులను ఆడటంలో అతడు అత్యుత్తమం. అలాగే 145-150 కి.మీ. వేగంతో వచ్చే బంతిని కూడా ఈజీగా ఆడేస్తాడు. చాలా తేలికగా హుక్ చేసి బౌండరీగా మారుస్తాడు. ఒంటిచేత్తో మ్యాచ్‌ను గెలిపించే ప్లేయర్. రోహిత్?తోపాటు విరాట్ కోహ్లికి ఫామ్‌తో సంబంధమే లేదు. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో మరీ ముఖ్యంగా వన్డేల్లో వారిద్దరూ మ్యాచ్ విన్నర్లు. రోహిత్ ఇబ్బంది పడుతూనే పరుగులు చేస్తున్నాడు. అదే కాస్త కుదురుకుంటే ప్రత్యర్థికి మరింత ప్రమాదమే' అని యువీ పేర్కొన్నాడు. 'ప్రస్తుత టీమ్‌ఇండియాలో ప్రతి ఆటగాడు అద్భుతమైన ప్లేయర్ అని అనడంలో అనుమానమే లేదు. ముఖ్యంగా విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. జట్టు విజయాల్లో గత రెండు దశాబ్దాలుగా ప్రభావం చూపిస్తున్నారు. ఒకవేళ వాళ్లిద్దరు త్వరగా ఔటయ్యారంటే టీమ్‌ఇండియా డ్రెస్సింగ్ రూమ్‌లో ఆందోళన పరిస్థితి ఉంటుంది. అలా అని మిగతా ఆటగాళ్లు సరిగ్గా ఆడరని కాదు"పాకిస్థాన్ బ్యాటర్ బాబర్ అజామ్ పెవిలియన్ చేరినా, మా జట్టులోనూ ఇలాంటి పరిస్థితే ఉంటుంది. ప్రత్యర్థి బౌలర్లకు అప్పుడు మరింత ఉత్సాహం వస్తుంది. రోహిత్, విరాట్‌ను వీలైనంత తొందరగా ఔట్ చేయగలిగితేనే పాక్‌కు అడ్వాంటేజ్' అని పాకిస్థాన్ మాజీ కెప్టెన్ ఇంజమామ్ ఉల్ హక్ వ్యాఖ్యానించాడు.

# బెన్ డకెట్ కళ్లు చెదిరే సెంచరీ

- ఆస్ట్రేలియా ముందు 352 పరుగుల లక్ష్యం

ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా ఆస్ట్రేలియాతో జరుగుతోన్న మ్యాచ్ లో ఇంగ్లాండ్ అదిరే దూకుడు ప్రదర్శన చేసింది. బెన్ డకెట్ (143 బంతుల్లో 17 ఫోర్లు, 3 సిక్స్ ల సాయంతో 165) సెంచరీ తోడవ్వడంతో ఆస్ట్రేలియా ముందు ఏకంగా 352 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. బెన్ డకెట్ తో పాటు జో రూట్ (78 బంతుల్లో 4 ఫోర్ల సాయంతో 68 పరుగులు) కూడా మంచిగా రాణించి అర్ధ శతకంతో మెరిశాడు. చివర్లో లియామ్ లివింగ్ స్టోన్(14), జోఫ్రా ఆర్చర్ (21) పర్వాలేదనిపించారు. మిగతా బ్యాటర్లు విఫలమయ్యారు. ఆస్ట్రేలియా బౌలర్లలో బెన్ ద్వార్ షూయిస్ 3 వికెట్లు పడగొట్టగా.. అడం జంపా, మార్నస్ లబుషేన్ తలో రెండు వికెట్లు తీశారు. గ్లెన్ మ్యాక్స్ వెల్ ఓ వికెట్ దక్కించుకున్నాడు.



# పాకిస్థాన్ గడ్డపై భారత జాతీయ గీతం!

ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో మరో రసవత్తర పోరుకు రంగం సిద్ధమైంది. ఈ టోర్నీలోని అగ్రశ్రేణి జట్లైన ఆస్ట్రేలియా-ఇంగ్లాండ్ హోరాహోరీగా తలపడుతున్నాయి. లాహోర్ లోని గడాఫీ స్టేడియం వేదికగా ఈ పోరు సాగుతోంది. ఈ మ్యాచ్ లో ఎలాగైనా గెలిచి అడుగు ముందుకు వేయాలని ఇరు జట్లు పట్టుదలతో ఉన్నాయి. అయితే ఈ మ్యాచ్ టాస్ సమయంలో ఓ చిన్న తప్పిదం జరిగింది. సాధారణంగా మైదానంలో ఆడుతోన్న మ్యాచ్ ప్లేయర్లు.. ఆట ప్రారంభానికి ముందు తమ దేశ జాతీయ గీతాన్ని ఆలపించడం సంప్రదాయం. అదే సమయంలో ఆయా దేశాల జాతీయ గీతాన్ని బ్యాక్ గ్రౌండ్ లోనూ ప్లే చేస్తుంటారు. కానీ ఆసీస్ - ఇంగ్లాండ్ మ్యాచ్ లో అనుకోకుండా భారత జాతీయ గీతాన్ని ప్లే చేసేశారు. మొదట ఇంగ్లాండ్ జాతీయ గీతాన్ని ప్లే చేయగా.. అనంతరం ఇండియన్ నేషనల్ యాంథమ్ ను ప్లే చేశారు. కానీ ఆ వెంటనే సెకన్ల వ్యవధిలో మళ్లీ ఆస్ట్రేలియా నేషనల్ యాంథమ్ ను ప్లే చేశారు. ప్రస్తుతం దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. దీంతో నెటిజన్లు పాక్ గడ్డపై భారత జాతీయ గీతం అంటూ కామెంట్లు చేస్తున్నారు. కాగా,ఈ మ్యాచ్ లో భాగంగా ముందుగా టాస్ గెలిచిన ఆస్ట్రేలియా జట్టు బౌలింగ్ ఎంచుకుంది.

# చిరంజీవి హీరోగా నాని చిత్ర నిర్మాణం

## •కోర్ట్ సినిమా అద్భుతంగా ఉంటుందని వెల్లడి




చిరంజీవి కథానాయకుడిగా నాని ఓ సినిమా నిర్మించనున్నారు. 'దసరా' ఫేం శ్రీకాంత్ ఓదెల ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ప్రస్తుతం ఆయన నానితో 'ప్యారడైజ్'సినిమా చేస్తున్నారు. ఆ సినిమా పూర్తయ్యాక చిరంజీవి సినిమా మొదలుపెట్టే అవకాశం ఉందని చాలాకాలంగా టాక్ నడుస్తోంది. తాజాగా ఈ సినిమా గురించి నిర్మాతగా నాని ఆసక్తికర అప్‌డేట్ ఇచ్చారు. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ చిత్రం వచ్చే ఏడాది చిత్రీకరణ ప్రారంభించుకోనుందని నాని స్వయంగా వెల్లడించారు. శుక్రవారం జరిగిన 'కోర్ట్' సినిమా కార్యక్రమంలో నాని మాట్లాడుతూ ఈ విషయాన్ని వెల్లడించారు. ప్రియదర్శి ప్రధాన పాత్రలో రామ్ జగదీశ్ దర్శకుడిగా నాని సమర్పణలో 'కోర్ట్' సినిమా తెరకెక్కింది. ప్రశాంతి తిపిర్నేని నిర్మాత. హర్ష్ రోషన్, శ్రీదేవి జంటగా నటించారు. మార్చి 14న ప్రేక్షకుల ముందుకు రానుందీ సినిమా. ఈ నేపథ్యంలో నాని ప్రచార కార్యక్రమాలు మొదలుపెట్టారు. శుక్రవారం హైదరాబాద్‌లో ఫస్ట్ హియరింగ్ విత్ మీడియా పేరుతో ఓ కార్యక్రమం ఏర్పాటు చేసి సినిమా విశేషాలు చెప్పుకొచ్చారు.'అందమైన ప్రేమకథ.. బలమైన డ్రామా.. గొప్ప సందేశం.. అన్నీ ఉన్న చిత్రం 'కోర్ట్: ది స్టేట్ వర్సెస్ నోబడీ'. దీని విషయంలో నేను అందరికీ ఓ మాట ఇస్తున్నా. సినిమా పూర్తయ్యే సరికి థియేటర్లలో ఉన్న ప్రతి ఒక్కరూ కచ్చితంగా లేచి నిలబడి చప్పట్లు కొడతారని నమ్ముతున్నానని అన్నారు కథానాయకుడు నాని. ఆయన సమర్పణలో ప్రియదర్శి ప్రధాన పాత్రలో నటించిన ఈ చిత్రాన్ని రామ్ జగదీశ్ తెరకెక్కించారు. హర్ష్ రోషన్, శ్రీదేవి జంటగా నటించారు. శివాజి, సాయికుమార్, హర్ష వర్ధన్, రోహిణి తదితరులు ముఖ్య పాత్రలు పోషించారు. ఈ సినిమాలో స్పృశించిన అంశం చాలా సున్నితమైనది. ఇలాంటి కథలు చెప్పేటప్పుడు చిన్న ఒత్తు, పొల్లు కూడా పక్కకు పోకూడదు. అందుకే దర్శకుడు జగదీశ్ దీనికోసం చాలా రీసెర్చ్ చేశాడు. అలాగే హర్ష – శ్రీదేవి నటన.. వాళ్ల అందమైన ప్రేమకథ అందర్నీ ఆకట్టుకుంటుంది. ఈ సినిమా పూర్తయ్యే సరికి తప్పకుండా అందరికీ పోక్సో చట్టం గురించి ఓ అవగాహన వస్తుంది. ఇది తప్పకుండా పెద్ద బ్లాక్‌బస్టర్ అవ్వాలని కోరుకుంటున్నానని అన్నారు. తెలుగు రాష్ట్రాల్లోని కొన్ని వాస్తవ సంఘటనల్ని.. దాని తాలూకూ కేసుల్ని ఆధారం చేసుకుని ఫిక్షనల్‌గా ఈ చిత్ర కథను అల్లుకున్నాం. నాని నిర్మాణంలో చేయడం వల్ల ఇది మరింత ఎక్కువ మందికి చేరువ చేసే అవకాశం దొరికింది. పోక్సో చట్టానికి సంబంధించిన ఓ సున్నిత అంశాన్ని ఈ సినిమాలో చర్చించనున్నామని అన్నారు దర్శకుడు రామ్ జగదీశ్. నటుడు ప్రియదర్శి మాట్లాడుతూ.. నాకు కోర్టు రూం డ్రామా చిత్రాలంటే చాలా ఇష్టం. ఈ కథ విన్నప్పుడు అందరికీ స్ఫూర్తినిచ్చే సినిమా అవుతుందనిపించింది. దీన్ని చూశాక తప్పకుండా న్యాయ వ్యవస్థపైనా.. న్యాయవాదులపైనా గౌరవం రెట్టింపవుతుందని నమ్ముతున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో హర్ష్ రోషన్, దీప్తి గంటా, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# ఛావాకు మోడీ ప్రశంసలు





## •సంతోషాన్ని వెల్లడించిన నటుడు విక్కీ కౌశల్

విక్కీకౌశల్ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'ఛావా' పై ప్రధాని మోదీ ప్రశంసలు కురిపించడంపై నటుడు విక్కీ కౌశల్ ఆనందం వ్యక్తంచేశారు. తమ చిత్రాన్ని ప్రశంసించిన ప్రధానికి ధన్యవాదాలు చెప్పారు. సంతోషంతో మాటలు రావడం లేదని తెలుపుతూ ఇన్‌స్టా వేదికగా పోస్ట్ పెట్టారు. ఒక చారిత్రక గౌరవం. గౌరవనీయులైన ప్రధాని నరేంద్రమోదీ ఛావాను ప్రశంసించడం, ఛత్రపతి శంభాజీ మహరాజ్ త్యాగాన్ని కీర్తించడం గర్వించదగిన గొప్ప క్షణం అని పేర్కొన్నారు. 98వ అఖిల భారత మరాఠీ సాహిత్య సమ్మేళనం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'ఛావా' చిత్రాన్ని ఉద్దేశించి మాట్లాడారు. హిందీ సినిమాతో పాటు మరాఠీ చిత్రాల స్థాయిని పెంచడంలో మహారాష్ట్ర, ముంబయి కీలకపాత్ర పోషించింది. కొత్త సినిమా 'ఛావా' ప్రస్తుతం అంతటా ఆదరణ సొంతం చేసుకుంది. శివాజీ సావంత్ మరాఠీ నవల వల్లే ఈ శంభాజీ మహరాజ్ వీరత్వాన్ని చిత్ర రూపంలో పరిచయం చేయడం సాధ్యమైందని అన్నారు. ఛత్రపతి శివాజీ మహరాజ్ కుమారుడు శంభాజీ మహరాజ్ జీవితాధారంగా రూపొందిన చిత్రమే 'ఛావా'. శంభాజీ మహరాజ్‌గా విక్కీ కౌశల్, ఆయన భార్య యేసుబాయి పాత్రలో రష్మిక నటించారు. శంభాజీ కథలో కీలకమైన ఔరంగజేబు పాత్రను అక్షయ్ ఖన్నా పోషించారు. ఫిబ్రవరి 14న సినిమా ప్రేక్షకుల ముందుకువచ్చి విశేష ఆదరణను సొంతం చేసుకుంది. విక్కీ కౌశల్ యాక్టింగ్‌కు సినీ ప్రముఖులు సైతం ఫిదా అవుతున్నారు. విక్కీ అద్భుతంగా నటించారంటూ ప్రశంసిస్తున్నారు. విడుదలైన తొలి వారంలో ప్రపంచవ్యాప్తంగా రూ.300 కోట్లకు పైగా వసూలుచేసినట్లు విశ్లేషకుల అంచనా.

# ఈడీ తీరుపై మండిపడ్డ దర్శకుడు శంకరన్

## - ఆస్తుల అటాచ్‌మెంట్ అక్రమమని వెల్లడి



కోలీవుడ్ ప్రముఖ దర్శకుడు శంకర్ కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ షాక్ ఇచ్చిన విషయం తెలిసిందే. 'ఎంథిరన్' సినిమాకు సంబంధించి నమోదైన కాపీరైట్ ఉల్లంఘన కేసులో శంకర్‌కు చెందిన దాదాపు రూ.10 కోట్ల విలువైన మూడు స్థిరాస్తులను ఈడీ అటాచ్ చేయడంపై ఆయన మౌనం వీడారు. ఈడీ చర్యలపై ఆయన అసంతృప్తి వ్యక్తంచేశారు. కోర్టు తీర్పును పక్కనపెట్టి ఈడీ ఇలాంటి చర్యలకు పాల్పడటం తనని ఎంతగానో బాధించిందని ఆయన పేర్కొన్నారు. చెన్నై జోనల్ కార్యాలయం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తీసుకున్న చర్యలను ఉద్దేశించి పలు విషయాలను ప్రేక్షకుల దృష్టికి తీసుకురావాలనుకుంటున్నా. 'ఎంథిరన్' చిత్రానికి సంబంధించి నిరాధారమైన ఆరోపణలను ఆధారంగా చూపించి నాకు సంబంధించిన మూడు స్థిరాస్తులను తాత్కాలికంగా అటాచ్ చేశారు. ఈ చర్య న్యాయపరమైన వాస్తవాలను తప్పుదోవ పట్టించడమే కాకుండా చట్ట పక్రియ దుర్వినియోగాన్ని సూచిస్తుంది. 'ఎంథిరన్' కాపీరైట్ కేసుకు సంబంధించి ఇప్పటికే హైకోర్టు క్షుణ్ణంగా విచారణ జరిపి తీర్పునిచ్చిన విషయాన్ని హైలైట్ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సాక్ష్యాధారాలు, ఇరు పక్షాల వాదనలు విన్న న్యాయస్థానం 'ఎంథిరన్' చిత్రానికి సంబంధించిన అసలైన హక్కులు తనకే ఉన్నాయంటూ అరూర్ తమిళనాథన్ దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేసింది. ఈ కేసుపై ఇప్పటికే న్యాయస్థానం తీర్పునిచ్చినప్పటికీ, ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌టీఐఐ) ఇచ్చిన నివేదికను ఆధారంగా చేసుకొని ఈవిధంగా ఈడీ నా ఆస్తులను అటాచ్ చేసింది. కాపీరైట్ ఉల్లంఘన అనేది జరగలేదని న్యాయస్థానం ఇచ్చిన తీర్పును పక్కనపెట్టి ఇలా చర్యలు తీసుకోవడం నన్నెంతో బాధించింది' అని ఆయన పేర్కొన్నారు. తన కథ 'జిగుబా'ను కాపీ కొట్టి శంకర్ 'ఎంథిరన్' సినిమా తెరకెక్కించారంటూ అరూర్ తమిళనాథన్ అనే వ్యక్తి 2011లో కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. శంకర్ కాపీరైట్ చట్టాన్ని ఉల్లంఘించారని పిటిషన్‌లో పేర్కొన్నారు. మరోవైపు, ఈ కేసు విషయమై ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌టీఐఐ) నివేదిక కూడా శంకర్‌కు వ్యతిరేకంగా వచ్చింది. జిగుబా కథకు, రోబో సినిమాకు మధ్య చాలా పోలికలు ఉన్నాయని తెలిపింది. శంకర్ కాపీరైట్ చట్టంలోని సెక్షన్ 63ని ఉల్లంఘించినట్లు ఆ వివరాల ఆధారంగా ఈడీ స్పష్టం చేసింది. ఈ కేసులో తదుపరి దర్యాప్తు జరుగుతోందని పేర్కొంది.

# హిచ్‌కాక్ రెండో ఎడిసన్ ప్రారంభించిన చిరు



ప్రపంచ సినిమాపై తనదైన ముద్ర వేసిన దర్శకుల్లో ఆల్ఫ్రెడ్ హిచ్‌కాక్ ఒకరు. సస్పెన్స్ థ్రిల్లర్స్ తీసే దర్శక రచయితలకు ఆయన సినిమాలు ఇన్స్పిరేషన్. ఆల్ఫ్రెడ్ హిచ్‌కాక్ 125వ జయంతి సందర్భంగా, అలానే ఆయన తొలి సినిమా విడుదలై వందేళ్లు అయిన సందర్భంగా హిచ్‌కాక్ సినీ జీవితంపై 'మాస్టర్ ఆఫ్ సస్పెన్స్ హిచ్‌కాక్' పేరుతో సీనియర్ జర్నలిస్ట్, సినీ రచయిత పులగం చిన్నారాయణ,ఐఆర్‌టిఎస్ అధికారి రవి పాడితో కలిసి పుస్తకం తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. డిసెంబర్ 18న ఈ పుస్తకం ఫస్ట్ కాపీ విడుదలై, పుస్తకాలన్నీ అమ్ముడు కావడంతో సరికొత్త చేర్పులతో సెకండ్ ఎడిషన్ లాంచ్ చేశారు. 'మాస్టర్ ఆఫ్ సస్పెన్స్ హిచ్‌కాక్' బుక్ సెకండ్ ఎడిషన్ తీసుకొచ్చారు. దీనిని మెగాస్టార్ చిరంజీవి లాంచ్ చేశారు. మాస్టర్ ఆఫ్ సస్పెన్స్ హిచ్‌కాక్' బుక్ చూసిన చిరంజీవి ఆసక్తి కనబరిచారు. తాను పుస్తకం చదువుతానని తెలిపారు. తెలుగులో ఇటువంటి పుస్తకం తీసుకు రావడం అభినందనీయం అని ప్రశంసించారు. ఇంకా ఆయన మాట్లాడుతూ... 'హిచ్ కాక్ సినిమాలు కొన్నిటిని నేను కాలేజీ చదువుతున్న రోజుల్లో చూశాను. ఈ పుస్తకాన్ని ఖాళీ సమయం దొరికినప్పుడల్లా పది పదిహేను రోజుల్లో చదివేస్తాను. ప్రపంచ సినిమా చరిత్రలో దిగ్గజ దర్శకుడి గురించి తెలుగులో బుక్ రావడం అభినందనీయం. ఇలాంటి పుస్తకాలను పులగం చిన్నారాయణ, రవి పాడి మరిన్ని సంకల్పించాలి' అని అన్నారు. ప్రసిద్ధ నవలా రచయిత మల్లాది వెంకట కృష్ణమూర్తి ఈ పుస్తకానికి ముందుమాట రాయడంతో పాటు ఆయన కెరీర్ లో తొలి సారి ఒక పుస్తకాన్ని ప్రశంసిస్తూ పాడ్ కాస్ట్ విడుదల చేశారు. అలాగే సంచలన దర్శకులు రామ్ గోపాల్ వర్మ కూడా ముందుమాట రాశారు.

# ఓదెల-2లో నాగసాధుగా తమన్నా

మిల్కీ బ్యూటీ తమన్నా ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం ఓదెల 2 ఓదెల రైల్వే స్టేషన్ సినిమాకు సీక్వెల్‌గా ఈ సినిమా రాబోతుంది. సూపర్‌నాచురల్ థ్రిల్లర్‌గా రాబోతున్న ఈ సినిమాకు టాలీవుడ్ దర్శకుడు సంపత్ నంది కథను అందిస్తుండగా.. అశోక్ తేజ దర్శకత్వం వహిస్తున్నాడు. మధు క్రియేషన్స్ మరియు సంపత్ నంది టీమ్‌వర్క్స్ బ్యానర్లపై డి. మధు నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో తమన్నా ఒక నాగ సాధువు పాత్రలో కనిపించనుంది. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం నుంచి మేకర్స్ టీజర్ విడుదల చేశారు. ఈ టీజర్ చూస్తుంటే..ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాలో ఈ సినిమా టీజర్‌ను మేకర్స్ విడుదల చేశారు. టీజర్ చూస్తుంటే.. ఓదెల గ్రామాన్ని దుష్ట శక్తుల నుంచి నాగ సాధువు అయిన తమన్నా ఎలా రక్షిస్తుంది అనే కథాంశంతో ఈ సినిమా రాబోతుంది. ఇక టీజర్ బ్యాక్‌గ్రౌండ్‌లో వినిపించే శివ భక్తి గీతం గుస్ బంప్స్ తెప్పించేలా ఉండగా.. తమన్నా యొక్క నాగ సాధువు లుక్, ఆమె తీవ్రమైన యాక్షన్ సన్నివేశాలు టీజర్‌లో హైలైట్‌గా నిలిచాయి.



# ఓటిటికి ముందే టీవిల్లో సంక్రాంతికి వస్తున్నాం మూవీ

విక్టరీ వెంకటేష్ ప్రధాన పాత్రలో నటించిన రీసెంట్ బ్లాక్ బస్టర్ సంక్రాంతికి వస్తున్నాం సినిమాఓటిటికి ముందే టీవీలో ప్రేక్షకులను అలరించనుంది. అనిల్ రావిపూడి దర్శకత్వం వహించగా.. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు ఈ సినిమాను నిర్మించాడు. మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేష్ హీరోయిన్లుగా నటించారు. ఈ సంక్రాంతి పండుగకు ప్రేక్షకుల ముందుకు వచ్చిన బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్ అందుకుంది. అయితే ఈ సినిమా ఓటీటీలోకి ఎప్పుడు వస్తుందా అని ప్రేక్షకులు ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఓటీటీ లవర్స్‌కి షాక్ ఇస్తూ.. ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ సినిమాను ఓటీటీ కంటే ముందుగా టీవీలో టెలికాస్ట్ చేయబోతున్నట్లు ప్రకటించింది. మార్చి 1 సాయంత్రం 6 గంటలకు జీతెలుగులో ఈ సినిమా ప్రీమియర్ కాబోతున్నట్లు చిత్రబృందం వెల్లడించింది. మరోవైపు ఈ చిత్రం ఓటీటీ తేదీ మరింత ఆలస్యం కాబోతున్నట్లు తెలుస్తుంది.

Editer : Gunnala Anil Reddy, Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656